RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :147 శనివారం , సెప్టెంబర్ 13, 2025, పేజీలు -20 వెల :5/-

## దక్షిణ భారత కుంభమేళాగా

# గోదావరి పుష్కరాలు



♦ గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు ♦తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు ♦పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో



పాటు- పుష్కరాల ఏర్పాట్లు-, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. - మిగతా2 లో



## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము

హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు

## ఓటు చోరీ కాదు.. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

రాహుల్‌కు కెటిఆర్ గట్టి సవాల్

రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా తీవ్ర విమర్శలు




2

## భారత్ పర్యాటక బస్సుపై దుండగుల దాడి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాజకీయ అవినీతికి వ్యతిరేకంగా నేపాల్ యువత చేపట్టిన నిరసన కార్యక్రమాలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసింది. ఈ అల్లర్ల నేపథ్యంలో ప్రధాని కేపీ శర్మ ఓలితో పాటు- చాలా మంది మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. మరోవైపు, అల్లర్లలో చాలా మంది లూటీలకు తెగబడ్డారు. ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేశారు. 2లో

## జంటజలాశయాలకు మరోమారు వరద

### తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం

-దిగువకు నీటి విడుదలతో మూసీ ఉరకలు -మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు -హైదరాబాద్ మూసీకి వరదపోటు -పరివాహక ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు మరోమారు భారీగా వరద నీరు చేరుకుంది. అలాగే మూసీకి కూడా భారీగా వరద నీరు చేరుకోవడంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ అధికారులు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం



చేశారు జీహెచ్ఎంసీ అధికారులు. జంట జలాశయాల గేట్లు- ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసీ. జియాగూడ, పురానాపూల్, చాదర్ ఘాట్, మూసారాంబాగ్ వద్ద ఉధృతంగా ప్రవహిస్తోంది మూసీ. ఈ క్రమంలో జియాగూడ, పురానాపూల్ వద్ద ఆలయాలు, ధోబీ ఘాట్లు- నీట మునిగాయి. భారీగా వరద నీరు చేరడంతో జియాగూడ 100 ఫీట్ రోడ్డు మార్గం మూసివేశారు. 2లో

### కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. - మిగతా2లో

## రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. 2లో

## ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్



క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్-అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసా గుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణా మం చోటు- చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. - మిగతా2లో

## పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు

ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్

యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు.సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. 2లో

## సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

దేశం కోసం పరితపించిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణించి అప్పుడే ఏడాది పూర్తయ్యింది. గతేడాది సెప్టెంబర్ 12 మరణించిన ఏచూరి జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఆయన పోయిన ఏడాది లోపే ఇటీవల సిపిఐ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి కూడా వయోభారంతో గతించారు. కానీసీతారం మాత్రం అనూహ్యంగా మరణించారు. ఇకపోతే సీతారాం ఏచూరి మరణం తెలుగువారికి తీరని లోటు. నిబద్ధ రాజకీయాలకు ఆయన పెట్టింది పేరు. అహంకారం కనిపించని మృదుస్వభావిగా జాతీయ రాజకీయాల్లో రాణించారు. సిపిఎం లాంటి పార్టీకి సారథిగా రాణించడం ఆషామాషీ వ్యవహారం కాదు. - మిగతా2లో

## కవిత ఇంటికి తల్లి శోభ




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. ఎమ్మెల్సీ కవిత నివాసానికి వెళ్లారు. బుధవారం రాత్రి జరిగిన అల్లుడు అనిల్ పుట్టిన రోజు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభ.. కవితకు ప్రత్యేకంగా కొన్ని సూచనలు చేసినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. కొద్ది రోజులు నిదానంగా ఉండాలని, అన్నీ సర్దుకుంటాయని చెప్పినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, సంతోశ్ అవినీతి అనకొండలని.. - మిగతా2లో

## రాష్ట్రపతి భవన్‌లో జగదీప్ ధన్‌ఖడ్

రాజీనామా తరవాత తొలిసారి దర్శనం

వెంకయ్యనాయుడుతో కులాసా కబుర్లు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉప రాష్ట్ర పతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజర య్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపిం చడం ఇదే తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం..

## నేపాల్‌లో దారుణ ఘటన

-హోటల్‌కు నిప్పు పెట్టిన దుండగులు

-యూపికి చెందిన మహిళ మృతి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) పొరుగు దేశం నేపాల్ లో జడ్ జనరేషన్-యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్ లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. - మిగతా2లో



## కర్నాటకలో మళ్లీ కులగణన

సామాజిక అసమానతలు గుర్తించేందుకు సర్వే

కర్నాటక సిఎం సిద్ధరమాయ్య స్పష్టీకరణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాష్ట్రంలో మళ్లీ కొత్తగా కులగణన చేపట్టనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రకటించారు. గతంలో ఇచ్చిన నివేదికను అంగీకరించబోమని.. సెప్టెంబరు 22 నుంచి అక్టోబర్ 7 మధ్య మళ్లీ కులగణన చేపడతామని వెల్లడించారు. గతంలో చేపట్టిన కులగణన సమాచారం దాదాపు పదేళ్ల కిందటిది గనక ప్రస్తుతం సమాజంలోని వాస్తవాలను తెలుసుకోవడానికి కొత్తగా సర్వే అవసరమని ఆయన అన్నారు. సమాజంలో అనేక కులమతాలతో - మిగతా2లో

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

**-మొదటిపేజీ తరువాయి :** గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు .

## భారత్ పర్యాటక బస్సుపై దుండగుల దాడి

**-మొదటిపేజీ తరువాయి:** ఈ అల్లర్లలో ఇప్పటి వరకు 51 మంది మరణించారు. మరణించిన వారిలో ఒక భారతీయురాలు కూడా ఉంది. ఇదిలా ఉంటే, ఖాట్మాండ్ లోని పశుపతినాథ్ ఆలయాన్ని సందర్శించి తిరిగి వస్తున్న భారతీయ యాత్రికుల బృందంపై గురువారం దాడి జరిగింది. ఉత్తర్ ప్రదేశ్ రిజిస్ట్రేషన్ నంబర్ కలిగి బస్సు భారతదేశానికి తిరిగి వస్తుండగా ఈ దాడి జరిగింది. దుండగులు బస్సుపై రాళ్లు విసిరి, అద్దాలను ధ్వంసం చేశారు.

## జంటజలాశయాలకు మరోమారు వరద

**-మొదటిపేజీ తరువాయి:** అలాగే, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జంట జలాశయాలకు భారీగా వరద నీరు చేరుకుంది. భారీగా వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ఎనిమిది గేట్లు- ఎత్తివేశారు. జంట జలాశయాల నుంచి 8,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 5, 215 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు. అలాగే ఉస్మాన్ సాగర్ నాలుగు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి.. 2800 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్నారు అధికారులు. హిమాయత్ సాగర్ ఇన్ ఫ్లో 5500 క్యూసెక్కులకు చేరింది. ఉస్మాన్ సాగర్ ఇన్ ఫ్లో 2300 క్యూసెక్కులకు చేరింది.?

## కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా

**-మొదటిపేజీ తరువాయి:** ఈ క్రమంలోనే సెప్టెంబర్ 15న కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తు న్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పనిచేసే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సభ నిర్వహణ, జన సమీకరణ తదితర అంశాలను పరిశీలించేందుకు ఆదివారం కామారెడ్డిలో సన్నాహక సమావేశం జరిగింది. సభ సక్సెస్ చేసేందుకు ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులకు పీసీసీ చీఫ్ మంత్రులు దిశానిర్దేశర చేశారు. అయితే తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరికతో సభను వాయిదా వేస్తున్నట్లు- టీపీసీసీ ప్రకటించింది.

## పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు

**-మొదటిపేజీ తరువాయి:** అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.

## నేపాల్‌లో దారుణ ఘటన

**-మొదటిపేజీ తరువాయి:** పొరుగు దేశం నేపాల్ లో జడ్ జనరేషన్- యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్ లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. అక్కడక్కడ నిరసనకారులు పేట్రేగిపోతున్నారు. నిరసనల్లో భాగంగా ఒక హోటల్ కు నిప్పు పెట్టడంతో.. భారత్ కు చెందిన మహిళ చనిపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్ కు చెందిన రాజేశ్ గోలా అనే 57 ఏళ్ల మహిళ చనిపోయింది. టూర్ కు వెళ్లిన కుటుంబం హయత్ రెజెన్సీలో ఉండగా ఆందోళన కారులు నిప్పు పెట్టారు. హోటల్ మంటల్లో చిక్కుకోవడంతో దూకి పారిపోయే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినట్లు- ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో భయంతో ఒక్కసారిగా బిల్డింగ్ మీది నించి జంప్ చేసింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె భర్త రాంవీర్ సింగ్ గోలా ఆమెను ఖాట్మండులోని త్రిభువన్ యూనివర్సిటీ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే ఆమె చనిపోయినట్లు- వైద్యులు ప్రకటించారు.

## కర్నాటకలో మళ్లీ కులగణన

**-మొదటిపేజీ తరువాయి:** సమాజంలో అనేక కులమతాలతో పాటు- సామాజిక అసమానతలు కూడా ఉన్నాయి. దేశంలోని ప్రజలంతా సమానమేనని.. ప్రజలందరికీ సమాన సామాజిక న్యాయం జరగాలని రాజ్యాంగం చెబుతోంది. దాని ప్రకారమే.. ప్రజల మధ్య అసమానతలను తొలగించి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు సృష్టించే దిశగా ముందడుగు వేయడానికి మేము నిర్వహించే నూతన సర్వే ఉపయోగపడుతుందని సిద్ధరామయ్య తెలిపారు. 2015లో కర్ణాటక వెనకబడినవర్గాల కమిషన్ జస్టిస్ కాంతరాజ నేతృత్వంలో కులగణన చేపట్టగా, ఈ డేటా ఆధారంగా కె.జయప్రకాశ్ హెగ్డే నేతృత్వంలో పూర్తిస్థాయి నివేదిక తయారుచేసి గతేడాది సర్కారుకు సమర్పించిన విషయం తెలిసిందే. కులగణన, ఆర్థిక, సామాజిక సమీక్షపై రూపొందించిన ఈ నివేదికను కర్ణాటక సర్కారు గతంలోనే ఆమోదించింది. నిపుణులు రూపొందించిన ఈ నివేదికపై భిన్నాభిప్రాయాలు, పలు వర్గాల నుంచి ఆందోళనలు వ్యక్తమవడంతో రాష్ట్రంలో మరోసారి కులగణన చేపట్టనున్నట్లు- ప్రకటన వెలువడింది. రాష్ట్రంలో మళ్లీ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇటీవల కర్ణాటక ప్రభుత్వానికి సూచించింది.

## మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు

**(తెలంగాణ పత్రిక ప్రతినిధి)** మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను హామీలు ఇవ్వనని.. ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందో లేదో తెలియదని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే తాను హామీలు ఇవ్వనని చెప్పుకొచ్చారు. తన వంతుగా ప్రయత్నం మాత్రం చేస్తానని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. తన నియోజకవర్గంలోనూ హామీలు ఇవ్వనని తెలిపారు. ప్రజలకు ఏం పనులు కావాలో వాటిని మాత్రమే చేస్తానని స్పష్టం చేశారు. ఇవాళ (శుక్రవారం) బోథ్‌లో ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అయితే, మంత్రి జూపల్లి చేసిన ఈ వ్యాఖ్యలపై టీపీసీసీఎలాంటి చర్యలు తీసుకుంటుందోనని కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుకుంటున్నారు.

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

**-మొదటిపేజీ తరువాయి :** అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు-ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు- వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు- భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ఎ లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు- గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు- గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు- అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

**-మొదటిపేజీ తరువాయి :** భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు-, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యనాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

## ఓటు చోరీ కాదు..ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

**-మొదటిపేజీ తరువాయి :** బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు, ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారు.. ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటు-న్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా అని కేటీ-ఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. ఓటు- చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు.

## ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

**-మొదటిపేజీ తరువాయి :** ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు- భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు. 2017లో భారత్, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా దేశాలు క్వాడ్ కూటమిని ఏర్పాటు- చేశాయి. నాలుగు అగ్రదేశాలతో ఏర్పడిన కూటమి అధినేతలు 2021 సెప్టెంబరు 24న వాషింగ్టన్‌లో తొలిసారి భేటీ- అయ్యారు. ఇక గతేడాది సదస్సుకు అమెరికా ఆతిథ్యం ఇచ్చింది. ఈ సారి క్వాడ్ దేశాధినేతల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. నవంబరులో న్యూఢిల్లీలో జరగబోయే సదస్సుకు ఆయా దేశాధినేతలు హాజరు కానున్నారు. ఈ కూటమి విదేశాంగ మంత్రుల సమావేశం ఈ ఏడాది జనవరిలో అమెరికాలో జరిగిన విషయం తెలిసిందే.

## రాష్ట్రపతి భవన్‌లో జగదీప్ ధన్‌ఖడ్

**-మొదటిపేజీ తరువాయి :** మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ఎట్టకేలకు దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. రాజీనామా అనంతరం ఆయన బాహ్య ప్రపంచానికి కనిపించడం ఇదే తొలిసారి. ప్రొటోకాల్ ప్రకారం.. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. జూలై 21న రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపారు. ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం, వైద్యుల సలహాను పాటించడం కోసమే తాను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నానని ధన్‌ఖడ్ తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. ఆయన నిర్ణయం అందరినీ షాక్‌కు గురి చేసింది. మరో రెండేండ్లు పదవీకాలం ఉండగానే ధన్‌ఖడ్ రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ధన్‌ఖడ్ రాజీనామాపై ప్రతిపక్షాలు పలు అనుమానాలు వ్యక్తం చేశాయి. మరోవైపు రాజీనామా తర్వాత నుంచి ఆయన ఎక్కడా కనిపించడం లేదు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ సభ్యులు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదు. ఆయన్ని సంప్రదించలేకపోయారు. దీంతో 'జగదీప్ ధన్‌ఖడ్ ఎక్కడ..?' అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వచ్చారు. ధన్‌ఖడ్ గృహనిర్బంధంలో ఉన్నారంటూ ప్రచారం కూడా జరిగింది. ధన్‌ఖడ్‌ను తాము చేరుకోలేకపోతున్నామని, ఆయన ఎక్కడ ఉన్నారంటూ ప్రశ్నించారు. ఆయన ఆరోగ్యంపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసినప్పటి నుంచి ధన్‌ఖడ్ గురించి ఎలాంటి సమాచారం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన భద్రతపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ధన్‌ఖడ్‌కు ఏం జరిగింది..? ఆయన క్షేమంగానే ఉన్నారా? ఆరోగ్యంగానే ఉన్నారా..? అని ప్రశ్నించారు. ఆయన్ని కలిసేందుకు పలువురు రాజ్యసభ ఎంపీలు ప్రయత్నించినట్లు- చెప్పారు. కానీ, ఆయన్ని చేరుకోలేకపోతున్నట్లు- వెల్లడించారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉంది?వంటి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ క్రమంలో జూలై 21 రాజీనామా తర్వాత అదృష్యమైన ధన్‌ఖడ్.. ఇప్పుడు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన అధికారిక కార్యక్రమానికి హాజరై తనపై వస్తున్న వార్తలకు చెక్ పెట్టారు. ప్రమాణ స్వీకరం కార్యక్రమంలో మరో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పక్కనే కూర్చుని సంభాషిస్తూ కనిపించారు. ఎంతో ఉల్లాసంగానూ ఉన్నారు. జులై 21న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే ధన్‌ఖడ్ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు ఉదయమంతా రాజ్యసభ కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ఆయన.. రాత్రికల్లా అనూహ్య నిర్ణయాన్ని ప్రకటించారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి దిగిపోతున్నట్లు- తెలిపారు. అయితే, నోట్ల కట్టల కేసుకు సంబంధించిన జస్టిస్ యశ్వంత్‌వర్మ అభిశంసన వ్యవహారంలో కేంద్రంతో విభేదాలు రావడం వల్లే ఆయన వైదొలిగినట్లు- విపక్షాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పదవిని వీడిన తర్వాత తొలిసారి ధన్‌ఖడ్ బయట కనిపించారు.

# సమకాలీన రాజకీయాల్లో సమున్నత నేత

**-మొదటిపేజీ తరువాయి :** సమకాలీన రాజకీయాల్లో మంచి పట్టు ఉండడంతో పాటు, పలు భాషల్లో ప్రావీణ్యం సంపాదించడం, ముక్కుసూటిగా మాట్లాడడం, అవసరమున్నంత మేరకే మాట్లాడడం ద్వారా జాతీయ రాజకీయాల్లో ఏచూరి తనదైన ముద్ర వేసారు. జీవితంలో ఆయన ఎక్కడా రాజీపడలేదు. దేశ సమస్యలపై పోరాటం విషయంలో ఆయన రాజీలేని ధోరణితోనే రాజకీయాలు సాగించారు. సంకీర్ణ రాజకీయాలలో సీపీఐ (ఎం) నిర్వహించిన పాత్ర ఎనలేనిది. దానిని ఏచూరి మరింతగా ముందుకు తీసికెళ్లారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నేత పి. చిదంబరంతో కలిసి కనీస ఉమ్మడి కార్యక్రమం ముసాయిదాను రూపొందించారు. 2004లో యూపీఏ ప్రభుత్వ ఏర్పాటు సమయంలో సంకీర్ణ కూటమి నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రజల ప్రాథమిక హక్కుల పరిరక్షణ కోసం ఆయన అలుపెరుగని పోరాటం చేశారు. 'భిన్నత్వంలో ఏకత్వం' అనే సిద్ధాంతాన్ని విశ్వసించారు. దేశంలో ఎక్కడ హింస జరిగినా దానికి వ్యతిరేకంగా గళం విప్పే వారు. పార్టీ అంతర్జాతీయ విభాగానికి ఏచూరి నేతృత్వం వహించారు. పలు సోషలిస్ట్ దేశాలలో పార్టీ మహాసభలు జరిగినప్పుడు సౌహార్ద ప్రతినిధిగా ఆయన హాజరయ్యేవారు.ఏచూరి 2005లో పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అనేక కీలక అంశాలను పార్లమెంట్ దృష్టికి తెచ్చే వారు. ముఖ్యమైన విషయాలపై ప్రశ్నలు సంధించే వారు. పార్లమెంట్ సమావేశాలకు తరచూ అంతరాయం కలిగిస్తున్నారంటూ పాలక పక్షం విమర్శలు చేస్తుంటే 'సమావేశాలకు ఆటంకం కలిగిస్తున్నాయని ప్రతిపక్షాలను నిందించడం ద్వారా ప్రభుత్వం తన బాధ్యతల నుండి తప్పించుకోలేదు' అని బదులిచ్చారు. పార్లమెంటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని చెప్పారు. భారత్-అమెరికా అణు ఒప్పందం కోసం సంప్రదింపులు జరుగుతున్న సమయంలో దానికి తమ పార్టీ విధించిన అన్ని షరతులను ఏచూరి రాజ్యసభలో ప్రస్తావించారు. జెఎన్‌యూ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టిన సీతారం ఏచూరి సిపిఎం పార్టీకి జనరల్ సెక్రటరీగా అద్వితీయమైన భూమిక పోషించారు. భారత రాజకీయాల్లో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు. ఆయన పాత్ర చిరస్మరణీయం. ఏచూరి తెలుగువాడు కావడం మనకు గర్వకారణం.

# కవిత ఇంటికి తల్లి శోభ.. ఎందుకంటే..

**-మొదటిపేజీ తరువాయి :** వారి వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని పది రోజుల క్రితం కవిత చేసిన ఆరోపణలు సంచలనం సృష్టించాయి. పర్యవసానంగా ఆమె పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన సంగతి తెలిసిందే. కల్వకుంట్ల కుటుంబంలో తీవ్ర విభేదాలు తలెత్తాయని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరిగింది. తదనంతరం కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్ పలుమార్లు భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో కవిత నివాసానికి ఆమె తల్లి వెళ్లడం ఆసక్తిని రేపింది. 5న మనవడి బర్త్‌డేకు అమ్మమ్మ దూరం.. ఈ నెల 5న జరిగిన కవిత కుమారుడి బర్త్ డే కార్యక్రమానికి శోభ హాజరుకాలేదని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. 'కవిత కుమారుడి బర్త్‌డే సందర్భంగా ఇంట్లో సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకుంటారు. ఈ కార్యక్రమానికి శోభతో పాటు కుటుంబసభ్యులంతా హాజరవుతారు. అయితే ఈసారి అలా జరగలేదు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ ఈ నెల 2న కవితను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో, తనకుమారుడి బర్త్‌డే కార్యక్రమానికి రావాలని కవిత ఆహ్వానించినా.. ఆమె తల్లి రాలేదు. అయితే, కొత్త బట్టలు, పూజా సామగ్రి పంపించారు' అని పార్టీ వర్గాలు తెలిపాయి.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం

**-రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**దేవరుప్పుల, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):**

రైతులు వేసుకున్న వరి నాట్లకు యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోపించారు. శుక్రవారం మండలంలోని కోలుకొండ గ్రామం మీదుగా ఆయన రాయపర్తి వెళ్తున్న క్రమంలో ఎరువుల షాపు వద్దకు యూరియా కోసం రైతులు వచ్చి ఇబ్బంది పడుతున్న రైతులను చూశారు. ఇంతలో కొంతమంది రైతులు ఎర్రబెల్లి వాహనాన్ని ఆపి యూరియా సమస్య గురించి పడుతున్న బాధలను ఆయనకు వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే యూరియా కొరతలేదని, తాము ఏ రోజు కూడా యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కోలేదని రైతులు వెల్లడించారు. నాలుగు బస్తాలు అడిగితే ఒక బస్తా ఇస్తున్నారని ఈ బాధలు మాకు





ఏంటని గోడు వెలిబుచ్చారు. వెంటనే వాహనం దిగిన దయాకర్ రావు షాపు వద్దకు వెళ్లి యూరియా కొరతతో రైతులు గోస పడుతున్న విషయంపై షాపు యజమాని, వ్యవసాయ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా యూరియాను రైతులు అడిగినంత సరఫరా చేయాలని అన్నారు. తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు. రైతులు ఉదయం నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్న వారికి 1 బస్తా ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో చేతగాని ప్రభుత్వం రాజ్యమేలుతుందని ఇందిరమ్మ రాజ్యం అంటూ రైతులకు ఇలాంటి కష్టాలు తెచ్చిపెట్టారన్నారు. మండలంలోని పలు గ్రామాలకు సరిపడా యూరియా వెంటనే తెప్పించి రైతులకు అందించాలని ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12,తెలంగాణ పత్రిక:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత సామాజిక ఆరోగ్య కేంద్రం లక్షెట్టిపేట్ ను ఆకస్మికంగా సందర్శించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ సంచాలకులు సామాజిక ఆరోగ్య కేంద్రం వారితో సమీక్ష చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్యము అంది విధంగా చర్యలు తీసుకోవాలని పోర్టల్ లో నమోదు చేయాలని ఓపికి వచ్చే అందరి వివరములను నమోదు చేసి పరీక్షలు చేయాలని కోరినారు అదే విధంగా చేస్తున్న వివరములను పరిశీలించినాను పెద్దంపేట గ్రామానికి చెందిన బొడ్డు ద్ అయిదు సంవత్సరం లో జిల్లా ఆసుపత్రిలో మరణించినాడు దాని గురించి సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందించిన వైద్య సేవలు గురించి ఆరాధించినారు అదేవిధంగా 17వ తేదీ నుండి ప్రారంభమయ్యే





కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం స్వస్థనారీలో అందించే సేవల పైన ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా అందించేసేవాళ్లపైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరినారు జ్వరాలు ఇతర సమస్యలతో వచ్చే వారికి అన్ని పరీక్షలు చేసి నమోదు చేసుకోవాలని సరియైన వైద్యం అందించాలని ప్రజలతో సత్సంబాలు పెంచుకోవాలని కోరినాడు ఈ కేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలో భాగంగా ల్యాబ్ ను ఓపి రిజిస్టర్ లను ఆన్లైన్ కోటలను మరియు ఇతర వైద్య సేవలు అందించే కార్యక్రమాలు అన్నిటిని పర్యవేక్షించినారు సంతృప్తి వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పద్మ డిపిహెచ్ఎన్ ఆర్ఎస్ పెట్టిన మరియు హెడ్ నర్సులు వైద్యులు వైద్య సిబ్బంది బుక్క వెంకటేశ్వర్ జిల్లా అధికారి పాల్గొన్నారు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలు ముందుకు రావడం ఎంతో సంతోషకరమైన విషయం అని దీనికి వైద్యులు వైద్య సిబ్బంది కృషి ముఖ్య కారణమని తెలియజేశారు తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా 72 రకాల పరీక్షలు ఉచితంగా అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రోగులతో మాట్లాడుతూ అవగాహనతో మనము వ్యాధులను దూరం చేయవచ్చని తెలియజేసినారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-మండల వైద్యాధికారి డాక్టర్ రవితేజ**

**దేవరుప్పుల, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):**

సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ రవితేజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి



సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రజలు ఎప్పటికప్పుడు నీటి కుళాయిలను శుభ్రం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ఇంటి పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాలల్లో కూడా తాగునీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలని, పరిసరాల్లో కూడా చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు వ్యాపించకుండా జిపిల ఆధ్వర్యంలో మురికి కాలువలు, దోమలు నిల్వ ఉండే ప్రాంతాల వద్ద నివారణ మందును పిచికారి చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, హెల్త్ అసిస్టెంట్ రామకృష్ణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**-గ్రామ పంచాయితీ కార్యదర్శి:శివ కుమార్**

**వాంకిడి, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):-**

మండలం లో ప్రతి గురువారం,శుక్రవారం నిర్వహించే "డ్రై డే" లో భాగంగా మండల కేంద్రంలోని హనుమాన్ బస్తీ,మజిత్ వాడ, అంబేద్కర్ నగర్ కాలనీల్లో గ్రామ పంచాయితీ కార్యదర్శి శివ కుమార్ ఆధ్వర్యం లో శుక్రవారం పారిశుధ్య పనులను నిర్వహించారు. పారిశుధ్య కార్మికులు డ్రైనేజ్ లో ఉన్నా చెత్త, చెదారం తొలగించి దోమల నివారణ కు బొయోటెక్ మందును కాలనీల్లో తిరిగి పిచికారి చేశారు. పిచ్చి మొక్కలు పెరగకుండా,ఇంటి





పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఇంటి ముందు నీళ్ళు నిల్వ ఉండకుండా చూడాలని కాలని వాసులకు గ్రామ పంచాయితీ కార్యదర్శి సూచించారు. గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రభాకర్, అంగన్వాడి టీచర్ మాల్ ఖడే లలిత ఉన్నారు.

## డీసీసీ అధ్యక్షుడి ని కలిసిన వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**వాంకిడి ,సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):-**



కొమరం భీం జిల్లా కార్యాలయం లో డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు ను వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు. మండలం లోని చిచ్చుపల్లి గ్రామం లో గత సోమవారం రాత్రి 9 గంటల సమయంలో అత్రం దౌలత్ రావు అనే రైతు పశువుల కొట్టం పై పిడుగు పడి రెండు ఆవులు మంటలో కాలిపోయి చనిపోయాయి అని,రెండు ఎద్దులు తీవ్రంగా గాయం పడడం తో పాటు రైతు కు చెందిన వ్యవసాయ సామగ్రి పూర్తిగా దగ్దం అయ్యిందని, 4 లక్షల వరకు నష్టం వాటిల్లిందని నాయకులు అన్ని వివరాలను స్పష్టముగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు కు బాధిత రైతుతో కలిసి వివరించారు. దాంతో ఆయన ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా రైతును ఆదుకుంటామని, త్వరలోనే రైతుకు నష్ట పరిహారం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే నారాయణ తెలిపారు.మాజీ సింగిల్ విండో చైర్మన్ దాదాజి, మండల పట్టణ మండోకర్ అనిల్ , ఒబీసీ సెల్ అధ్యక్షులు జబోరె గణేష్, మాజీ యూత్ నియోజక వర్గ అధ్యక్షులు దుర్గం జీవన్ ,వాంకిడి మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ ,మాజీ ఉప సర్పంచ్ సెల్వట్ కార్ పెంటు మరియు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

**-వాంకిడి ఎస్సై : దుర్గం మహేందర్**

**వాంకిడి ,సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):-**



వాంకిడి మండలం లో పెండింగ్ కేసులు ఉన్న వాళ్ళు ప్రతి ఒక్కరు ఈ నెల 13 తేదీన కొమురం భీం జిల్లా కోర్టు లో జరిగే జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని, ఎస్సై దుర్గం మహేందర్ కోరారు. లోక్ అదాలత్ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితముగా అందుతాయని పేర్కొన్నారు. రాజి కుదిరితే కోర్టు లో చెల్లించిన రుసుము, కోర్టు ఫీజు తిరిగి చెల్లిస్తామని ఎస్సై తెలిపారు.

## బండలగూడ దోషం చెరువులో చేపల మృతి



**పటాన్చెరు నియోజకవర్గంలో సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక**

బండలగూడ దోషం చెరువులో పెద్ద ఎత్తున చేపలు మృతి చెందాయి. పరిశ్రమల కాలుష్య జలాలు చెరువులోకి చేరడంతో ఈ పరిస్థితి నెలకొన్నట్లు మత్స్యకారులు తెలిపారు. నిన్న కురిసిన వర్షంతో పాటు పరిశ్రమల కాలుష్య జలాలు పేన్నార్, వీర్కో వంటి పరిశ్రమల నుంచి చెరువులోకి వచ్చి చేరడంతో చేపలు మృతిచెందాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమత్స్యకారుడు తలారి జంగులు మాట్లాడుతూ ు "నేను లక్షలు పెట్టి జిహెచ్ఎంసి వద్ద చెరువును కొనుగోలు చేసుకున్నాను. ఇదే నా జీవనోపాధి. ఇప్పుడు చేపలు చనిపోవడంతో నాకు రెండు లక్షల వరకు నష్టం జరిగింది. ఈ నష్టానికి పరిహారం ఎవరు ఇస్తారు?" అని ప్రశ్నించారు. పరిశ్రమల కాలుష్య జలాల వల్లే ఈ ఘటన జరిగిందని బాధితులు పేర్కొంటూ, కాలుష్య నియంత్రణ మండలికి మరియు పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్ వద్దకు వెళ్లి తమ సమస్యను తెలియజేస్తామని మత్స్యకారులు తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి ఉద్యోగం కాదు,అది ఒక సేవా ధర్మం

**- ప్రిన్సిపల్ అప్పని లక్ష్మణ్**



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12,తెలంగాణ పత్రిక:**

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి, కష్టాలను ఎదుర్కొనే శక్తిని ఇచ్చి విద్యార్థి విజయాన్ని చూసి ఆనందపడే వృత్తి ఏదైనా ఉంటే, అది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అని వాగేశ్వర విద్యాసంస్థల ప్రిన్సిపల్ అప్పని లక్ష్మణ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వాగేశ్వర విద్యాసంస్థల యాజమాన్యం అధ్వర్యంలో స్థానిక ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఫ్రెషర్స్ మరియు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిన్సిపల్ అప్పని లక్ష్మణ్ మాట్లాడుతూ...విద్యార్థిని జ్ఞానవంతుడిగా, బాధ్యతగల పౌరుడిగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడే. ఈ విధంగా ఆయన భవిష్యత్ తరాన్ని నిర్మించే శిల్పి. అందుకే ఉపాధ్యాయ వృత్తి ఒక ఉద్యోగం కాదు, అది ఒక సేవా ధర్మం అని అన్నారు. విలువలతో కూడిన భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గాదాసు సాగర్, గడిగొప్పుల శ్రీనివాస్ ,గుజ్జేటి నరేష్ , చిలుకూరి వంశీధర్ ,చందా వెంకటరమణ ,పుప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి , వెన్నంపెల్లి మహేందం ,అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలనీ మూల మలుపు అభివృద్ధికి రూ.11 లక్షల నిధులు

**-బోర్డుసీఈఓ కు కృతజ్ఞతలు:జంపన ప్రతాప్...**



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్12 తెలంగాణ పత్రిక :**

న్యూ బోయినపల్లి బాపూజీనగర్ న్యూ సిటీ కాలనీ,పవన్ విహార్ కాలనీ వెళ్లే మూల మలుపులో ఉన్న ఓపెన్ నాలా సమస్య ను బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అభివృద్ధి రూ.11 లక్షల రూపాయల నిధులు కేటాయించడం తో బోర్డ్ సీఈఓకు కాలనీ వాసుల తరపున బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా న్యూ సిటీ కాలనీ వద్ద బోర్డు ఆధ్వర్యంలో జరిగే నాలా అభివృద్ధి పనులు పరిశీలించారు.బోర్డు ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం అధికారు లతో పాటు పనులు చేపట్టే క్రాంటాక్టర్ సమన్వయం చేసుకుని పనులు చేపట్టాలని ప్రతాప్ సూచించారు.ఈ కార్యక్రమంలో దాఫెధార్ రామకృష్ణ,కాలానీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## 12 వ వార్డ్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12**





జగిత్యాల పట్టణ 12వ వార్డు లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 20 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,11వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ నీ ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,డిఇ ఆనంద్, ఎఇ అనిల్, ధనుంజయ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు బాలే శంకర్,మాజీ కౌన్సిలర్లు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## మాతా శిశు ఆసుపత్రిలో వాక్సినేషన్ ప్రారంభించిన ఎంఎల్ఏ సంజయ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12



జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వాక్సినేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో డి ఎం ఎచ్ ఒ ప్రమోద్,డిప్యూటీ డీఎం ఎచ్ ఒ శ్రీనివాస్,సుమన్ రావు సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి,డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్ ఆర్ఎంఓ డా.గీతిక,హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు టివి సూర్యం, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీపతి, డాక్టర్ శ్రీకాంత్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారి అఫీజా ఆధ్వర్యంలో న్యూట్రిషన్ సపోర్ట్ కిట్టు అందజేత

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ అఫీజ ఆధ్వర్యంలో నిక్షయ్ పోషణ్ యోజన కార్యక్రమంలో భాగంగా న్యూట్రిషనల్ సపోర్ట్ కిట్టు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిహెచ్ పిఓ డాక్టర్ అంజలినా,పిఓ ఎన్విబిడిసిపి డాక్టర్ అనిత,వైద్య సిబ్బంది సబ్ సెంటర్ తంగళ్ళపల్లి జ్యోతి,ప్రమీల,సబ్ సెంటర్ చంద్రంపేట్ అనిత,శ్రావణి,సబ్ సెంటర్ పెద్దూరు రమాదేవి,మమత,గంగాదేవి,కే సంతోష,ఎంపీహెచ్ఎస్కె ప్రమీల,హెల్త్ అసిస్టెంట్ సతీష్ కుమార్,ఎంఎల్ హెచ్ పి డాక్టర్ లక్ష్మీప్రసన్న,ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ నగర్ కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పటాన్‌చేరు నియోజకవర్గం సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మూడు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో థీమ్ పార్క్ అభివృద్ధి పనులు, ఒక కోటి 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, రామచంద్రపురం స్మశాన వాటికలో ఒక కోటి 98 లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, రాజు, జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 11 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 193 రోజుల హుండీ లెక్కింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో దేవస్థానం సేవా సమితి సభ్యులు పాల్గొని హుండీ లెక్కింపు పూర్తి చేశారు. ఆలయ ఈవో శశిధర్ మాట్లాడుతూ193 రోజుల తర్వాత నిర్వహించిన హుండీ లెక్కింపులో మొత్తం రూ.10,25,254/- వచ్చిందని, ఈ మొత్తం మొత్తాన్ని ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించి, బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. అనంతరం దేవస్థానం చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూభక్తుల సహకారంతో నిర్వహించిన ఈ హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం మొత్తం ఆలయ అభివృద్ధి పనులకు, అలాగే వివిధ ధార్మిక కార్యక్రమాలకు ఖర్చు చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు దండు రమేష్, మహేష్ కుమార్, ఎల్లయ్య, మల్లేష్, దీపక్ గౌడ్‌తో పాటు దేవదాయ శాఖ అధికారులు, సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 కోట్ల విలువైన పనులకు హామీ ఇచ్చిన జీహెచ్ఎంసి కమిషనర్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక



భారతి నగర్ డివిజన్ అభివృద్ధి పనుల కోసం కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌ను హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సుమారు రూ.2 కోట్ల విలువైన ప్రతిపాదన పనులపై వినతి పత్రం సమర్పించారు. ఇందులో ఎల్.ఐ.జీ కాలనీ బస్ స్టాప్ నుండి మ్యాక్ సొసైటీ అంబేద్కర్ విగ్రహం వరకు రహదారి అభివృద్ధి, ఏం.ఐ.జీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రధానంగా ఉన్నాయి. ప్రతిపాదనలను కమిషనర్ వెంటనే ఆమోదించి, నిధులు విడుదల చేసి త్వరలోనే టెండర్లు పిలిపించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదనంగా భారతి నగర్ డివిజన్‌లోని పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది.

## రాజీ మార్గమే...రాచ మార్గం...

**-లోక్ అదాలత్ ను గొల్లపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోండి**

**-ఎస్ఐ, కృష్ణ సాగర్ రెడ్డి**

గొల్లపల్లి సెప్టెంబర్ 12తెలంగాణ పత్రిక




కేసుల్లో రాజీ మార్గం అనుసరిస్తే రాచ మార్గమేనని చెబుతూ నెల 13న జరగనున్న జాతీయ లోక్ అదాలతును సద్వినియోగం చేసుకోవాలని గొల్లపల్లి ఎస్ఐ,కృష్ణ సాగర్ రెడ్డి అన్నారు రాజీ మార్గమే రాజమార్గం పోరాడితే ఒక్కడే గెలుస్తారు కానీ రాజీపడితే ఇద్దరూ గెలుస్తారని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారానికి, సత్వర న్యాయం అందించేందుకు, ఈనెల 13, న నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు ఈ లోక్ అదాలత్లో వివిధ రకాల కేసులు, పాత పెండింగ్ కేసులు, పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడతాయనీ, ప్రజలు తమ కేసులను సామరస్యంగాపరిష్కరించుకునే ఈఅవకాశాన్ని వినియోగించుకుని ఇరు వర్గాల అంగీకారంతో సత్వర పరిష్కారం పొందవచ్చున్నారు. మరింత సమాచారం కోసం గొల్లపల్లి పోలీస్ అధికారులను సంప్రదించాలని ఎస్ఐ,కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు

## సీజన్ వ్యాధులపై ఆటపాట ద్వారా అవగాహన

లక్షెట్టిపేట, సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక:

మండలంలోని శాంతపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్, డి.పి.ఆర్.ఓ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రైతు భరోసా, పరిసరాల పరిశుభ్రత, డ్రగ్స్, ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కొప్పర్తి సురేందర్ కళాజాత టీం-2 చే అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మైక్ సెట్ అందించిన టీ



ఎస్ ఎస్ చైర్ పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల నాగలక్ష్మి,గొల్లపెల్లి శిరీష,సల్లూరి కృష్ణయ్య,కొప్పర్తి



రవీందర్, కుమ్మరి శ్రావణ్ కుమార్,బీర్పురి శ్రీనివాస్,కాసిపేట సంతోష్, లింగంపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

నేరేడుచర్ల: సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి ఎంపికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రగతి విద్యాలయం నుండి వెంకటరెడ్డి, నజీమా, శ్రీవాణి విద్యాలయం నుండి లక్ష్మి, సబిహ, అంజలి స్కూల్ నుండి ఎస్.కె. యాకూబ్, రజిత, పినాకిల్ స్కూల్ నుండి కవిరాజ్, ఎస్.కె. అజీమ్, అభ్యాస్ స్కూల్ నుండి వై. శ్రీనివాస్ రెడ్డి బైరెడ్డి జ్యోతిలను క్లబ్ అధ్యక్షులు కీత కనకయ్య ఆధ్వర్యంలో



సన్మానించారు.ఉఈ సందర్భంగా జిల్లా చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులకంటే ఉన్నతమైనదని, వారు సమాజానికి మంచి పౌరులను తయారు చేసే వారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ వై. సత్యనారాయణ రెడ్డి, చాప్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి నాగేశ్వరరావు, జి ఏ టి సర్వీస్ చైర్పర్సన్ పూర్ణచంద్రారెడ్డి, లాయర్ విశ్వనాథం, పూర్వ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాం రెడ్డి, రామస్వామి, శ్రీనివాసరావు, సీనియర్ సభ్యులు కొప్పుల రంగారెడ్డి, మూలగండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, బాలు, బాల వెంకటేశ్వర్లు, సావయ్య, ప్రగతి విద్యాలయం ప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్ రెడ్డి పినాకిల్ ప్రధానోపాధ్యాయులు షేక్ మదార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో మౌలిక వసతులను కల్పించాలని వినతి

ముథోల్,12సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ముథోల్ మండలంలోని గన్నోర గ్రామంలో నెలకొన్న మౌలిక వసతులను కల్పించాలని గ్రామ వీడీసీ సభ్యులు శుక్రవారం బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ కు విన్నవించారు.ఈ సందర్భంగా వీడీసీ సభ్యులు మాట్లాడుతూ గన్నోర గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నా



మని తెలియజేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం వీడిసి సభ్యులు ఘనంగా శాలువాతో నారాయణరావు పటేల్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం రెడ్డి, ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్ర రెడ్డి, వీడీసీ సభ్యులు భోజేందర్ రెడ్డి, నర్సారెడ్డి, శ్రీకాంత్, రాజు, ప్రసాద్, శ్రీను, వినోద్, సాయి లు,గణేష్,నగేష్, సాయన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జన్మదిన వేడుక సందర్భంగా పాఠశాలలో స్టీల్ ప్లేట్లు పంపిణీ

కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12

పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల పోతారం నందు పాఠశాలలో చదువుతున్న కుమారుని పుట్టినరోజును పురస్కరించుకొని కల్లూరి మల్లేష్-జాగృతి దంపతులు పాఠశాలలోని విద్యార్థులకు మరియు ప్రిప్రైమరీ చిన్నారులకు తిథి భోజనం ఏర్పాటు చేసారు మరియు పాఠశాలలోని విద్యార్థులందరికీ వారు 5000 రూపాయల విలువైన స్టీల్ ప్లేట్స్ స్టీల్ ప్లేట్స్ ఉచితంగా అందించడం జరిగింది. ఇట్టి సందర్భంగా



ఉపాధ్యాయుల మరియు విద్యార్థినీవిద్యార్థుల పక్షాన పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సర్ వారికి



ధన్యవాదములు తెలిపారు.

## భగత్ సింగ్ నగర్ వైకుంఠధామాన్ని మోడల్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దుతాం

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12:

చింతల్ డివిజన్ కి చెందిన సంక్షేమ సంఘాల నాయకులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భగత్ సింగ్ నగర్ స్మశాన వాటిక ను అభివృద్ధి పరచాలని, అభివృద్ధిలో భాగంగా చెట్ల పొదల తొలగింపు, నీటి సౌకర్యం, స్మశాన వాటిక లోని మౌలిక వసతులు, పార్కింగ్ వసతులు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్



ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు వైకుంఠధామాలకు కోట్లాది రూపాయల నిధులతో అన్ని విధాలుగా అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా భగత్ సింగ్ స్మశాన వాటికను అభివృద్ధి పరిచి సమీప కాలనీ వాసులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేగ కృష్ణమూర్తి చింతల్, చంద్రా నగర్, భగత్ సింగ్ నగర్, దుర్గయ్య నగర్, రంగా నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్, స్పూర్తి నగర్, ఆదర్శ్ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ఫాక్స్ సాగర్ డైవర్షన్ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12 :

సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ లో మురుగునీరు కలవకుండా చెరువును సంరక్షిస్తూ సుమారు 2.40 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న నాలా డైవర్షన్ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాక్స్ సాగర్ లో మురుగు నీరు కలవకుండా ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న కాలనీలోని మురుగును డైవర్షన్ చేసేందుకు



చేపడుతున్న పనులు దాదాపు డెబ్బై శాతం పూర్తయ్యాయని, మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసినట్లయితే చెరువు పరిరక్షణతో పాటు మత్స్యసంపద పెంపొందించడం ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటుచేయవచ్చని అధికారులు త్వరితగతిన పనులు పూర్తయ్యేలా పనుల్లో వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రామా రావు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఫెరోజ్, దుర్గా రావు, ఇస్మాయిల్, కుంట సిద్ధిరాములు, కమలాకర్, తోకల నగేష్ రెడ్డి, మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో గంజాయిని కనుమరుగు చేస్తాం







-627 గంజాయి మొక్కలు స్వాధీనం.
-గుడిహత్నూర్ మండలం తోషం గ్రామ శివారులో గంజాయి మొక్కలు పండిస్తున్న తండ్రి, ఇద్దరు కొడుకులు.
-రెండు కేసులు నమోదు, ఒకరీ అరెస్ట్, ఇద్దరు పరారీ.
-బహిరంగ మార్కెట్లో పట్టుకున్న గంజాయి విలువ 62.7 లక్షలు
-సిసిఎస్, ఇచ్చోడా సర్కిల్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్.
-ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు,
-గంజాయి పై సమాచారం అందించిన వారికి రివార్డులు, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి.
-వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 12:-

ఆదిలాబాద్ జిల్లాలో గంజాయిని పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతుందని, జిల్లాలో గంజాయి పండించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడం జరుగుతుందని దానికి ప్రజల ప్రతి ఒకరి సహకారం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం గుడియాత్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గురువారం స్థానిక గుడిహత్నూర్ మండలం తోషం గ్రామ శివారులో తోషం గ్రామస్తులైన నిందితులు తమ పంటచేళ్లలో 627 (2-3ఫీట్స్ ఎత్తు) ఉన్న గంజాయి మొక్కలను పండిస్తుండగా సిసిఎస్ ఇచ్చోడ సర్కిల్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో గంజాయి పండించడం జరిగిందని, వీరిపై గాంజాయ్ చట్టం ఎన్ డి పి ఎస్ ప్రకారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పెడచెవిన పెడుతూ ఇలాంటి గంజాయి మొక్కల పెంపకం చేస్తున్న వారిపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. వీరికి ప్రభుత్వం పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో మొదటి నిందితుడు దేవరావును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మిగిలిన ఇద్దరిని పట్టుకోవడంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి అన్వేషించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును, జీవితాలను నాశనం చేస్తుందని, గంజాయి వల్ల కలుగు అనర్థాలు ఎన్నో ఉన్నాయని, గాంజాయ్ సేవించడం, వర్తకం చేయడం, రవాణా చేయడం, పండించడం లాంటివి చేయకూడదని, ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టుకున్న గంజాయి మొక్కల విలువ దాదాపు బహిరంగ మార్కెట్లో 62 లక్షల 70 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఒక్కొక్క మొక్క పదివేల చొప్పున బహిరంగ మార్కెట్లో విక్రయించడం జరుగుతుందని గంజాయి పండించడం పట్ల, మాదకద్రవ్యాల పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతతో ఉంటూ గంజాయిని జిల్లా నుండి తరిమి వేయడం లక్ష్యంగా విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ప్రజలందరికీ జిల్లా ఎస్పీ సూచనలు ఇస్తూ గంజాయి పై ఎలాంటి సమాచారం ఉన్న 8712659973 నంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని సమాచారం జిల్లా ఎస్పీ గారికి నేరుగా అందించబడుతుందని తెలిపారు. గంజాయి పై సమాచారం అందించిన వారికి ప్రత్యేకంగా రివార్డులను అందజేయడం జరుగుతుందని సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఇప్పటివరకు ఈ సంవత్సరం జిల్లాలో 120 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 40 కిలోల వరకు ఎండు గంజాయి, 600 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు, ఈ కేసులలో 240 మంది వరకు నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, ఇచ్చోడా సీఐ బండారి రాజు, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం మున్సిపల్ కేంద్రంలో సేవా పక్షం ప్రారంభించిన బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక

జిన్నారం మున్సిపల్ కేంద్రంలో సేవా పక్షం కార్యక్రమాన్ని మెదక్ బీజేపీ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అన్ని రంగాల్లో విశేష ప్రగతిని సాధిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి మేలు చేకూర్చేలా రూపకల్పన చేశారని పేర్కొన్నారు. సేవా పక్షం ద్వారా ఆ పథకాల ఫలితాలు ప్రతి ఒక్కరి ఇంటికీ చేరేలా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమమే బీజేపీకి ప్రథమ కర్తవ్యమని ఎంపీ రఘునందన్ రావు





స్పష్టం చేశారు. నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతులు, ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమం వంటి రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని అన్నారు. దేశాన్ని ప్రపంచ వేదికపై గౌరవనీయ స్థానంలో నిలిపింది మోడీ పాలన ఫలితమని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి ఆశీర్వాదం అందించి, అభివృద్ధి శరవేగాన్ని కొనసాగించేలా సహకరించాలని ఎంపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలి

కూకట్పల్లి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు దమ్ము, ధైర్యం ఉంటే రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేయకపోవడం దుర్మార్గమన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుతో ఎక్కడ ఎమ్మెల్యే పదవి పోతుందోననే భయంతోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని దొంగ మాటలు చెబుతున్నారన్నారు. సొంత ప్రయోజనాల కోసమే ఎమ్మెల్యేలు రంగులు మారుస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెప్పుకుంటున్న ఎమ్మెల్యేలు ఎందుకు పార్టీ కార్యక్రమాలకు హాజరుకావడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో టీడీపీ తరపున గెలిచి కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం టిఆర్ఎస్ లో చేరానని, నాలుగు సంవత్సరాలలో నియోజకవర్గం అభివృద్ధి చేయకపోతే రాజీనామా చేస్తా అని కూడా చెప్పానని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి టిఆర్ఎస్ పార్టీ తరపున 9 మంది కార్పొరేటర్లను గెలిపించుకున్నామని ఆయన చెప్పారు.



# బంబార గ్రామం లో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం



వాంకిడి,సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):-

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. శుక్రవారం వాంకిడి మండలంలోని బంబార గ్రామంలో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో సోదాలు చేశారు. ఈ క్రమంలో సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ.. చదువు పై దృష్టి సారించాలని, సైబర్ నేరాలు, అపరిచిత పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలని కోరారు. ఎస్సైలు మహేందర్, మధుకర్, 20 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏన్మూర్ మండలంలో తరచూ విద్యుత్ కోతలు




ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12:

ఇష్టానుసారంగా విద్యుత్ కోతలకు సమయం సందర్భం లేకుండా విద్యుత్ కోతలకు చిన్నపిల్లలు వృద్ధులు దోమలకి మరియు గదులలో గాలి ఆడక ఇబ్బంది పడుతున్నారు ఎక్కువగా రాత్రిపూట సమయంలో కరెంటు పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వర్షాకాలంలో దోమలతో ఎక్కువగా విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంది అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం అందజేత

-కో ఆర్డినేటర్ గుణ సాగర్ నేత



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం వల్బా పూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు బూర శ్రీనివాస్ అనారోగ్యం తో బాధపడుతూ చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి దృష్టికి తీసుకెళ్లగా పరికిపండ్ల నరహరి ఐఏఎస్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడంజరిగింది. ఈకార్యక్రమంలో బూర పోశెట్టి, బూర శ్రీనివాస్, నామని విజెందర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సిబ్బందికి వేతనాన్ని అందించిన శ్రీరంగం ఫౌండేషన్



కూకట్పల్లి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

కూకట్ పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ 2, వివేక్ నగర్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మీనాకుమారి, సృజన శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సత్యంశ్రీరంగంను కోరగా అందుకు శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025-2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల ఉపాధ్యాయులు, సిబ్బందికి వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు నెల వేతనాన్ని12 వేల రూపాయలు చొప్పున ముగ్గురు ఉపాధ్యాయులకు చెక్కుల రూపంలో నగరంలోని కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# కామారెడ్డి బీసీ మహా గర్జన సభ వాయిదా

**కామారెడ్డి, సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని అధికార కాంగ్రెస్ కామారెడ్డి వేదికగా బీసీ మహా గర్జన పేరిట బహిరంగ సభకు ప్లాన్ చేసిన విషయం తెలిసిందే. ఆ సభతో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాల మద్దతు కూడగట్టుకోవాలని పక్కగా వ్యూహ రచన చేసింది. ఈనెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ విజయోత్సవ సభను పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తుండగా.. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో సభను తాత్కాలికంగా వాయిదా వస్తున్నట్లుగా ఇవాళ ప్రకటించింది. సభకు హారజరయ్యే కార్యకర్తలు, నాయకులకు ఇబ్బందులు కలుగకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా పార్టీ వర్గాలు తెలిపాయి. తిరిగి సభను ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని త్వరలోనే తెలియజేస్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటించింది.

# పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి వెటర్నరీ డాక్టర్ శిరీష




**పినపాక, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక)**

రైతులు తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పినపాక పశు వైద్యాధికారి శిరీష అన్నారు. శుక్రవారం పినపాక మండల పరిధిలోనీ పెంటన్నగూడెం, బొమ్మరాజు పల్లి, ఎర్రగుంట గ్రామాలలో పశు వులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువుల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశు అనారోగ్యానికి గురైన వెంటనే తమకు సమాచారం అందించాలని చెప్పారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, వీర నాయక్ పాల్గొన్నారు.

# పలు వార్డుల్లో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీమంత్రి జీవన్ రెడ్డి




**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12**

జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు మరమ్మత్తుల పనులను పరిశీలించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి.జగిత్యాల పట్టణంలోని 25,26 వార్డులలో రోడ్డు పరిశీలించారు. రోడ్డు మధ్యలో ఉన్న 2 గుడిసెలు అడ్డుగా ఉన్నాయి.ఆ భూమి వారికి 2 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు ఇస్తే ఆ యజమానులు ఆ భూమి రోడ్ కి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని అధికారులకు తెలిపారు.ఆ ప్రాంతంలో రోడ్ వేసినట్టు అయితే ఆ ప్రాంత ప్రజలు మరియు పరిసర ప్రాంతాలకు నిజామాబాద్ వెళ్లే దారికి అనుకూలంగా ఉంటుంది అని అధికారులకు సూచించారు.వెంటనే వారికి డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయించి రోడ్ పనులను ప్రారంభించాలని ఈ విషయం కలెక్టర్ తో మాట్లాడుతాను అని అధికారులకు సూచించారు.రోడ్ పనులతో పాటు కరెంట్ పోల్స్ మరియు డ్రైనేజి పనులు ప్రధానంగా టియుఎఫ్ఐడిసి నిధులతో పనులను చేయించాలని అధికారులకు సూచించారు.రోడ్ 60 ఫీట్లకు ఉంది 30 ఫిట్లు రోడ్ వేస్తున్నారు కానీ 60 ఫీట్ల లోపాలకు ఎంక్రోచ్ అయి నిర్మాణం చేస్తున్నారు మీరు ఒక్కసారి పరిశీలించి 60 ఫీట్లకు మార్క్ అవుట్ ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ హెూదాలో ఉన్న నాయకులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సేవాపక్షం మండల కార్యశాల నిర్వహణ



**కథలాపూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12**

కథలాపూర్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం రోజున మండల అధ్యక్షులు మల్యాల మారుతి అధ్యక్షతన సేవాపక్షం మండల కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, మండల సేవాపక్షం ఇంచార్జి లింగంపల్లి శంకర్ మాట్లాడుతూ..... బిజెపి జాతీయ పార్టీ . పిలుపుమేరకు . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు బూత్ స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.. 19 గ్రామాల్లో రక్తదానం,స్వచ్ఛభారత్, సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి జన్మదినవేడుకలు, తెలంగాణ విమోచన దినోత్సనం ఘనంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల్లో బూత్ స్థాయిలో బీజేపీ కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి ఎక్కువ సంఖ్యలో ఎంపీటీసీ, సర్పంచ్ లు గెలవాలని కోరారు. కార్యక్రమంలో మల్యాల మారుతి,కోడిపెల్లి గోపాల్ రెడ్డి,గాంధారి శ్రీనివాస్,రవీందర్ రెడ్డి,కథలాపూర్ మహేష్,గంగారాం,ప్రమోద్,శ్రీకర్, మహేష్,వినోద్,నారాయణ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ పోరాట ఫలితమే..... ఈ భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో మార్పు

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 12 :-**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని ప్రధాన రహదారి కూడలి వద్ద ఏఐటీయూసీ మండల కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య సమావేశం ఏర్పాటు మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కొన్ని మార్పులు చేయబడింది సాధారణ మరణానికి ఒక లక్ష 30 వేల రూపాయలు పూర్వం ఇచ్చేది ఇప్పుడు రెండు లక్షలకు పెంచబడింది యాక్సిడెంటు బెనిఫిట్ 6 లక్షలు ఇచ్చేది ఇప్పుడు 10 లక్షలకు పెంచబడింది పెళ్ళికానుక 30000 రూపాయలు ప్రసూతి కానుక 30000 రూపాయలు రెండవ కాన్పు ప్రసూతికి 30000 రూపాయలు పెంచబడింది. మరియు అడ్డాల వద్ద అన్ని



వస్తువులతో ఒక షెల్టర్ ని సంక్షన్ చేయబడింది అదిలాబాద్ ఇచ్చోడ ఉట్నూరు లో షెల్టర్ సంక్షన్ చేయబడింది రేపో మాపో కలెక్టర్, ఎమ్మెల్యే భూమి పూజ శంకుస్థాపన చేస్తారు ఇది కేవలం ఏఐటీయూసీ. పోరాట ఫలితమే భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో మార్పులు చేయబడింది ఈ మార్పులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివు రావ్ ఎంతో కృషిచేసి మరియు భవన నిర్మాణ కార్మిక రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ ఎన్నో పోరాటాలు చేసి ఈ ఫలితాలను సాధించుకున్నారు. నిర్మాణరంగంలో పనిచేసే కార్మికులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునివ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ మండల కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొడ్డు రవి బొజ్జ రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

# రైతులకు తప్పని యూరియా ఇబ్బందులు

**కామారెడ్డి, సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలోని రైతులు అప్పుసొప్పులు చేసి పంటలు వేస్తే సమయానికి వాటికి వేయాల్సిన యూరియా దొరకకపోవడంతో పంటల పరిస్థితిని చూసి రైతన్న దిగాలు పడుతున్నా రూ ప్రస్తుతం వరి పంట జిల్లాలో పొట్ట దశలో ఉండడంతో చివరిసారిగా యూరియా తోపాటు పొటాష్ తదితర ఎరువులు చల్లుకునే కాలం. కాగా యూరియా ప్రైవేట్ దుకాన్లతో పాటు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కూడా లభించకపోవడంతో రైతన్న దిగాలు పడుతున్నాడు. అర ఎకరం పొలం ఉన్న రైతు మొదలుకొని పదేకరాల వరి పంట ఉన్న రైతు వరకు కూడా యూరియా కోసం దుకాణాల వద్ద పడికాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కో దుకాణం వద్ద ఉదయం నాలుగు గంటల నుంచి క్యూ లైన్లో



నిల్చుంటున్నారు. మరికొన్నిచోట్లనైతే నిల్చునే ఓపిక నశించిపోయి చెప్పులను క్యూ లైన్లలో పెట్టి ఎరువుల కోసం ఎదురుచూస్తున్నారు. అయినా ఒక్క బస్తా కూడా యూరియా లభించక రైతులు దిగాలుగా వెనుదిరుగుతున్నారు. మరికొన్ని చోట్ల మాత్రం ఆగ్రహంతో రోడ్డెక్కుతున్నారు. ఈ సందర్భంగా రైతులకు యూరియా సరఫరా చేయని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుమ్మెత్తి పోస్తున్నారు. ఇలాంటి యూరియా కష్టాలు పగోడికి కూడా రావద్దు అంటూ పేర్కొనడం గమనార్హం జిల్లాలో ప్రస్తుతం వరి పంటలు చివరి దశలో అంటే పొట్ట దశలో ఉన్నాయి. ఈ దశలో యూరియాతో పాటు పొటాష్, 4జి గుళికలు తదితర పురుగుమందులను కూడా వేసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు ఎరువులు అందకపోతే పంటలు నాశనం అవుతాయి. ఇప్పటి వరకు చేసిన కష్టం, పెట్టిన ఖర్చు అంతా వృథా అవుతుంది. ప్రస్తుతం చివరి దశలో ఉన్న పంటలకు యూరియా అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది .

# ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి వేడుకలు

**-సీతారాం ఏచూరి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం**

**-సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు చందు నాయక్,మాజీ ఎంపీటీసీ తావునాయక్**

**యాచారం సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):-**

యాచారం మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి,మాల్ గ్రామాలలో శుక్రవారం సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.సిపిఎం పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ చందు నాయక్,సిపిఎం మండల నాయకులు మాజీ ఎంపీటీసీ కే తావునాయక్ కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ రాజకీయ రంగంలో కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు యోధుల్లో ఒకరు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని మార్క్స్ సిద్ధాంతాన్ని భారత దేశ పరిస్థితుల కనుగుణంగా అన్వయింపజేసి దోపిడి,పీడన కుల వివక్ష అంటరానితనం ఉన్నంతవరకు ఎర్రజెండా ఎప్పుడు పేదలకు ఆచరించుకొని వర్గ పోరాటాల ద్వారానే భారత దేశ సమస్యలు పరిష్కారమైతావని దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడిన మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు భారత రాజ్యాంగ మౌలిక విలువలు అయిన ప్రజాస్వామ్యం



లౌకికవాదం ఫెడరలిజం సామాజిక న్యాయం సమానత్వం భారత రాజ్యాంగ రక్షణకై అనేక ఉద్యమాలు నడిపిన వ్యక్తి అని అన్నారు.మతోన్మాద శక్తులు దేశంలో కులమత ప్రాత్పాదికన ప్రజలను విడగొట్టి అనేక విధ్వంసాలు సృష్టించాలనుకున్న ప్రతిసారి పార్టీ శ్రేణులను ఐక్యపరిచి మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలకు రూపకల్పన చేశారన్నారు.ప్రపంచంలో ఉన్న సోషలిస్టు దేశాలలో కలియతిరిగి ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కొంటున్న దేశాలకు వామపక్ష ఆలోచనలను నూరిపోసిన గొప్ప మేధావి అని అన్నారు.విద్యార్థి దశ నుంచే వామపక్ష ఆలోచనలను వంట పట్టించుకోని సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ అఖిల భారత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అకాల మరణం చెందడం సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు.పార్లమెంటు రంగంలో రాజ్యసభ సభ్యులుగా ఉండి దేశ పరిస్థితులపై సంపూర్ణ అవగాహన



పెంచుకొని ప్రజల సమస్యలపై ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పార్లమెంటులో అనేక సందర్భాలలో గళం విప్పారని ఆయన వాగ్ధాటుర్యం ఇతర ప్రతిపక్షాలు కూడా మెచ్చుకొని పోరాటాలలో భాగస్వామ్యం అయ్యేవారని సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు చేసే సందర్భాలలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రతిపక్షాలను సహనంతో సమన్వయంతో ఐక్యపరిచేవారని సంకీర్ణ ప్రభుత్వాలు నడిపించే వారని అన్నారు.రాబోయే కాలంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశించి నడిచిన మార్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కై వర్గ పోరాటాలు నిర్వహిస్తూనే సమ సమాజ స్థాపన కై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు కందుల శ్రీరాములు,బట్టు సత్యనారాయణ,పార్టీ నాయకులు కర్నాటి పెద్దయ్య,కే కుమార్,బట్టు జంగయ్య,ఎస్ రవి నాయక్,గోపాల్,రాములు,సాయికుమార్,వెంకటయ్య, రాములు,లక్ష్మయ్య,యాదయ్య,కవిత,మణెమ్మ,అశ్విని, మారెమ్మ,దశరథ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కొడిమ్యాల, సెప్టెంబర్ 12: తెలంగాణ పత్రిక**

పల్లెల అభివృద్ధే దేశ అభివృద్ధికి పునాది అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.శుక్రవారం ఆయన కొడిమ్యాల మండలాన్ని సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్.) కింద రూ. 12,16,500 విలువైన 46 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన ఎస్.జి.ఎఫ్ - అండర్-14, అండర్-17 క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ



సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ, యువత క్రీడలవైపు మొగ్గ చూపి ఆరోగ్యంగా జీవించాలని సూచించారు.తరువాత దమ్మయ్యపేట గ్రామంలోని వరదరాయ చెరువును పరిశీలించి, త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని నూతన అంగన్వాడీ భవనానికి భూమిపూజ నిర్వహించారు. ఒడ్డెర కులసంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, స్థానిక మహిళల అభ్యర్థనపై వెంటనే కలెక్టర్‌తో చర్చించి,బ్రతుకమ్మ తెప్ప నిర్మాణం. హైమాస్ లైట్ల ఏర్పాటు పండగకు ముందు పూర్తిచేస్తామని




తెలిపారు.దమ్మయ్యపేట గ్రామ అభివృద్ధికి మరింత నిధులను కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రాణాలు తోడేస్తున్న జ్వరం

-రోగులతో వేడెక్కుతున్న ఆస్పత్రులు
-చోద్యం చూస్తున్న సంబందిత అధికారులు

మణుగూరు సెప్టెంబర్ 12, తెలంగాణ పత్రిక.

జ్వరం ప్రాణాలు తోడేస్తోంది.. ఇప్పటికే ఒకరు కాదు ఇద్దరు కాదు సుమారు పది మంది వరకు జ్వర పిడితులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రచారం జరుగుతోంది. మొన్నటి వరకు అందరితో కలిమిడిగా ఉన్న వ్యక్తులు హఠాత్తుగా తీవ్ర జ్వరం బారినపడి మంచాన పడుతున్నారు. మెరుగైన వైద్యం అందక జ్వర బాధితులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ నేపథ్యంలో ఇంటికొక్కరు అన్నట్టు జ్వరం బారినపడి మంచం పడుతున్నారు. దీనితో పలు ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రులు కూడా రోగులతో నిండిపోతున్నాయి. ఈ సందర్భంగా వేడెక్కిన రోగుల శరీరాలతో ఆయా ఆస్పత్రులు కూడా వేడెక్కుతున్న చందాన కిటకిటలా డుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయివేటు ఆస్పత్రులలో బిల్లులు తడిసి మోపడవుతున్నట్లు పలువురు బాధితులు ఆవేదన చెందుతున్నారు. పడి పడని వర్షాలతో ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు. గత వారం రోజులుగా ఈ పరిస్థితి నెలకొం.ది. ప్రధానంగా లోతట్టు ప్రాంతాల ప్రజల పరిస్థితి దారుణంగా ఉంది. అయినా అటు వైద్య ఆరోగ్య శాఖ, ఇటు మున్సిపల్ శాఖా ధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మురుగునీటి కాలువలు దుర్గంధం





వెదజల్లితున్నా, ఈగల్లాంటి దోమలు దాడులు చేస్తూ రక్తాన్ని పీల్చుతున్నా అధికారులు, పాలకులు చోద్యం చూస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఎక్కడా మురుగునీరు, చెత్తాచెదారంతో నిండిన కాలువలు శు భ్రం చేవడం లేదు. అంతేకాదు రెండు రోజులకోసారి విడిచే తాగునీరు కలుషితంగా ఉన్నా ఎవరూ పట్టించుకోలేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కూడా ప్రత్యేక చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన వైద్య ఆరోగ్య శిబిరాలు ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో యుద్ధ ప్రాతిపదికన ఉచిత వైద్య, ఆరోగ్య అవగాహన శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. శిబిరాలలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని పలువురు బాధితులు కోరారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్య సమస్యలు తెలుసు కోవాలని అంటున్నారు. విపత్తులు సంభవినప్పుడు బయటికొచ్చే అధికారులు కుర్చీలకు పరిమితం గాకుండా ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఆసన్నమైంది. విపత్కర పరిస్థితుల్లో సత్వర చర్యలు విపత్కర పరిస్థితుల్లో నగర పాలక సంస్థ అధికారులు, ముఖ్యంగా పాలక వర్గాలు ప్రజారోగ్య పరిరక్షణకు సత్వర చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా మురుగునీటి కాలువలు శుభ్రం చేయడం తోపాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా నగర పాలక ఆరోగ్య శాఖాధికారి ఆ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేయాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి నగర ప్రాంతలేగాకుండా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని పరిశీకులు భావిస్తున్నారు.

# చక్కెర ఫ్యాక్టరీ పున ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

-విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జువ్వాడి కృష్ణారావు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జువ్వాడి కృష్ణ రావు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.వరికి ప్రత్యామ్నాయంగా చెరుకు సాగు చేపట్టారు.నిజాం చెక్కర కర్మాగారం కు అనుగుణంగా చెరుకు సాగు చేపట్టారు. వాణిజ్యపరంగా చెరుకు సాగు రైతులకు లాభసాటి గా ఉండేది.చక్కర ఫ్యాక్టరీ నిర్వహణలో అలసత్వంతో టీడీపీ పాలనలో 51 శాతం ప్రైవేట్ పరం చేశారు. బీ ఆర్ ఎస్ పాలనలో పూర్తిగా మూసి వేశారు.రాజకీయాలకు అతీతంగా చెరుకు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ పై ఉద్యమించామ నీ గుర్తు చేశారు. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నిజాం చెక్కర్ కర్మాగారం రత్నాకర్ రావు ఆద్వర్యంలో కమిటీ వేశారు.ప్రభుత్వపరంగా నిర్వహించాలని నివేదిక సైతం అందజేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజాం చెక్కర కర్మాగారం తెరుచుకుంటుందని భావిస్తే, కర్మాగారమే మూతపడింది.పదేళ్లు బీ ఆర్ ఎస్ పాలనలో చక్కర కర్మాగారం కోసం ఒక్క రూపాయి ఇవ్వలేదు.కాంగ్రెస్ పార్టీ పీసీ సి అధ్యక్షుడిగా మూతపడిన నిజాం చెక్కర కర్మాగారాని రేవంత్ రెడ్డి సందర్శించి, చక్కర కర్మాగారం పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కమిటీ వేశామన్నారు.శ్రీధర్ బాబు చెక్కెర కర్మాగారాలు ముంబోజిపల్లి, బోధన్,నిజాం చక్కర కర్మాగారాలను సందర్శించారు.గత పాలకులు చక్కర కర్మాగారాలు ఆస్తులు వివిధ బ్యాంకుల్లో తనఖా పెట్టి అప్పులు



తీసుకువచ్చారు. బ్యాంకుల్లో తనఖా పెట్టిన ఆస్తులు విడిపించి, పరిశ్రమల శాఖ రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క సూచనల తో వన్ టైం సెటిల్మెంట్ కింద 176 కోట్లు చెల్లించి, ఆస్తులు స్వాధీనం చేసుకున్నాం.మారిన కాలానికి అనుగుణంగా బోధన ప్రాంతంలో చక్కర సాగు కు రీతులు అనుకూలంగా లేరు అని, పామాయిల్ సాగు వైపు మొగ్గ చూపుతున్నారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ప్రాంతంలో మాత్రం చెరుకు సాగుకు రైతులు అనుకూలంగా ఉన్నారు.చెరుకు ఒకసారి సాగు చేస్తే మూడు ఏళ్ళు దిగుబడి వస్తుంది. కామారెడ్డి లోని గాయత్రి ఫ్యాక్టరీ పై ఆధారపడి జగిత్యాల జిల్లాల్లో దాదాపు 1500 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.చక్కర ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి 51 శాతం ఉన్న వాటాను స్వాధీనం చేసుకొని చక్కర కర్మాగారం ప్రారంభించాలి చక్కర కర్మాగారం పున ప్రారంభించాలాంటే కనీసం 10 వేల ఎకరాల్లో చెరుకు సాగు చేయాలి. మూతపడిన ఫ్యాక్టరీలు పున ప్రారంభించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది.పసుపు బోర్డు ఏర్పాటు చేయడం కోసం ఎమ్మెల్యే భూపతి రెడ్డి తన క్యాంపు కార్యాలయం ఇచ్చారు.కేంద్ర ప్రభుత్వం రాయితీలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.చక్కర కర్మాగారం పున ప్రారంభం, ప్రభుత్వ బాధ్యత, రైతుల అభిప్రాయాలు తెలుసుకోవాలని సెప్టెంబర్ 5 న పరిశ్రమల శాఖ కార్యదర్శి ఏర్పాటు చేసినా గణేష్ నిమజ్జనం తో వాయిదా పడింది.త్వరలోనే రైతుల తో సమావేశం కానున్నారు.మొక్కజొన్న వాణిజ్యపరంగా లాభదాయకంగా ఉన్నప్పటికీ కోతుల బెడద ఎక్కువైంది.వానరాల బెడద దీర్ఘకాలిక సమస్య పరిష్కారం చూపాలని హిమాచల్ ప్రదేశ్ లో కోతుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఉంది.కోతుల పునరుత్పత్తి నిలుపుదల చేయాలి.వ్యవసాయానికి ఎన్ని రాయితీలు అందజేసిన,వానరాల సమస్య పరిష్కారం కోసం చూపకపోతే, రైతులకు నష్టమే.వ్యవసాయం లాభదాయకం కాదు చక్కర కర్మాగారం పున ప్రారంభానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.రైతులు కూడా పునః ప్రారంభించాలని కోరుతున్నారు. కోతుల సమస్య వ్యవసాయానికి ప్రతిబంధకం గా మారింది.బ్యాంకు తనఖా నుండి చక్కర కర్మాగారల ఆస్తులు విడిపించేందుకు 176 కోట్లు విడుదల చేయడం కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్ కు నిదర్శనం.కేంద్ర ప్రభుత్వం రాయితీలు కల్పించాలి. ఖాయిల పడిన పరిశ్రమకు నూతన పరిశ్రమల ఏర్పాటు తరహాలో విద్యుత్ రాయితీ కల్పించాలి.పునః ప్రారంభం అయితేనే రైతుల సాగు చేసే అవకాశం ఉంది.వరి ధాన్యం సేకరించినట్లుగా చక్కర సాగు చేసిన రైతుల నుండి చక్కర సాగు తీసుకుంటామని రైతులకు భరోసా ఇవ్వాలి.చక్కర సాగు కు రైతులను సంసిద్ధం చేయాలి.చక్కర కర్మాగారం పున ప్రారంభానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది.

# యువత సన్మార్గంలో నడవాలి

- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- పరీక్షలకు ప్రశాంతంగా సన్నద్ధం కావాలి
- మానసిక వైద్య నిపుణులు డా. ప్రహసిత్

ఆత్మకూర్ సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక):

యువత సన్మార్గంలో నడిచి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా. ప్రహసిత్ అన్నారు. శుక్రవారం మండలంలోనిచౌళ్ళపల్లి, నీరుకుళ్ళ గ్రామాల్లో జిల్లా వైద్య , ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులను ఉద్దేశించి పరీక్షలు అనగానే భయపడకుండా ఎక్కువ సమయాన్ని కేటాయించి ఒక క్రమ పద్ధతిలో సబ్జెక్టుల వారీగా చదవాలని సూచించారు. విద్యార్థుల్లో ఏదో తెలియని భయము మేము పాస్ అవుతామో లేదా ఫెయిల్ అయితామో అని భయాందోళనకు గురి కాకుండా ఉండాలన్నారు. విద్యార్థులు ఎక్కువగా గత పరీక్ష పేపర్లను చదవాలని, ప్రశాంత వాతావరణంలో చదవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు బీడీ, సిగరెట్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు, వీటి వల్ల జరిగే నష్టాల గురించి వివరించడం జరిగింది. అలాగే చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థులకు ఏమైనా మానసికంగా చింతగా ఉంటే 14416 టెలీమానాస్ కి కాల్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ




కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నిర్మల, దుర్గ ప్రసాదు,పల్లె దవఖాన డాక్టర్. పుష్పలీల ,హెల్త్ సూపర్వైజర్ సంపత్,రాజ్యలక్ష్మి,సోషల్ వర్క్ నరేష్, ఏఎన్ఎం లక్ష్మీ, మమత ఆశ కార్యకర్తలు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న యువకుడు

వెల్గటూర్ సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక)



వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామానికి చెందిన సంగ శరత్ కుమార్(23)అనువ్యక్తి డిగ్రీ మధ్యలో మానేసి గత సంవత్సరం క్రితం హార్వెస్టార్ కొనుగోలు చేసి నడుపుకుంటు జీవించేవాడు. అతడు శు క్రవారం రోజున మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల పైపు కి చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు.మృతుని ఆత్మహత్య కి గల కారణాలు అనారోగ్య సమస్యన లేక ప్రేమ వ్యవహారమా తెలియాల్సి ఉంది.మృతుడు తల్లి సంగా రాజేశ్వరి పిర్యాదు మేరకు ఎస్ ఐ ఉమా సాగర్ కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ం

# నేడు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

కల్లూరు, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)



నేడు (శుక్రవారం) ఉదయం10 గంటలకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కల్లూరు మండలంలో పర్యటించనున్నారు. కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇంటింటికి వెళ్లి ఇవ్వనున్నారు. కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటనలో వెల్లడించారు.

# ప్రజలను చైతన్య పరచడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

-డీసీసీబీ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



తుర్కయంజాల్ మున్సిపాలిటీ సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక):-

సమాజంలో ప్రజలను నిత్యం చైతన్యం చేయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని తెలంగాణ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్,డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు.ఈ నెల 26వ తేదిన మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులోని శుభం గార్డెన్ లో నిర్వహించతలపెట్టిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభల పోస్టర్ ను ఆయన శుక్రవారం తుర్కయంజాల్ లోని తన నివాసంలో అవిష్కరించారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉంటూ ప్రజలను తమ కలంతో చైతన్య పరచడంలో జర్నలిస్టులది ముఖ్య భూమిక అన్నారు.అనంతరం జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు సిలివేరు యాదగిరి,కార్యదర్శి పల్లాటి జగన్,సీనియర్ జర్నలిస్టులు బోడ మణి కుమార్,వెంకటేష్,క్రాంతి,శ్రీను,వెంకటేష్‌గౌడ్,కుమార్,లింగం,ఉపేందర్,కృష్ణ, మల్లేష్,రవి తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధ్యాయులు బోధనలో సాంకేతిక డిజిటల్ పరికరాలను వినియోగించాలి

-కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్




కోదాడ : సెప్టెంబర్ 12 ( తెలంగాణ పత్రిక )

కోదాడ స్థానిక పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం కాంప్లెక్స్ సమావేశంలో కోదాడ మండల విద్యాధికారి పాల్గొని మాట్లాడుతూ. ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనలో సాంకేతికత డిజిటల్ పరికరాలను వినియోగించుకుని విద్యార్థులకు సులభతరంగా అర్థవంతంగా బోధన చేయాలని కోరారు. అనంతరం భౌతిక శాస్త్రంలో సెప్టెంబర్ నెలలో రిటైర్మెంట్ పొందనున్న సందర్భంగా రాపర్తి రామ నర్సయ్యను వారి వారి శిష్యులు నేటి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రాజమహేంద్ర ఈ కార్యక్రమంలో ఆర్పిలు రాజమహేందర్ , శ్రీనివాస్ రెడ్డి , మధుసూదన్ రెడ్డి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



కల్లూరు, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

కల్లూరు మండల టిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి బి. ఏనుగుల అంజి సోదరుని (అంజని - కుమార్ దంపతుల) ద్వితీయ కుమారుడు దేవాన్ష్ అన్నప్రాసన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఉబ్బన వెంకటరత్నం, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిలంశెట్టి కిరణ్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చారు గుండ్ల కిరణ్ కుమార్, చారుగుండ్ల సందీప్, పిచ్చిరెడ్డి, నాగిరెడ్డి, బొమ్మల వేణు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష నాయకులతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమావేశం

-కోదాడకు ఎక్కువ శాతం యూరియా వచ్చే విధంగా కృషి చేయాలి -

కోదాడ : సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక )



కోదాడ నియోజకవర్గంలో అధిక శాతం రైతులు వరి పంట పండిస్తున్నందున యూరియా ఎక్కువగా సరఫరా అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు అఖిలపక్ష నాయకులు వ్యవసాయ అధికారులను కోరారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో ఫెర్టిలైజర్ డీలర్లతో సమావేశమై యూరియా కొరత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సమావేశమై చర్చించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో కొంతమంది నాయకులు యూరియాను డైవర్ట్ చేసి అక్రమ పద్ధతిలో తరలించుకుపోతున్నారని సూర్యాపేట జిల్లాకు తక్కువగా యూరియా సరఫరా అవుతున్నదని జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని అందరికీ సమానంగా పంపిణీ అయ్యే విధంగా చూడాలని కోరారు. డీలర్లు కూడా లాభా పేక్ష లేకుండా ప్రస్తుత తరుణంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి, ఏవో రజని, అఖిలపక్ష నాయకులు వరప్రసాద్ రెడ్డి, కనగాల నారాయణ, ఓరుగంటి ప్రభాకర్, వెల్లువోలు చిట్టిబాబు, రాధాకృష్ణ డీలర్ల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం లో నూతన గ్రంధాలయ స్థల పరిశీలన

-జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి





మోతె , సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక శుక్రవారం

మండల కేంద్రంలో గ్రంధాలయం నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించిన జిల్లా గ్రంధాలయం చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ కోదాడ శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి నిధుల నుండి 25 లక్షల రూపాయలు మంజూరు చేయించారని అన్నారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ మండల ప్రజల తరపున నిరుద్యోగుల యువతి యువకుల తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమలో మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు , సోషల్ మీడియా జిల్లా చైర్మన్ దోసపాటి చిరంజీవి , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న , గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు బొక్క ఉపేందర్ రెడ్డి , సామ రామ్ రెడ్డి , సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి , సతీష్ బాబు , ఇతబోయిన వెంకన్న , బొడ్డు సోమయ్య , మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, చెక్ డ్యాములు







వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా శుక్రవారం కురిసిన అతి భారీ వర్షానికి వరద నీటితో జలాశయాలు నిండుకుండ లాగా మారి పోయి పొంగిపొర్లుతున్నాయి. మండల పరిధిలోని 26 గ్రామాలలోని చెరువులు, కుంటలు, చెక్ డ్యాములు, మానేరు వాగులు జలకళ సంతరించుకున్నాయి. కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ గేట్లు ఎత్తివేయడంతో మానేరు తీర గ్రామాలైన చల్లూరు, మల్లారెడ్డి పల్లి, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామ మానేరువాగులుఉప్పొంగుతున్నాయి. మల్లారెడ్డిపల్లి, కొండపాక గ్రామ మానేరు చెక్ డ్యాములు వరద నీటితోపరవాళ్ళుతొక్కుతున్నాయి. అంతేకాక గ్రామాలలోని చెరువులు, కుంటలు నిండుకుండ లాగా మారి, మత్తళ్లు పర్వవళ్లు తొక్కుతున్నాయి. కలువల చెరువుకు గండి పడి ఉండడంతో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఎక్కువ రావడంతో, దానికి తోడు ఎస్సారెస్పీ సాగునీరు విడుదల చేయడంతో వరద ప్రవాహం ఉధృతి పెరిగి, దిగున ఉన్నటువంటి వాగులో అడ్డుగా నిర్మించిన కల్వల, వీణవంక, రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి, పోతిరెడ్డిపల్లి చెక్ డ్యాములు నిండుకుండ లాగా మారి, వరద నీరు పరవాళ్ళు తొక్కుతూ, పోతిరెడ్డిపల్లి, విలాసాగర్ గ్రామ శివారులలో మానేరు తీరంలో కలుస్తుంది. ఒకే రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, సాధారణ జన ప్రయాణానికి కొంత అంతరాయం ఏర్పడింది.

## క్రీడాకారులకు అభినందనలు





- విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి.
- ముగిసిన ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు.

హుజురాబాద్ సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న 69వ ఎస్ జి ఎఫ్ పోటీలు మూడు రోజులు ఉత్సాహంగా కొనసాగాయి. శుక్రవారం రోజున ఎస్ జి ఎఫ్ క్లోజింగ్ సెర్మనీ నిర్వహించారు. ఎంఈఓ హేమలత ఆధ్వర్యంలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పట్టణ సీఐ రామకృష్ణగౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం , మానసిక ఉల్లాసం, విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు. వివిధ పాఠశాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్య దయ, సెయింట్ థామస్,లోటస్ పాండ్, జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, బాయ్స్ హై స్కూల్ , జడ్.పి.హెచ్.ఎస్ వావిలాల, సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అండర్ 14 విభాగంలో వాలీబాల్ మొదటి స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కోరపల్లి, రెండో స్థానంలో సెయింట్ థామస్, అండర్ 17 వాలీబాల్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ మొదటి స్థానం, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 14, 17 ఖో ఖో లో మొదటి స్థానంలో సోషల్ వెల్ఫేర్, రెండో స్థానంలో జడ్పీహెచ్ఎస్ కోరపల్లి విద్యార్థులు నిలిచారు, అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో సెయింట్ థామస్, రెండవ స్థానంలో సోషల్ వెల్ఫేర్, అండర్ 17 కబడ్డీ మొదటి స్థానంలో విద్యోదయ, రెండో స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ కొరపల్లి నిలిచాయి.గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్టు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, కోరపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, పిడి శ్రీనివాస్, ప్రేమలత, రేణుక, వివిధ పాఠశాల పీటీలు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ పట్ల కుల వివక్షత నిజమే

-ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నిర్ధారణ అధికారులు

-గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించాలి

వాంకిడి,సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండలంలోని చిన్న బెండార గ్రామంలో అంగన్వాడి టీచర్ గా విధులు నిర్వహిస్తున్న ఇగరపు లక్ష్మి పట్ల గ్రామస్తులు కుల వివక్షతను చూపుతునట్లు తమ పరిశీలనలో తేలిందని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం వాంకిడి మండలంలోని చిన్న బెండర గ్రామాన్ని సందర్శించి ఇక్కడ చోటు చేసుకున్న విషయంపై విచారణ జరిపినట్లు వారు తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు మాట్లాడుతూ... చిన్న బెండర గ్రామం మొత్తం బిసి బారె (మాలి) కులస్తులు నివసిస్తుండగా 5 సంవత్సరాల క్రితం ఇగరపు లక్ష్మి అను దళిత మహిళ ఇక్కడికి అంగన్వాడీ టీచర్ గా బదిలీపై వచ్చిందని, అప్పటినుండి అడపాదడపా కుల వివక్షత ప్రదర్శించి నప్పటికీ అంగన్వాడి టీచర్ లక్ష్మి దానిని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతుంది. కాని ఇటీవల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, గత కొన్ని రోజులుగా అంగన్వాడి కేంద్రంలో వండిన వంటను విద్యార్థులు, గర్భిణీలు, బాలింతలు తినకుండా గ్రామ పటేల్ ఆమెను బహిష్కరిస్తూ వస్తున్నారని, గ్రామంలో కొత్తగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి గుడి కోసం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన మేస్త్రీలు మరియు కూలీలకు అంగన్వాడి గదిలో ఉండడానికి అనుమతించాలని గ్రామస్తులు అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. దీనికి ఆమె ఒప్పుకోకపోవడంతో అంగన్వాడి గది తాళాలు పగలగొట్టి మేస్త్రీలు , కూలీలను గ్రామస్తులు అందులో ఉంచారు. ఈ విషయంపై అంగన్వాడి టీచర్ పై అధికారులకు సమాచారం ఇచ్చి గ్రామస్తుల మాటను కాదనడంతో ఈ కథ మొదలైందని వారు పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచం సాంకేతికంగా ఎంతో ముందుకు సాగుతున్నప్పటికీ గ్రామాలలో ఇప్పటికీ దళితులు కుల వివక్షతను ఎదుర్కొంటున్నారని దీనిని అరికట్టాల్సిన అధికారులు విఫలం అయ్యారని వారన్నారు. గ్రామంలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి ఒక అంగన్వాడీ టీచర్ కె ఇలా కుల వివక్షత ఎదురవు తుందంటే సామాన్య ప్రజల మాట ఇక దేవుడే ఎరుగు అని వారన్నారు. ఈ విషయాన్ని జిల్లా పాలనాధికారి ఎస్పీ ఇతర అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు వారు పేర్కొన్నారు. అదే విధంగా గ్రామంలోని పరిస్థితిని వాంకిడి మండల తహశీల్దార్ కవిత , సీఐ సత్యనారాయణ దృష్టికి తీసుకొని వెళ్ళినట్లు,గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం పై వారితో ముచ్చడిచ్చినట్లు వారు తెలిపారు. అంబేద్కర్ సంఘం, జాతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు అశోక్ మహుల్కర్, బంజారా బేరి యువజన అధ్యక్షులు, అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు గోపాల్ నాయక్ ,ఇగరపు గణేష్, శ్యామ్ రావు దొండుజి దుర్గే, సామాజిక కార్యకర్త ఎమ్మార్పీఎస్ నాయకులు పొన్నాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ప్రణవ్..

- పలు కాలనీలను సందర్శించిన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ.
- వరదలపై జిల్లా అధికారులు,హుజూరాబాద్,జమ్మికుంట కమిషనర్లతో మాట్లాడిన ప్రణవ్.

హుజురాబాద్ సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)





గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి హుజూరాబాద్ పట్టణంలోని పలు కాలనీల్లో వరద చుట్టుముట్టిందని,దానికి తగ్గట్టుగా శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని,త్వరలోనే హుజూరాబాద్ నాలాలపై బ్లూ ప్రింట్ తయారు చేసి పరిష్కారానికి కృషి చేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం ఉదయం నుండే గాంధీ నగర్,బుడగ జంగాల కాలనీ,మామిండ్ల వాడ,గ్యాస్ గోదాం ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆయన పర్యటించారు.ప్రాంతాల్లో పర్యటిస్తున్న క్రమంలో పలువురు వార్డుల్లో నెలకొన్న సమస్యలను దృష్టికి తీసుకురాగా,వాటిని అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని,వరద సమస్యపై శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలను సిద్ధం చేసేలా కలెక్టర్ తో మాట్లాడామని అన్నారు.గురువారం రాత్రి నుండే అధికారులకు సూచనలు చేశామని,ముందస్తు చర్యలో భాగంగా ఓ ఫంక్షన్ హాల్ లో లోతట్టు ప్రాంతాలవారిని తరలించే విధంగా సమాయత్తం చేసేలా అధికారులను,కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ కమిషనర్ సమ్మయ్య,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సర్వీస్ రోడ్డు కోసం ధర్నా చేస్తున్న రైతులకు డాక్టర్ సాబ్ మద్దతు

పెనుబల్లి,సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)





పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం, పాత కారాయి గూడెం వద్ద గల గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతు సోదరులకు రోడ్డు కు ఇరువైపులా సర్వీస్ రోడ్డు అందించాలి అని గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద ధర్నా చేస్తున్న సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అక్కడకు చేరుకొని రైతులకు సర్వీస్ రోడ్డు కోసం రైతుల తరుపున మద్దతు తెలిపారు.అంతే కాకుండా ఆయకట్టు రైతు దారులకు చిన్న బ్రిడ్జ్ లు కట్టటం వలన వ్యవసాయ పనులకు ట్రాక్టర్ లు మరియు వరి కోత సమయంలో కోత మిషన్ లు వెళ్ళటం లేదు అని వారి ఇబ్బందులను రైతు సోదరులు తెలియజేసారు. రైతు సోదరుల పలు సమస్యలు తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అందుబాటులో వున్న గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు ఆర్ ఈ అమరేందర్, టిఎల్ జేపీ తో రైతులు సమస్యలు గురించి మాట్లాడటం జరిగింది. రోడ్డు కు ఇరువైపుల సర్వీస్ రోడ్డు కావాలని రైతులు తెలియజేయగా ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియజేసి రైతు సోదరుల కు న్యాయం జరిగేలా కృషి చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం రైతు సోదరులు, గ్రీన్ ఫీల్డ్ హైవే కు భూములు అందించిన రైతులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మోటివేషనల్ స్పీచ్ క్లాస్సేస్ కు అనూహ్య స్పందన

సత్తుపల్లి, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)






సత్తుపల్లి పట్టణం, రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అన్ని ప్రైవేట్, డిగ్రీ కాలేజీలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలలతో కలిసి 1500 స్టూడెంట్స్ తో నిర్వహించిన మోటివేషనల్ స్పీచ్ క్లాస్సేస్ కు అనూహ్య స్పందన వస్తుంది. విద్యార్థిని, విద్యార్థులకు చదువు, అమ్మ, నాన్న, జీవిత నడవడిక గురించి జరుగుతున్నమోటివేషన్ క్లాస్ లలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు, స్టూడెంట్స్ కు మోటివేషనల్ క్లాస్ ల ద్వారా మంచి చక్కని మార్గం, చెడు అలవాటులకు దూరం గా ఉండాలని, మంచి ప్రవర్తన, చదువు, జీవిత మార్గం గురించి చెప్పించటం ద్వారా ఎమ్మెల్యే మట్టా దంపతులకు విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ మోటివేషన్ క్లాస్ తో మా కుటుంబ కష్టాలు, మా తల్లి తండ్రులు గొప్ప తనం, చదువు ఎంత గొప్పదో అని నేర్చుకున్నాము అని స్వయంగా విద్యార్థిని లు తెలుపుతూ భవిష్యత్ లో ఎంతో మంచిగా చదువుకొని ఉన్నత స్థితిలో ఉంటాము అని పాఠశాల ఉపాధ్యాయులకు మరియు మట్టా దయానంద్ కి తెలిపారు. చదువుకునే ప్రతి బిడ్డ కు కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ఆశా స్వచ్ఛంద సంస్థ తరుపున పూర్తి సహాయ సహకారాలు ఉంటాయి అని డాక్టర్ మట్టా దంపతులు తెలిపారు. సుమారు 1500 మంది స్టూడెంట్స్ కు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ అందజేశారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని పాఠశాల మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర చరిత్ర లో ఎక్కడ లేని విధంగా చిన్నారుల భవిష్యత్ గురించి అలోచించి ఇన్ స్పైర్ అండ్ ఇగ్నైట్ వారి టీమ్ తో కలిసి ఓ మంచి గొప్ప మోటివేషన్ క్లాస్ లు నిర్వహించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లి తండ్రులు మరియు మేధావులు, ప్రజలు నుండి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులకు ప్రశంసలు వెల్లువెత్తాయి. సత్తుపల్లి చరిత్రలో నే 1500 మంది స్టూడెంట్స్ ను కలిపి మోటివేషన్ క్లాస్ లు నిర్వహించిన ఏకైక ఎమ్మెల్యే మన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రఘు, మున్సిపల్ కమీషనర్ నరసింహ,అన్ని ప్రైవేట్ డిగ్రీ కాలేజీ, జూనియర్ కళాశాల, నర్సింగ్ కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్ అండ్ స్టాఫ్ మరియు సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, చల్లగుళ్ల కృష్ణయ్య, మోటివేషన్ క్లాస్ టీమ్ సుధాకర్, రంజిత్ అండ్ టీమ్ పాల్గొన్నారు.

# కోహిర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ భవనంలో త్వరలో కోర్సులు







**-యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు**

**- కలెక్టర్ పి. ప్రావిణ్య**

సంగారెడ్డి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, NITHAM డైరెక్టర్ వెంకటరమణ లు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ , కోహిర్ భవనాన్ని సందర్శించారు. గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తక్షణమే వారం రోజుల్లో శుభ్రపరచి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ– త్రాగునీరు, విద్యుత్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి భవనాన్ని విద్యా, శిక్షణా కేంద్రంగా మార్చాలని సూచించారు. భవనాన్ని వినియోగంలోకి తెచ్చి, స్కిల్ డెవలప్మెంట్ లో , హాస్పిటల్ మేనేజ్మెంట్, హెూటల్ మేనేజ్మెంట్, ప్రోగ్రాంలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పూర్తి కాలం కోర్సులు కాకుండా, సర్టిఫికేషన్ , షార్ట్టర్మ్ కోర్సులు ప్రారంభించడం ద్వారా యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చున్నారు. ఈ భవనంలో హెూటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులు ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులు ,బేకరీ ఐటమ్ తయారీ శిక్షణ అందే విధంగా ప్రోగ్రాంలు ప్రారంభించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు రూపొందించాలని సూచించారు. ఈ సందర్శనలో NITHAM డైరెక్టర్ వెంకటరమణ, ఈ డి ఎస్సి కార్పోరేషన్ రామాచారి , జిల్లా ఉపాదికలనాధికారి అనిల్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ తుల్జా నాయక్ జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

# యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం

**-కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా**

**-కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రైతులకు తీరని నష్టం**

**-కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగల నారాయణ**

కోదాడ : సెప్టెంబర్ 12 ( తెలంగాణ పత్రిక )





రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయం ముందు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారిందని సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి పార్టీ పక్షాన రైతులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. ఈ ధర్నాలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెల్లువోలు చిట్టిబాబు, రామారావు, రాధాకృష్ణ, సత్యనారాయణ, నాగేంద్ర చారి, వరప్రసాద్, లక్ష్మయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో ఇసుక మేటలు పరిశీలన




నార్సింగి సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు వరదలు రావడంతో పంటలు నీట మునిగి పొలాల్లో ఇసుక మేటలు వేశాయి.శుక్రవారం ఎంపీడీవో ఆనంద్ ఆధ్వర్యంలో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జాబ్ కార్డ్ కలిగి వుండి నష్టపోయిన రైతుల వివరాలను నమోదు చేసుకున్నామని అన్నారు.జాబ్ కార్డు కలిగి ఉన్న రైతుల పొలాలలో ఇసుక మేటలు వేస్తే ఉపాధి హామీ పథకం కింద రైతులకు ఎలాంటి ఆర్థిక భారం కలగకుండా తొలగిస్తామని ఎంపీడీఓ తెలిపారు.వ్యవసాయ శాఖ అధికారులు అందించిన వివరాల ప్రకారం 140 మంది రైతులకు చెందిన 67 ఎకరాలలో ఇసుక మేటలు వేసినట్లుగా తెలిసిందని అన్నారు. పొలాలలో ఇసుక మేటలు వేసిన రైతులు ఆందోళన చెందవద్దని,జాబ్ కార్డు కలిగిన రైతుల పొలాల నుంచి ఉపాధి హామీ పథకం కింద ఎకరాకు 600 క్యూబిక్ మీటర్ల మేర కూలీ ఖర్చులను ప్రభుత్వమే భరించి,పది మీటర్ల అవతల తరలిస్తుందని అన్నారు.నేడు మండల పరిధిలోని మూడు గ్రామాల సందర్శన జరిగిందని మిగతా గ్రామాలలో సోమవారం పర్యటించి,నష్టాల పై తుది జాబితా తయారు చేసి పై అధికారులకు పంపుతామని అన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య,ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, టి ఏ స్వామి తదితరాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఏదుల పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలు

ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక ):-



౦ ఏ బ్లాక్ అధ్యక్షులు,ఉప్పరిగూడ పీఏసీఎస్ చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత,శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.అనంతరం యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో పాండురంగారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి,మండల అధ్యక్షులు మస్కు నరసింహ,మాజీ వైస్ ఎంపీపీ కొడవకంటి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ముత్యాల వెంకటరెడ్డి,రాజిరెడ్డి,ముచ్చర్ల సంపత్,మాజీ ఎంపిటిసిలు అరవింద్ నాయక్,లక్ష్మీపతి గౌడ్ నంది వనపర్తి వెంకట్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి ఏడుగురు జిపిఓ ల నియామకం, బాధ్యతల స్వీకరణ

మునగాల – ప్రతినిధి, సెప్టెంబర్ 12, (తెలంగాణ పత్రిక)



మునగాల మండలంలోని రెవెన్యూ గ్రామాల వారిగా నూతనంగా నియామకమైన గ్రామ పాలనఅధికారులు (జిపిఓ) లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు స్థానిక తహసీల్దార్ సరిత తెలిపారు. మండలానికి ఏడుగురు గ్రామ పాలన అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నియామకం కాగా వారికి రెవెన్యూ గ్రామాల వారీగా బాధ్యతలు అప్పగించినట్లు ఆమె తెలిపారు. పి పాపయ్య గణపవరం కొక్కిరేణి, ఎస్ కే బాలసైదా మాధవరం, నేలమర్రి, వి.రవితేజ ఆకుపాముల, పి గోపీనాథ్ బరకత్ గూడెం, బి.జానకి రాములు మునగాల, డిపద్మ తాడువాయి, కలకోవ, ఎస్ఎంపేట, ఎం.అనంతయ్య రేపాల గ్రామ పాలనఅధికారులుగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ లు రామారావు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సీనియర్ నాయకుడు దోమడుగు రమేష్ మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేసిన ఎంపీ రఘునందన్ రావు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక



జిన్నారం మండలానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు దోమడుగు రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసి, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఎల్లప్పుడూ తమ అండగా ఉంటామని తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## బ్రహ్మోత్సవాలకు వెలిచాలను ఆహ్వానించిన ఆలయ కమిటీ



కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12:

ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు కరీంనగర్లోని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో జరగనున్న శ్రీశ్రీశ్రీ మద్విరాట్ విశ్వకర్మ భగవానుడి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని మాజీ కార్పొరేటర్ మాచర్ల రజిత ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావును ఆహ్వానించారు. తీగలగుట్టపల్లిలోని రాజేందర్ రావు స్వగృహంలో ఆయనను కలిసి ఈ మేరకు ఆహ్వాన పత్రికను వారు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు విశ్వకర్మ భగవానుడి బ్రహ్మోత్సవాలకు తప్పకుండా హాజరవుతానని వివరించారు. బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాజేందర్ రావు ధర్మకర్తలకు మండలి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాచర్ల రజిత ప్రసాద్ గౌడ్, స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట జగన్, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ముత్తోజు రామ్ కుమార్, ధర్మకర్తలు వేగ్గలం రామకృష్ణ, ఎదులాపురం మహేష్, గోకులకొండ నరసింహచారి, వంగల నవీన్, రాగిటి కవిత, గోకులకొండ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తిగా పరిష్కరించాలి




జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్12(తెలంగాణ పత్రిక)

ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చే అర్జీలను రెవెన్యూ అధికారులు సిబ్బంది పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ పి. చంద్రయ్య ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జన్నారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను ఆయన పరిశీలించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ధరణి కి వచ్చే సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తిగా పరిష్కరించాలన్నారు. అలాగే భూ సమస్యలు,ఇతర సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం



ఇల్లంతకుంట సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక

మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించాలిని ఇల్లంతకుంట మండల పెద్ద లింగాపూర్ , అనంతారం, వల్లంపట్ల, కందికట్కూర్ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల, పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు తెలుపాలి మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నేరుగా 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై బి ప్రమీల, ఏస్సై ఎం వీరయ్య, పీసి శ్రీనివాస్, శ్రీలత, ప్రియాంక పాల్గొన్నారు

# పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

-మోకాళ్ల రమేష్, కోలా లక్ష్మీనారాయణ పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు -

కోదాడ : సెప్టెంబర్ 12 ( తెలంగాణ పత్రిక )

దేశ రాష్ట్ర రాజకీయాల్లో యువకుల పాత్ర ప్రధానంగా ఉంటేనే సమాజ నిర్మాణంలో మార్పుల సంభవిస్తాయని ఆ దిశగా యువకులు రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో నిర్వహిస్తున్నట్లు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక లాల్ బంగ్లాలో రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోకాళ్ళ రమేష్, కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో అత్యధికంగా ఉన్నటువంటి యువకులను



పాలకవర్గాలు వారు అధికారంలోకి రావడం కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్నారు తప్ప రాజకీయంగా యువకులను చైతన్యవంతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. యువకులు రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులైనప్పుడు మాత్రమే సమాజంలో మార్పులు, అభివృద్ధి ముందుకు సాగుతుందని ఆ దిశగా యువకులు రాజకీయంగా చైతన్యవంతులు అవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కులం, మతం, హింస, అశాంతి లాంటి కుళ్ళిన సమాజంలో ప్రగతిశీల యువకులు అత్యంత చైతన్యంతో యువజన పోరాటాలు నిర్మించి నూతన సమాజ నిర్మాణంలో ముందు వరుసలో ఉండాలనేది ప్రగతిశీల యువజన సంఘం భావిస్తుందని ఆదిశగా ఈనెల 25, 26 న కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ప్రగతిశీల భావాలు కలిగిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్, కోశాధికారి బండి రవి, నాయకులు సురేష్, మధు, మహేష్, రాములు, సైదులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన ఎస్.జి.ఎఫ్. మండలస్థాయి క్రీడలు







- విద్యార్థులను ప్రోత్సహించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా క్రీడాకారులే

కొడిమ్యాల, సెప్టెంబర్ 12: తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) మండల స్థాయి అండర్-14, అండర్-17 బాలురు, బాలికల కబడ్డీ, ఖో-ఖో మరియు వాలీబాల్ సెలెక్షన్లు మరియు టోర్నమెంట్ శుక్రవారం ఉదయం 11:30 గంటలకు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, “భవిష్యత్తులో ఒలింపిక్ స్థాయిలో పోటీపడేలా విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను పెంచుకోవాలి. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా క్రీడాకారులే, క్రీడల ప్రోత్సాహకులుగా నిలుస్తున్నారు,” అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన క్రీడా విధానాన్ని ఆయన ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఐత శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, ప్రారంభంగా ఎమ్మెల్యే ఒలింపిక్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండల స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య పథకాన్ని విడుదల చేశారు. విద్యార్థులు నిర్వహించిన గౌరవ మార్చ్పాస్ట్ను స్వీకరించిన ఎమ్మెల్యే, “భవిష్యత్లో ప్రతి క్రీడా కార్యక్రమానికి పూర్తిస్థాయిలో సహకరిస్తాం,” అని హామీ ఇచ్చారు.మండల కన్వీనర్ బూట్ల రాజమల్లయ్య ఈ సందర్భంగా క్రీడా నివేదికను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆచి విజయేంద్ర, శ్రీనివాసరాజు, ప్యాక్స్ చైర్మన్ మేనేని నర్సింగరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్,వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కొడిమ్యాల ఎంపిడీఓ స్వరూప, సీఐ నీలం రవి, తహసీల్దార్ కిరణ్,కుమార్ ఎస్ఐ సౌదం సందీప్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణు, లెక్చరర్లు జైపాల్. తిరుపతి. ఫిజికల్ డైరెక్టర్లు లక్ష్మీ, రామ్ నాయక్, బీరయ్య, శివకృష్ణ, అనూప్ రెడ్డి, గంగాజల్, హబీబ్ అహ్మద్, నాగరాజు, అఖిల, సంపత్ కుమార్, హమీదుల్లా ఖాన్, భాస్కర్ మరియు సీనియర్ క్రీడాకారుడు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లిలో కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యల వివరాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు

సంగారెడ్డి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

మునిపల్లి మండలం ,లింగంపల్లి లోని తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ గురుకుల పాఠశాల,కళాశాల లో పాత డార్మిటరీ బ్లాక్ కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ కలిసి శుక్రవారం పాఠశాలను సందర్శించారు. కూలిన భవన ప్రాంగణంలో కొనసాగుతున్న చర్యల వివరాలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎస్డిఆర్ఎఫ్ బృందం చేపట్టిన సహాయక కార్యక్రమాలపై సమీక్ష జరిపి, శిధిలాలను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ఎలాంటి ప్రమాదం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన





సూచనలు ఇచ్చారు .గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవనం నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ (EE EWIDCO) అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భద్రత కోసం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు .విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్, గురుకుల పాఠశాల ప్రిన్ పాల్ లకు ఆదేశించారు . విద్యార్థుల తాత్కాలిక వసతికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అందుబాటులో ఉన్న తరగతి గదులు , హాస్టల్ గదుల్లో వసతి ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్సి కార్పోరేషన్ రామాచారి , జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు , గురుకుల పాఠశాల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు






-మణుగూరు పట్టణంలో భారీగా ర్యాలీ నిర్వహించిన వందలాది మంది ముస్లింలు.

మణుగూరు సెప్టెంబర్ 12, తెలంగాణ పత్రిక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం శేషగిరి నగర్ లోని జామా మజీద్ సదర్ కమిటీ ఆధ్వర్యంలో మహమ్మద్ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం ) జన్మదినం పురస్కరించుకొని ఈద్-ఏ-మిలాద్, మిలాద్ ఉన్ నబి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు పట్టణంలో ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీ సురక్ష బస్టాండ్ నుండి పూల మార్కెట్, సినిమా హాల్ సెంటర్ మీదుగా అంబేద్కర్ సెంటర్ , జామా మసీదు వరకు నారే తక్బీర్ అల్లాహు అక్బర్, నారే రిసాలత్ యా రసూల్ అల్లా అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జామా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ర్యాలీలో మోయునుద్దిన్, ఇస్మాయిల్, జావిద్, ఖాసిం, ముస్లిం పెద్దలు ముస్తఫా, సిరాజ్, నూరుద్దీన్, అబ్దుల్లా, రహీం పాషా,చందా హుస్సేన్ వాహేద్, షారుఫ్, ఖమారే ఆలం తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాల అబివృద్ధి కై కృషి చేస్తా

**-పాఠశాల ను సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో ప్రభుత్వ హై స్కూల్ అధికారులతో సందర్శించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి.గాంధీ నగర్ ప్రభుత్వ హై స్కూల్ మొదట 20 లక్షలు తదుపరి 20 లక్షలు మొత్తం 40 లక్షలు రూపాయలు నిధులు మంజూరు ఇచ్చానని తెలిపారు.మరో రెండు రూములకు కూడా కూడా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు. మరుగుదొడ్లకు మరో 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక స్తోమత ఉన్నవారు ప్రైవేట్ స్కూల్స్ కి వెళ్తున్నారు.ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలంటే ఆంగ్ల మాధ్యమంలోకి మార్చాలి అందుకోసమే అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా సక్సెస్ స్కూల్స్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమ బోధనను ప్రారంభించడం జరిగింది.గాంధీనగర్ దళితులు బలహీన వర్గాలు ఉండే ప్రాంతం ఇక్కడ ముందుగా ప్రైమరీ స్కూల్ కలిసి ఉండే దీని అప్ గ్రేడ్ చేసి ప్రైమరీ స్కూల్ కు



కావలసిన స్థలాన్ని వెనకాల అందరూ చందాలు వేసుకొని స్థల సేకరణ చేశారు. ముస్లిం అల్ప సంఖ్యాక వర్గాలు ఎక్కువగా ఉండే ప్రాంతం అమీనాబాద్ లో ప్రైమరీ స్కూల్ ప్రారంభం చేశాం.జగిత్యాల పట్టణం ఒక ప్రత్యేకత తెలంగాణ రాష్ట్రంలోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కూడా పట్టణాలలో ప్రభుత్వ పాఠశాలలు అన్ని సొంత భవనాలలో నియమించుకోవడం అరుదు. జగిత్యాల పట్టణంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వాటికి కావాల్సిన స్థలాలను సేకరించి కొనుగోలు చేసి సొంత భవనాలలో నెలకొల్పుకున్నాం.మౌలిక సదుపాయాలు ప్రధానం బోధకులు కూడా మీకు కావాల్సిన సదుపాయాలు మంచి విద్య బోధన అందింపజేస్తారు.టీచింగ్ స్టాఫ్ ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా అప్పుడు ఒక 8 స్కూల్స్ ప్రారంభం చేశాం.విద్య అనేది ప్రధానం గాంధీనగర్ సంబంధించి ముందస్తుగా 20 లక్షలు మంజూరు పొందాము.20 లక్షల తోని నిర్మాణం చేస్తే రెండు గదులు అవుతాయి అంతకుమించి కావు అంటే నేను స్కూల్ విజిట్ చేసి మీ అందరి సలహాలు సూచనలు తీసుకొని పురాతన శిథిలాస్థితిలో ఉన్న భవనాన్ని తొలగించి ఆ స్థలంలో నిర్మాణం చేస్తే బాగుంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అనుమతి తీసుకొని ఆ భవనాన్ని తొలగించి 20 లక్షలు సరిపోవు అని ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకుపోయి మరో 20 లక్షలు మంజూరు పొందాం ఇప్పుడు 40 లక్షలు గాంధీనగర్ స్కూల్ కి వచ్చాయి.40 లక్షల తోని నాలుగు రూములు నిర్మాణం చేసుకోవచ్చు సాధ్యమైన తొందరలో 26 జనవరి వరకు పూర్తి చేసుకుని ముందు వెళ్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య , సరిత రమేష్ రావు , నక్క జీవన్ ,కార్మిక శాఖ విభాగం జిల్లా అధ్యక్షులు బొల్లి శేఖర్ , కాంగ్రెస్ నాయకులు గిరిధర్,అనిల్ మధు,మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి

**-సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

ముస్తాబాద్ సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గ్రామంలో నిర్వహించిన పశువుల పంపిణీ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.పాడి పశువులను సద్వినియోగం చేసుకొని పేద కుటుంబాలు ఆర్థికంగా వృద్ధి చెందాలని కేకే మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు.నామాపూర్ గ్రామంలోని 15 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున మొత్తం 30 పాడి పశువులను పశువైద్యాధికారులతో కలిసి కేకే మహేందర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని,ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని,వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని,2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కేకే మహేందర్ రెడ్డి సూచించారు.పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగులో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారినిని ఆదేశించారు.నేడు 15 మంది లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున 30 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి



కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు.హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు.సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కేకే మహేందర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు.పశువుల ద్వారా రోజుకు 2000 రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని అన్నారు.హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కేకే మహేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు.వర్షాకాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని,వీటిని వినియోగించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.బర్రెలకు ఆరోగ్యపరంగా,బీమా,వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం అండగా



ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని సూచించారు.పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని,లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని,లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు,ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి,ముస్తాబాద్ ఎంపీడీవో లచ్చాలు,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.రవీందర్ రెడ్డి,ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న,మండల పశు వైద్యాధికారి నిఖిల,ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు,గ్రామ ప్రజలు సంబంధిత అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ కానుకగా ముస్తాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత సైకిళ్ల పంపిణీ



**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి చేతుల మీదుగా పంపిణీ**

ముస్తాబాద్ సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక)

సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు.అందులో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు 85 సైకిళ్ళ ను బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పంపిణి చేశారు.ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే.తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక,ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది.దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూల్లోనే ఉండాల్సి వస్తుంది.దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజి



రెడ్డి,ఎస్ఐ గణేష్,మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు గోపి,మహేశ్వరి, బిజెపి సీనియర్ నాయకులు మీసా శంకర్,మండల కార్యవర్గ సభ్యులు గుండవేణి తిరుపతి,బెదుర ప్రశాంత్,నిమ్మల కనకయ్య,జిల్లెళ్ళ మల్లేష్,నర్ర ప్రశాంత్ రెడ్డి,వంతడుపుల సుధాకర్,సందేవేని రాజు, పప్పుల శ్రీకాంత్, కోలా కృష్ణ,చిగురు వెంకన్న, రమేష్,మహేందర్,మహిళా నాయకురాలు పద్మ మరియు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ పరవళ్ళు తొక్కుతున్న నర్మాల ఎగువ మానేరు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని ఎగువ మానేరు గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మళ్లీ పరవళ్ళు తొక్కుతున్నది మునుపెన్నడు లేనివిధంగా ఎగువ మానేరు ఈ ఏడాది ఎక్కువ మోతాదులో పరవళ్ళు తొక్కడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ రెండు పంటలకు సరిపడా నీళ్లు పుష్కలంగా ఉండబోతున్నాయని సంతోషం వ్యక్తం చేస్తున్నారు



# ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన పర్శ హన్మాండ్లు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కుక్కునూరీ నర్సవ్వ తో పాటు జోగు రాములు ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను శుక్రవారం రోజున బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు చనిపోయిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు పర్శ హన్మాండ్లు వెంట నాయకులు ఎలుక రాజు, డైరెక్టర్ అజీమ్, బట్టు ప్రవీణ్, జోగు రాజయ్య, నరసయ్య, రాజు ,నారాయణ, రాజనర్సు ,నరసింహులు సంతోష్ తదితరులు ఉన్నారు.

## 25 kv ట్రాన్సఫార్మర్ మంజూరు చేసిన యం యల్ ఏ

**-కీసర సంతోష్ రెడ్డి-**



మోతె , సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక

మండలం కేంద్రంలో కరెంటు సమస్యతో బాధపడుతున్న గ్రామ ప్రజల సమస్యను గుర్తించిన స్థానిక శాసన సభ్యులు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో 3,50,000 మూడు లక్షల యాభై వేల రూపాయల నిధులను కేటాయించిన 25kv ట్రాన్స్ఫార్మర్ కు కావాల్సిన దిమ్మె పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు , అనంతరం మాట్లాడుతూ సమస్యను పరిష్కరించిన యం యల్ ఏ ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి గ్రామ ప్రజల తరుపున తరుపున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఇదయ్య గౌడ్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న , సామ రామ్ రెడ్డి , బొక్క ఉపేందర్ రెడ్డి , గడ్డం రామ్ రెడ్డి , బొడ్డు నర్సయ్య , కారింగుల కనకయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నుండి ఇసుక అక్రమ రవాణా

తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 12

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని సాలూరు మండలంలోనీ మందరన గ్రామం వద్ద మంజీర నుండి ఇసుకను తరలిస్తున్న 4. ఇసుక ట్రాక్టర్లను రెండు ట్రాలీ ఆటోలను సా లూర మండల ఎమ్మార్వో శశిభూషణ్ నేతృత్వంలో నిర్వహించిన తనిఖీల్లో భాగంగా వాహనాలను స్వాధీనం చేసుకున్నారు పట్టుబడిన వాహనాలను బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎమ్మార్వో శశి భూషణ్ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని సా లూరు మండల తహసిల్దార్ స్పష్టం చేశారు



# నామాపూర్ మోడల్ స్కూల్లో డిజిటల్ క్లాసులు ప్రారంభించిన కేకే



ముస్తాబాద్ సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్లో సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి శుక్రవారం రోజున డిజిటల్ క్లాసులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## బాల కార్మికులను నిర్మూలించేదెవరు.




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):

బడి ఈడు పిల్లలు బడి కెళ్ళి చదువుకోవాల్సిన వారు... బాల కార్మికులుగా వివిధ పనుల్లో చేరారు. సదరు యాజమాన్యాలకు బాల కార్మికులను చేర్చుకోవద్దని తెలిసి కూడా చేర్చుకుని... వారి చేత దర్జాగా పనులు చేయించుకుంటున్నారంటే... అధికారుల కలుసన్నాల్లో జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. బాల కార్మికులను గుర్తించే అధికారులు లేరా...? వారిని బడిలో చేర్పించే బాధ్యత అధికారులది కాదా..? అరికట్టే అధికారులు ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాల కార్మికుల నిర్మూలన చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యాచరణలను రూపొందించినప్పటికీ... ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు కేవలం ప్రకటనలు గాని మిగిలిపోతున్నాయని... అధికారులు పనితీరు మారడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో బాల కార్మికులు పెరిగిపోయారు. వివిధ రకాల వ్యాపార సముదాయాల వద్ద బాల కార్మికులు దర్శనమిస్తున్నారు. వారితో మాట్లాడే ప్రయత్నం చేస్తుండగా ముఖం చాటేసుకొని వెళ్ళిపోతున్నారు. కొందరు యజమానులైతే తమ పిల్లోడే అని చెప్పుకుంటూ... ఇప్పుడే వచ్చాడని మా దగ్గర పనిచేసే వాళ్లు కాదంటూ బుకాయిస్తూ ఉన్నారు. ఎట్టకేలకు బాల కార్మికులను నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తున్నారని చెప్పాలి. జిల్లాలో విద్య వైద్య రంగాలపై దృష్టి సారించి మంచి సేవలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ బాల కార్మికుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రత్యేక దృష్టి సారించి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## వేములవాడ రాజన్న దర్శించుకున్న సినిమా నటుడు చిన్న



వేములవాడ, సెప్టెంబర్, 12, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సినిమా నటుడు చిన్న స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, ప్రసాదాన్ని అందజేశారు.

## ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన ఎంపీడీవో




తంగళ్ళపల్లి సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక)

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని,అలాగే జిల్లెల్ల ప్రభుత్వ పాఠశాలను,నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీనీ,వంట గదిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్ ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ అసరి బలరాజ్ యాదవ్,కందుకూరి మనోజ్ కుమార్ గౌడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు,కరోబర్ కిషన్,ఫీల్డ్ అసిస్టెంట్ బానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## శిదిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను,కళాశాలలను పునః నిర్మించాలి

-కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ వినతి అందజేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు

-సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలను కేటాయించాలి.

-విద్యారంగానికి నిధులు కేటాయించాలి .

-ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ .

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12:

అఖిల భారత విద్యార్థి సమైక్య కరీంనగర్ జిల్లా సమితి అధ్వర్యంలో శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను పునః నిర్మించాలని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ వినతి పత్రం అందించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి



మచ్చ రమేష్ ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను , కళాశాలలను ,సంక్షేమ హాస్టల్స్ ను పునః నిర్మించాలని, అద్దె భవనాలలో ఉంటున్న సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ విద్యారంగానికి నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ కి అందజేయడం జరిగిందని అన్నారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా స్పందించి విద్యా రంగ సమస్యలను యుద్ధ ప్రాతిపాదికన పరిష్కారిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ ఏఐఎస్ఎఫ్ నాయకులు మచ్చ పవన్ పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు తప్పనిసరి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కోనరావుపేట మండలంలో యూరియా పంపిణీ కేంద్రాల పరిశీలన

కోనరావుపేట సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక)

యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డ్ తీసుకురావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.కోనరావుపేట మండలంలోని నిజామాబాద్,సుద్దాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా,కలెక్టర్ పరిశీలించారు.మండలానికి మొత్తం ఎన్ని బస్తాల యూరియా వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి



అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకోగా,మొత్తం 1500 బస్తాలు వచ్చిందని కలెక్టర్ దృష్టికి డీఏఓ తీసుకువెళ్ళారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల



సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు.అవసరం ఉన్న మేరకే తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం,మండల వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

## దిగుమతులు లేకనే యూరియా కొరత

-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12:

చైనా దేశం నుంచి యూరియా దిగుమతులు లేకపోవడం కారణంగా యూరియా కొరత ఏర్పడిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం బెజ్జంకి మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలానికి చెందిన 38 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు 11,70,500 రూపాయల విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ చైనా నుంచి దిగుమతులు లేకనే యూరియా సమస్య తలెత్తిందన్నారు. యూరియా కొరత తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే పరిమితం కాలేదని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ యూరియా సమస్య ఉందని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ రాష్ట్ర



ప్రభుత్వం యూరియా సమస్యను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు. యూరియా సమస్య విషయంలో రైతులు అపోహలకు గురికావద్దని ఆయన కోరారు. బీఆర్ఎస్ హయాంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల కోసం ఎదురు చూడాల్సి వచ్చేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెక్కుల పంపిణీని వేగవంతం చేసిందన్నారు.మానకొండూర్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 19 విడుతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీడీవో ప్రవీణ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పరామర్శలు బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం పరామర్శించారు. బెజ్జంకి మండలం గుండారంలో చెందిన ఎలకంటి మల్లారెడ్డి, గన్నేరువరం మండలం ఖాసింపేట గ్రామంల బద్దం తిరుపతి రెడ్డి , గన్నేరువరం లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొడ్డు సునీల్ తండ్రి బొడ్డు చంద్రమోహన్ (రిటైర్డ్ ఎం.ఈ.వో) బుర్ర పద్మ మరణించగా, వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోంది

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-వేములవాడ పట్టణం బొజ్జపల్లి లో బతుకమ్మ తెప్ప నిర్మాణనికి భూమి పూజ చేసిన విప్

వేములవాడ, సెప్టెంబర్, 12, తెలంగాణ పత్రిక.

ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం వేములవాడ పట్టణంలో 5 వార్డు మహాలక్ష్మి విధి,నాంపల్లి, బొజ్జపల్లి లో పలు కుల సంఘ,మహిళ సంఘా భవనాల నిర్మాణనికి స్పెషల్ డేవలెప్మెంట్ ఫండ్స్ నుండి మంజూరు కాబడిన ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు..బొజ్జపల్లి లో మహిళ సంఘ భవనం, బతుకమ్మ తెప్ప, పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రహరీ గోడ నిర్మాణనికి భూమి పూజ నిర్వహించారు..వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతూ ముందుకు పోతున్నాం అన్నారు.. ప్రజా ప్రభుత్వంలో ప్రజలను అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తూ ముందుకు పోతున్నామన్నారు. ధనిక రాష్ట్రం తెలంగాణను గత పాలకులు అప్పుల కుప్పగా మార్చి ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని ప్రభుత్వ విప్ ధ్వజమెత్తారు. ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ గత పాలకుల హయంలో ప్రారంభించిన పథకాలను కొనసాగిస్తూనే, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు.ఆరోగ్య శ్రీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కొనసాగిస్తూ అదనంగా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, 25 లక్షల రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40% డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు. ప్రాంతీయ



సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగలిప్రాంతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..బొజ్జపల్లి బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు.. ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్ప నిర్మాణం ముఖ్యమైన భాగంగా మారనుందని పేర్కొన్నారు.. స్థానిక ప్రజల,మహిళలల ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకొని బతుకమ్మ తెప్ప నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# చేనేత వస్త్రాలపై జిఎస్టి ఎత్తివేయాలి

**– జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 12

జగిత్యాల పట్టణంలో జడ్పీ తొలి జడ్పీ చైర్పర్సన్ నివాసంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ జీఎస్టీలో విప్లవత్మకమైన మార్పులు తెచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొత్త పనులతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తు, ధనవంతులకు దోచిపెడుతున్నారని అన్నారు. దేశంలో వ్యవసాయం తర్వాత ఎక్కువమంది జీవనాధారంగా ఉన్న చేనేత దుస్తుల, టెక్స్ టైల్ రంగంపై 12శాతం నుంచి 18శాతం జివస్టి వేయడం దారుణమని అన్నారు.చేనేత పై జివస్టి ఎత్తివేయాలని గత నెలలలోనే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్



కేటీఆర్ కేంద్రానికి లేఖ రాసారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ నేతృత్వంలో ఎనలేని ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు.చేనేత మిత్ర పథకంతో ముడి సరుకులకు 50 సబ్సిడీ ఇవ్వడంతో వేలాది మంది కార్మికుల కుటుంబాలకు భీమాలతో ధీమా ఇచ్చిందని అన్నారు.చేనేత వస్త్రాలపై 18 శాతం జీఎస్టీ వీధించి మేకిన్ ఇండియాకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడిచిందని అన్నారు. చేనేత పై జివస్టి పెంపు ఆ రంగం పై ఆధారపడిన కార్మికుల జీవనోపాధికి దూరం చేయడం మే కాకుండా వారసత్వంగా వస్తున్న మన సంస్కృతిని మసకబార్చడమే అని అన్నారు. ఇప్పటికైనా కేంద్రం చేనేత పై జివస్టి వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ బి ఆర్ ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు చింతల గంగాధర్ అనురాధ ప్రణయ్ మనోజ్ తదితరులు ఉన్నారు.

# గ్రామీణులకు అందుబాటులో సర్కార్ వైద్యం

**– పర్లపల్లిలో పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12:

గ్రామీణ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తేవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నెలకొల్పుతోందన్నారు. ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలతో పాటు ఆరోగ్య ఉపకేంద్రాల్లోనూ పూర్తి స్థాయిలో మందులు, వైద్య పరికరాలను అందుబాటులో




ఉంచుతున్నామని ఆయన చెప్పారు. ఫలితంగా ప్రజలు ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించకుండా సర్కారు దవాఖానాల్లో వైద్య సేవలను పొందాలని ఆయన కోరారు. కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులకు మానకొండూర్ ఎమ్మెల్యే



డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**– వేల్పుల భారతమ్మకు ప్రమాద బీమా చెక్కు అందించిన**

**– పోస్టల్ శాఖ సూపర్ ఇన్ టెండెంట్ ఎస్ వీరభద్ర స్వామి.**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తపాల శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ శాఖ సూపర్ ఇన్ టెండెంట్ ఎస్ వీరభద్ర స్వామి అన్నారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డి గూడెం గ్రామంలో పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖలో ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకుంటే నార్మల్గా యాక్సిడెంట్ కు కొన్ని పద్ధతుల ద్వారా కొంత అమౌంట్ పూర్తిగా డెత్



అయితే పూర్తి ఇన్సూరెన్స్ ఇచ్చే విధానాన్ని అతి తక్కువ ప్రీమియంతో ఇందులో పోస్టల్ శాఖలో ఏర్పాటు చేశారు తిప్పారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వేల్పుల భద్రమ్మ పోస్ట్ ఆఫీస్ లో ఇన్సూరెన్స్ ప్రీమియం చేయగా తనకు పూర్తిగా 1,8,000 ప్రీమియంను ఈరోజు చెక్కు అందించడం జరిగింది ఇదేవిధంగా పోస్టల్ శాఖలో వివిధ రకాల పాలసీలను ప్రవేశపెట్టింది ఐపీఎల్, ఐపీఈఎల్ , సుకన్య సమృద్ధి



యోజన, పోస్ట్ ఆఫీస్ సేవల ప్రయోజనాలను ఆయన ప్రజలకు వివరించారు.అనంతరం గ్రామానికి చెందిన వేల్పుల భారతమ్మకి, మరికొంత మంది పోస్టల్ పాలసీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వేల్పుల వీరన్న, పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ కాళీ మహేశ్వరి, ఖమ్మం పోస్టల్ శాఖ మేనేజర్ రాజేష్, బిపిఎంలు వెంకయ్య ,పాండు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రైతన్నలకు యూరియా అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం

**– బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్**

కోదాడ : సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అవసరమైన యూరియా ను సకాలంలో అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అతి ఘోరంగా విఫలమైందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ విమర్శించారు. ఎన్నో వ్యయ ప్రయాసలను తట్టుకొని రైతాంగం సాగు చేస్తున్న పంటలకు తక్షణావసరమైన యూరియాను అందించ లేక ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆరోపించారు. ప్రతి



రోజూ సొసైటీల ముందు రేయింబవళ్ళు నిద్రాహారాలు మాని క్యూలు కట్టి మహిళా రైతులు సైతం పడుతున్న అవస్థలను చూస్తూ కూడా అమాత్యులు, అధికారులు స్పందించక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేసారు. సాగుకు అదను దాటుతున్నా రైతులకు యూరియాను అందజేయలేక పోవడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి ఇద్దరూ తరచూ తాము రైతు బిడ్డలమని రాగాలు తీస్తుంటారని, అందుకైనా తక్షణమే రైతాంగానికి అవసరమైన యూరియాని అందించడం పై దృష్టి సారించాలని డిమాండ్ చేసారు.

# సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలి

**– అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన సేవలు అందించాలి**

**– తంగళ్ళపల్లి పీ.హెచ్.సీ ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 12(తెలంగాణ పత్రిక)

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు రిజిస్టర్, అన్ని వార్డులు, మందుల గదిలో పరిశీలించారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం



ఆసుపత్రికి వచ్చిన రోగులతో వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు.



సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న నేపథ్యంలో ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల కు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవల పై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

## రైతుల కష్టాలను బయటపెట్టడమే నేరమా? మాజీ ఎంపీ నామ

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రైతుల కష్టాలను బయటపెట్టడమే నేరమా? యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలను బయటపెట్టినందుకు ఖమ్మం జిల్లా టీ–న్యూస్ జర్నలిస్టు సాంబశివరావుపై పెట్టిన కేసులను ఖండిస్తున్నానని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతుల యూరియా కోసం పడుతున్న సమస్యలను ప్రస్తావించినందుకు జర్నలిస్టును వేధించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. మీడియా స్వేచ్ఛను అణచివేయడం సరికాదని, రైతుల సమస్యను పరిష్కారించేందుకు చర్యలు తీసుకోవాలి కానీ జర్నలిస్టుల పైన కేసులు పెట్టడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే జర్నలిస్టు సాంబశివరావు పై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని నామ డిమాండ్ చేశారు.

## సంగారెడ్డి జిల్లా మంజీరా నీటి సరఫరకు 2500 కోట్లతో ప్రతిపాదనలు




సంగారెడ్డి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి పట్టణంలోని మున్సిపాలిటీలో మాజీ రనీటి సరఫరాను మెరుగు పరచడానికి 200 కోట్ల రూపాయలతో ప్రతిపాదన రూపొందించాలని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో ఆయన ఈ సూచనలు చేశారు ఇంటెక్ వెల్ తో పాటు మంజీరా పైప్లైన్ కూడా ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు రెండు గంటల పాటు నీటిని సరఫరా జరిగేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. మంజీరా నీరు కొన్ని వీధులలో రాకపోవడంతో ఇబ్బందికరంగా మారిందని అలాంటప్పుడు మున్సిపాలిటీలో నీటి సరఫరాను మెరుగుపరిచేందుకు ఈ ప్రతిపాదనలు చేసినట్లు ఆయన తెలిపారు. డైలీ మంజీరా వాటర్ వచ్చే విధంగా సంగారెడ్డి పట్టణంలో చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## గొండ్రియాల సొసైటీ చైర్మన్గా బుర్ర నర్సింహారెడ్డి ఎన్నిక



అనంతగిరి : సెప్టెంబర్ 12 ( తెలంగాణ పత్రిక )

అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన బుర్ర నరసింహా రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన చేత సీఈఓ రమేష్ సంతకాలు తీసుకున్నారు. గొండ్రియాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ను తొలగిస్తూ నూతన చైర్మన్ గా బుర్ర నరసింహా రెడ్డినీ నియమిస్తూ జిల్లా సొసైటీ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు.చైర్మన్ గా ఎంపికైన బుర్ర నరసింహారెడ్డి కి కష్టపడి పనిచేసిన వ్యక్తిగా మండలంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ తనదైన శైలిలో చురుకైన పాత్ర వహించారు.రెండు పర్యాయాలు సొసైటీ చైర్మన్ గా వ్యవహరిస్తూ 25 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో సొసైటీ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన వ్యక్తిని చైర్మన్ గా తీసుకోవడం పట్ల డైరెక్టర్లతోపాటు పలువురు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ బుర్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గొండ్రియాల సొసైటీ చైర్మన్ గా మూడోసారి అవకాశాన్ని కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధికారులు నాపై ఉంచిన నమ్మకాన్ని సద్వినియోగం చేసుకుంటూ సొసైటీ అభ్యున్నతకు కృషి చేస్తానని అన్నారు.రైతుల పట్ల సత్ప్రవర్తనతో సొసైటీని ముందుకు తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు వడకొప్పుల పూర్ణయ్య,నెల్లూరి వెంకటప్పయ్య, ఏలూరు నాగయ్య,నెల్లూరి నరసింహారావు, చుంచు లక్ష్మి, మాగి యాకోబు,బట్టా కొండల్ రావు,బానోతు రాము,పాలపాటి యేసోబు,సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఆర్టీఏ



కొడిమ్యాల, సెప్టెంబర్ 12: తెలంగాణ పత్రిక.

కరీంనగర్ ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులకు రోడ్డుపై భద్రత మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రోడ్డు రవాణా శాఖ (ఆర్టీఏ) ఆధ్వర్యంలో తిమ్మాపూర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీఏ ఇన్‌స్ట్రక్టర్ జయ గౌడ్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కార్లు నడిపేవారు సీటు బెల్టు వేసుకోవడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన తర్వాతే వాహనాలను నడిపించాలని, లైసెన్స్‌ను ఆర్టీఓ కార్యాలయం నుండి తప్పక పొందాలని సూచించారు. వయస్సు పరిమితి లేనివారు వాహనాలు నడిపితే కఠినమైన శిక్షలు, నగదు జరిమానాలు విధించబడతాయని తెలిపారు. అలాగే వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడకూడదని, రోడ్డు భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఉపాధ్యాయులు జక్కు కృష్ణమూర్తి గౌడ్, వాణి, వంగ ప్రకాశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకి సన్మాన కార్యక్రమం

సంగారెడ్డి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ వార్డు అందుకున్న సందర్భంగా, ఆయన పూర్వ విద్యార్థులు శుక్రవారం ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ, తనను చిన్ననాటి మిత్రులు సన్మానించడం ఆనందంగా ఉందని తెలిపారు. మరియు తమ బోధిస్తున్నటువంటి పాఠశాల విద్యార్థులు సన్మానం చేయడం గర్వంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనాథ్ కులకర్ణి, వ్యాపారవేత్త శశికిరణ్, అక్షింతల మదన్ మోహన్, విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇబ్రహీంపూర్ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గా యు సాయిలు

మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక 12/09/2025



చేగుంట మండల్. ఇబ్రహీంపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఇబ్రహీంపూర్ పర్సన్ ఇంచార్జి చైర్మన్ గా యు సాయిలు అసిస్టెంట్ రిజిస్టర్ శుక్రవారం నాడు బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవికాలం ముగియడంతో మరో ఆరు నెలలు పొడగించింది. సొసైటీ లలో బకాయిదారులుగా ఉన్నటువంటి చైర్మన్ లను తొలగించి అసిస్టెంట్ రిజిస్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఇటీ కార్యక్రమంలో సీఈవో పంతులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బాణోత్ సక్రి అకాల మృతి

-పరామర్శించిన కీసర

మోతె సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక శుక్రవారం



మండలంలో లాల్ తండ గ్రామంలో మాజీ సర్పంచ్ బానోత్ వెంకన్న తల్లి బానోత్ సక్రి అకాల మరణం చెందారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి బాణోత్ సక్రి పార్థివదేహం పై పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి వెంట మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు మాజీ ఎంపీటీసీ బానోత్ భాస్కర్ ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ు

## పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ కు పితృ వియోగం

-మృత దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి) సెప్టెంబర్ 12



కల్వకుర్తి పట్టణానికి చెందిన మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, పిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్ తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఠాకూర్ రతన్ సింగ్ అనారోగ్యంతో బాధపడుతు గుండె పోటుతో మరణించడం జరిగింది .విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ వారి నివాసానికి చేరుకొని మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాలాజీ సింగ్ నీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో,మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్,సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచ్ గుమ్మ కొండా రాములు,శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# ఎల్ఐసి గిన్నిస్ రికార్డులో ఖమ్మం ఏజెంట్ గౌరవం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

భారతీయ జీవిత బీమా సంస్థ ఒకే రోజులో అత్యధిక సంఖ్యలో జీవిత బీమా పాలసీలను జారీ చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించింది. ఈ మహత్తర విజయానికి భాగస్వామ్యుడైన ఖమ్మం బ్రాంచ్‌కు చెందిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, MDRT ఏజెంట్‌గా నేను గర్వపడుతున్నాను. ఈ రికార్డు విజయానికి ప్రతీకగా ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ అందించిన గిన్నిస్ బుక్ సర్టిఫికేట్‌ను, మా ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ మూర్తి సార్ చేతుల మీదుగా మరియు మా డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌరిశెట్టి పవన్ కుమార్ ద్వారా స్వీకరించడం



నాకు ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నాను. ఇంతటి అరుదైన కార్యక్రమంలో భాగమవ్వడం నా అదృష్టం. ఈ విజయానికి సహకరించిన ప్రతి పాలసీదారుడికి హృదయపూర్వక ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా పాలసీదారుల క్షేమమే నా ప్రథమ లక్ష్యంగా, ఎల్ఐసి తరపున మరెన్నో విజయాలను సాధించాలని సంకల్పి స్తున్నాను. కార్యక్రమంలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ "నా విజయానికి ప్రధాన కారణం మా డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌరిశెట్టి పవన్ కుమార్ సూచనలు, సలహాలు. అతి తక్కువ సమయంలోనే MDRT స్థాయిని చేరుకునేందుకు ఆయన మార్గదర్శ కత్వం ఎంతో తోడ్పడింది. నా విజయంలో భాగ స్వామి అయిన మా డెవలప్‌మెంట్ ఆఫీసర్ పవన్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను" అని తెలిపారు.

# సేవ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

– బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్

వేములవాడ రూరల్, సెప్టెంబర్, 12, తెలంగాణ పత్రిక.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి సూచనలతో వేములవాడ రూరల్ పార్టీ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన కోనరావుపేట మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ గారిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా రూరల్ మండలా ధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17న నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరి ంచుకొని సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించే రక్తదాన శిబిరంలో మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేయాలని, సెప్టెంబర్ 18న నిర్వహించే



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 25న ప్రతి గ్రామ స్థాయిలో మొక్కలు నాటాలని, అక్టోబర్ 2న మహాత్మా గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి కార్యకర్త దేశీయ ఉత్పత్తులైన ఖాదీ వస్త్రాలను వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, కార్యక్రమ కో కన్వీనర్ మందా రాజేందర్, మండల అధికార ప్రతినిధి సుంకరి



నరేందర్, ప్రధాన కార్యదర్శి తోటా శేఖర్, ఉపాధ్యక్షులు లింగంపల్లి కొండయ్య, పల్లికొండ నారాయణ, గుంటి వంశీ కృష్ణ, కార్యదర్శులు గుమ్మడి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్చార్జ్ చింతకుంట గౌతమ్, బూత్ అధ్యక్షులు ఆది జలంధర్, నల్ల వెంకట్ రెడ్డి, పంచరపుల మహేష్, చొప్పరి కరుణాకర్, లింగంపల్లి రాజు, కల్లెడ నరేష్, లక్కం తిరుపతి, మారం రాజేందర్, రొండ్ల మహేష్, ముస్కం సంజీవ్, సింగర వేణి హరీష్, సీనియర్ నాయకులు నేరెళ్ల మహేష్, ఆవునూరు తిరుపతి, చందనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14న పాల్వంచ మండల జై ఏ సి ఆధ్వర్యంలో జరిగే లండాల ఆత్మగౌరవర్యాలీని జయప్రదం చేయండి

- పాల్వంచ మండల జె ఏ సి అధ్యక్షులు గుగులోత్ దేవీలాల్ నాయక్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక )

పాల్వంచ మండల జె ఏ సి సేవాలాల్.లంబాడీల ఐక్యత వర్ధిల్లాలి. అన్నాదమ్ములుగా ఉన్న కోయ లంబాడీ సామాజిక వర్గాలు. కొంతమంది కోయా వర్గానికి చెందిన రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం లంబాడాలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగింది. ఇదే జరిగితే లంబాడి జాతి మనుగడకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది.లంబాడ జాతి ఉనికికి ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది.మన లంబాడ బిడ్డలు భవిష్యత్తులో విద్య ఉపాధి రాజకీయ రిజర్వేషన్ల ను కోల్పోయే ప్రమాదం ఉంది. కాబట్టి ఈనెల 14 తారీఖున ఆదివారం నాడు ఉదయం 9 గంటలకు బస్టాండ్ సెంటర్లో గల సికాలనీ మెయిన్ గేట్ నుండి కొత్తగూడెం వరకు సాగే లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీ,ని జయప్రదం చేయగలరని ప్రార్థన ఈ ర్యాలీ మన భవిష్యత్ తరాలకు సంబంధించింది మన ఆస్తిత్వానికి సంబంధించింది మన హక్కులకు



సంబంధించింది. కావున లంబాడ మేధావులు,విద్యావేత్తలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని జయప్రదం చేయగలరూ.

# జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

-జిల్లా వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు నూతన భవనాలను నిర్మించాలి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్.

-విద్యారంగం సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లా అధికారికి వినతిపత్రం అందజేత.

భద్రాద్రి కొత్తగూడెం: క్రైమ్ సెప్టెంబర్ 12( తెలంగాణ పత్రిక)

జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థకు వచ్చిన భవనాలను పరిశీలించి జిల్లా ఉన్నతాధికారులు నూతన భవనాల ఏర్పాటుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ కోరారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సూపర్డెనెంట్ శ్రీధర్ కు సమస్యలుతో కూడిన వినతిపత్రం అందచేశారు. ఈ అజిత్ మాట్లాడుతూ



జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు అర కోర వసతులతో నడుస్తున్నాయని కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రభుత్వాలు ప్రగడ్బాలు పలుకుతూనప్పటికీ వానకు వలవల ఎండకు విలవిలాడుతున్న చదువులకు దూరం అవుతున్నారని అన్నారు. ప్రభుత్వ విద్యారంగనీ, భవనాలను, పాఠశాల వాతావరణాన్ని పట్టించుకోకుండా విద్యకు మెరుగయ్యే ఏ వసతుల్ని అందించే దాంట్లో కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ చూపటం లేదని అజిత్ అన్నారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఒక నిర్దిష్టమైన నివేదికను అందించాలని ఎంఈఓలు, డిఈఓ ప్రభుత్వ విద్యారంగాని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ ఇనపల్లి పవన్ సాయి వినయ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్ నాజిర్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి దయాకర్ రావు ఓదార్పు

దేవరుప్పుల, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):

మండలంలోని కడవెండి గ్రామంలో ఇటీవల పలు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను శుక్రవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో గత నెల రోజులుగా ఏడు కుటుంబాలలో పలువురు అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. కొంతమంది పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. గ్రామానికి చెందిన దరగాని రాములు తల్లి దరగాని సోమక్క, బత్తిని వెంకన్న తండ్రి యాదయ్య, బూడిద వెంకన్న తండ్రి నరసయ్య, భాషిపాక సోమయ్య, కందుల రాములు కొడుకు



సందీప్, కందుల అంజయ్య కూతురు లక్ష్మిలు ఇటీవల పలు కారణాలతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులతో పాటు ఇంగే బిక్షపతి కాలు విరిగి ఇంట్లో చికిత్స పొందుతుండగా దయాకర్ రావు పరామర్శించారు. మృతుల కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్, మండల నాయకులు ఏల సుందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపల్లి మహేష్, నక్క రమేష్, దుబ్బాక రత్నాకర్ రెడ్డి, సుడిగెల హనుమంతు, జేరిపోతుల సాయిలు, పెద్ది రవీందర్, పంతం సోమయ్య, కాశ బోయిన మల్లేష్, సుడిగెల స్వామి, పెద్ది వెంకన్న, బాష్పాక రాములు, బాష్పాక ఉప్పలయ్య, పాముకుంట్ల శ్రీనివాస్, ఎండి షఫీ, మూడ రవి, ఆజ్మీరా రమేష్, దరగాని కృష్ణ, మాసంపల్లి మల్లాజీ, వంగా అర్జున్, జోగు సోమనసయ్య, గడ్డం రాజు, కూతాటి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సృజనాత్మక బోధన ఉపాధ్యాయులకు ఎంతో అవసరం

**-ఆర్జెడీ సత్యనారాయణ రెడ్డి**

**లక్షెట్టిపేట,సెప్టెంబర్ 12, తెలంగాణ పత్రిక:**





సృజనాత్మక బోధన ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని పాఠశాల విద్యా రీజినల్ జాయింట్ డైరెక్టర్ (ఆర్జెడీ ) సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచడంతో పాటు వారి ప్రగతి విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ముఖ్యంగా నేటి మార్పులకు అనుగుణంగా టీచర్స్ నూతన పద్ధతుల ద్వారా బోధన చేయాలన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేలా బోధన ఉండాలన్నారు.బయో సైన్స్ మీటింగ్ గురించి పలు విషయాలపై చర్చించారు. అనంతరం భవిత సెంటర్ ను, ప్రైమరీ స్కూల్ లను సందర్శించారు.ఇటీవల హై కోర్ట్ తీర్పు ప్రకారం,విద్యార్థుల మధ్యాహ్న భోజన విషయంలో కూడా ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిజీ.శైలజ,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రక్షణ కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్న తొగుట సీఐపై చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు డిబిఎఫ్ వినతి.**

**- సిద్దిపేట పోలీస్ కమిషనర్ కు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తాను ఛైర్మేన్.**

**దుబ్బాక, సెప్టెంబర్12(తెలంగాణ పత్రిక):**



కులాంతర వివాహ జంటలకు రక్షణ కల్పించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తొగుట సీఐపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆధ్వర్యంలో, వివిధ సంఘాల నాయకులు శుక్రవారం హైదరాబాద్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఛైర్మేన్ బక్కి వెంకటయ్యను కలిసి విన్నవించారు. దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్, అనాజిపూర్ గ్రామాలకు చెందిన దళిత యువకులు కులాంతర వివాహాలు చేసుకుని రక్షణ కోసం పోలీసులను ఆశ్రయిస్తే రక్షణ కల్పించకుండా కౌన్సిలింగ్ పేరుతో జంటలను విడదీస్తున్న తొగుట సిఐ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఇందుకు స్పందించిన చైర్మన్ సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ కు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలను జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొత్త శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

**చిగురుమామిడి,సెప్టెంబర్12 (తెలంగాణ పత్రిక):**



భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి 64వ పుట్టినరోజు వేడుకలు చిగురుమామిడి మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో వర్ధిల్లుతూ, ప్రజాసేవలో ముందుకు సాగుతూ,రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, వైస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పెసరి రాజేశం, రైసస మాజీ అధ్యక్షుడు పెనుకుల తిరుపతి, మాజీ సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, జక్కుల రవి, బోయిని శ్రీనివాస్, సన్నీల వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు మిట్టపల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, కత్తుల రమేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు హనుమండ్ల సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్వర్ పాషా, యూత్ అధ్యక్షుడు సందీప్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఒంటెల కిషన్ రెడ్డి, నాయకులు శరభందరెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి, ముక్కెర సదానందం,పిల్లి వేణు, చెరుకు సంజీవ్, చెప్యాల నారాయణరెడ్డి, సారంగం, శ్యామకూర సంపత్ రెడ్డి, కిష్టారెడ్డి, కంపా అశోక్, అప్పల ఐలయ్య, గీట్ల తిరుపతిరెడ్డి, బిల్లా చంద్రారెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# “చదువు, సంస్కారం కలిస్తేనే సంపూర్ణ విద్య”

**-బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12:**



పిల్లలకు చదువుతో పాటు సంస్కారం కూడా ఎంతో అవసరమని, అది తల్లిదండ్రులు, గురువులతోనే సాధ్యమవుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. సూరారం డివిజన్ వీఐపీ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రికగ్నైజ్డ్ అఫ్ఫర్డబుల్ ప్రైవేట్ స్కూల్స్ (టీఆర్ఏపిఎస్ఏ) అసోసియేషన్ అధ్వర్యంలో టీచర్స్ డే దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన “ప్రేరణ పురస్కార్” కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యాబోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 120 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల్ని చదువుతో పాటు సంస్కారవంతంగా తీర్చిదిద్దడంలో గురువులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దుండిగల్ ఎం ఈ ఓ కిషన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, ట్రాపసా చైర్మన్ కోలా వెంకటేష్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, కార్యనిర్వహక కార్యదర్శి మధు, సీనియర్ కరస్పాండెంట్లు నరసింహులు గౌడ్, భూపాల్ రెడ్డి, దుర్గారావు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సి ఎచ్ నర్సింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరియా తో అధిక దిగుబడి వస్తుందని

**-నానో యూరియా పిచికారిపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించిన**

**-వెల్దుర్తి వ్యవసాయ విస్తరణ అధికారి మజీద్**

**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,12(తెలంగాణ పత్రిక):**



సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరియా మొక్కకు నత్రజనిని 80 శాతం అందిస్తుందని వెల్దుర్తి మండల వ్యవసాయ విస్తరణాధికారి మజీద్ అన్నారు. మండల కేంద్రంలోని తోట నరసింహులు వ్యవసాయ క్షేత్రంలో నానో యూరియా పిచ్చికారి పై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎకరాకు నానో యూరియా 500 ml సరిపోతుందని, సాధారణ యూరియా కన్నా నానో యూరియా పెట్టుబడి తక్కువగా ఉంటుందని అవగాహన కల్పించారు. అధిక పిలకలు రావడం వల్ల దిగుబడి కూడా పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు తోట నరసింహులు, ఏఈఓ లు వందన, సాయి కిరణ్, పాల్గొన్నారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**(తెలంగాణ పత్రిక రాయకోడ్, 12సెప్టెంబర్ )**



రాయకోడ్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం నాడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులకు ఎంఈఓ మానయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపికైన 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈఓ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయ సంఘ నాయకులు కలిసి సన్మానించి,వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా ప్రసంగించిన వారు ఉపాధ్యాయులు సమాజ అభివృద్ధికి మార్గదర్శకులని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులు అని కొనియాడారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యం మాత్రమే కాకుండా మంచి విలువలను నూరిపోస్తారని, అందుకే ఉపాధ్యాయ దినోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ అనుభవాలను పంచుకొని, విద్యా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో, వివిధ పాఠశాలల కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల రాజయ్య పటేల్

**-మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమరావు పటేల్.**



**హుజురాబాద్ సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)**

తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల ఐక్యత కోసం సంఘ ప్రతిష్ట కోసం కృషి చేయాలని రాజకీయాలకు అతీతంగా తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రయత్నం చేయాలని అప్పుడే మనం ఆర్థికంగా, రాజకీయంగా బలపడతామని పుట్టం పురుషోత్తమరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్వతం సతీష్ పటేల్, కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, హుజూరాబాద్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, కొలకాని రాజు పటేల్, ఆకుల పోచయ్య పటేల్, పొన్నగంటి రవి పిజెఆర్ పటేల్, ఆకుల తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ పిత్రు వియోగం



**ఆమనగలు సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక**

నాగర్ కర్నూలు జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ తండ్రి రతన్ సింగ్ శుక్రవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ వారి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు . మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు శ్రీశైలం, సత్యం, కాటన్ మిల్ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రావు , బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బావుండ్ల మధు, మాజీ ఎంపీటీసీలు శేఖర్ ముదిరాజ్, వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ నరసింహ ముదిరాజ్ , భగత్ సింగ్, రమేష్ గౌడ్, రామకృష్ణ, తిరుపతయ్య, మల్లేష్ నాయకులు కార్యకర్తలు కలిసి నివాళులర్పించారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించిన

**-వెల్దుర్తి మండల సిపిఎం నాయకులు**



**వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,12(తెలంగాణ పత్రిక):**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి నిర్వహించారు. సిపిఎం నాయకుడు సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని కార్మిక సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు సీతారాం ఏచూరి అని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు కాపాడడంలో కీలకపాత్ర వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు గౌరీ, సాయిలు, సురేష్ ,బాబు, బాలేష్, బాబు, మరియు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# యోగ పోటీల్లో శిశు మందిర్ విద్యార్థి ప్రతిభ

**ముధోల్,12సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**



జిల్లాస్థాయి యోగ పోటీల్లో ముధోల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థి చోర్మారే గీతేష్ ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. శుక్రవారం తానూర్ మండల కేంద్రంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీల్లో గీతేష్ పాల్గొని విశేషమైన ప్రదర్శనను కనబరిచారు. దీంతో విద్యార్థికి మెమొంటోను అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థికి యోగ మాస్టర్ కు పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# మోడీ కానుకగా పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12

సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా నేడు మండలం లోని గజసింగవరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 30 సైకిల్ లను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి అందించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ గంగారం హెచ్ఎం సమ్మయ్య మండల అధ్యక్షులు కోడె రమేష్ మాజీ మండలాధ్యక్షులు గంట అశోక్ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతికుమార్ మండల ప్రధాన కార్యదర్శులు విగ్నేష్, మలేష్ యాదవ్, బిజెపి నాయకులు డాక్టర్ సత్యనారాయణ, రాజి రెడ్డి,సర్వోత్తమ్,నాగరాజు గౌడ్, ఎలేందర్,రవీందర్, ప్రసాద్, మహేష్ యాదవ్, బాలరాజు, రాజు, వంతడుపుల సుధాకర్ సందేవేని రాజు, నరేష్, సంతోష్, దేవాగౌడ్,శ్రీనివాస్ చారి, నవీన్, శేఖర్,దేవరెడ్డి,మారుతి, అంజయ్య ,సంజయ్ ,బాలకృష్ణ, మధు, అశోక్ తోపాటు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టుకున్న భూంపల్లి ఎస్ఐ హరీష్ గౌడ్

దుబ్బాక, సెప్టెంబర్12(తెలంగాణ పత్రిక):



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న ఘటన అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. భూంపల్లి ఎస్ఐ. హరీష్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా చిట్టాపూర్ గ్రామానికి చెందిన కుసుకూరి సతీష్ తండ్రి బాలరాజు అనే వ్యక్తి పలు గ్రామాల నుండి రేషన్ కార్డుదారుల నుండి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని తీసుకొని, అధిక ధరకు పౌల్ట్రీ ఫామ్ కు అమ్మడానికి ట్రాక్టర్లలో తరలిస్తుండగా 45 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్, సివిల్ సప్లై అధికారులు వచ్చి పంచనామ నిర్వహించి సతీష్ పై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం పట్టుకున్న రేషన్ బియ్యాన్ని ఎంఎల్ఎస్ పాయింట్ మిరుదొడ్డికి పంపి, వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# చేగుంట ప్రాథమిక శాహార సంఘ నూతన అధ్యక్షుడిగా అయిత రఘురాములు



మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ న్యూస్ 12/09/2025

చేగుంట ప్రాథమిక సహకార సంఘ నూతన అధ్యక్షుడిగా ఆయిత రఘురాములు బాధ్యతలు స్వీకరించారు, ఈ సందర్భంగా ఆయనతోపాటు ఆయన కార్యవర్గాన్ని సొసైటీ సీఈఓ సందీప్, శాలువాల తో సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని 990 మంది సభ్యులు ఉండగా రెండు కోట్ల 39 లక్షలు రుణాలు అందించడం జరిగిందని, నూతన సొసైటీ భవన నిర్మాణానికి కృషి చేస్తానని, రైతులకు ఎరువులు విత్తనాలు అందించేందుకు కూడా కృషి చేస్తానని ఆయన తెలిపారు, సొసైటీ ద్వారా 260 మందికి పంట రుణాలు, 13 మందికి ఎల్టి లోన్లు అందించామన్నారు, రుణాలను సకాలంలో చెల్లిస్తే మూడు శాతం వడ్డీ తగ్గిస్తామని ఆయన సూచించారు, దీర్ఘకాలికరణాలతోపాటు కమర్షియల్ లోన్లు కూడా ఇస్తామని రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ శశికాంత్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీమాన్, సొసైటీ సీఈఓ సందీప్, డైరెక్టర్లు సిద్ధిరాములు, కుమార్ రమేష్,రాములు, నరసమ్మబలరాం, సొసైటీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాబోవు ఎన్నికలలో గ్రామ గ్రామాన బిజెపి జెండా ఎగరాలి

-మోడీ నాయకత్వంలో భారత దేశం పురోగమిస్తుంది..

-సేవ పక్షం కన్వీనర్ ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 12 ( తెలంగాణ పత్రిక).





భారతీయ జనతా పార్టీ విధానంగా మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా పక్ష మండల కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి విచ్చేసి కార్యక్రమాలను వివరిస్తూ.. సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించి, నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం,వైద్య శిబిరానికి మండలంలోని ప్రజలు అన్ని రకాల వైద్యం అందించడం జరుగుతుందన్నారు. మండల ప్రజలు సద్వియోగం చేసుకోవాలని 25వరోజు దీన్ దయాళ్ జీ కీ జయంతి సందర్భంగా ప్రతి బూతులు అమ్మ పేరు మీద మొక్క నాటడం స్థానిక సంస్థల ఎలక్షన్లు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం ప్రజలకు సేవా పక్షాన కార్యక్రమాలు చేస్తున్న మండల ప్రజలు స్థానిక నాయకులను గుర్తించి స్థానిక సంస్థల్లో వారికి పట్టాభిషేకం కట్టాలని సేవా పక్షం జిల్లా కన్వీనర్ ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు పుప్పాల రఘు ముత్యాల రవీందర్ మరుమళ్ళ కొమురయ్య ఆడిచర్ల రాజు మడికొండ వెంకటేష్,లింగా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజేందర్ రెడ్డి, ఉడుత కుమార్,ఎల్లగౌడ్,వెంకటేశ్వర్లు, రమణా రాజు నాగరాజు, అమృత ప్రభాకర్, అశోక్, రాజారామ్,పర్లపల్లి స్వామి,సమ్మయ్య, కొండల్ గౌడ్, నాని, అప్పని కొమురయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# కోరపల్లి లో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం

-డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ పర్యవేక్షణలో

హుజురాబాద్ సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోరపల్లి గ్రామములో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ వైద్య శిబిరంలో 65 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయడం జరిగినది.8 మంది జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించడం జరిగింది ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించి చెప్పడం జరిగింది. వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత మరియు డ్రై డే ల పై అవగాహన కల్పించనైనది. దోమల నివారణ మరియు అవి కుట్ట కుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకి అవగాహన కల్పించనైనది. అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలురులో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది చిన్నచిన్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఎంపీడీవో విజయ్ కుమార్,డాక్టర్ బిందు, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్,మోహన్ రెడ్డి,హెల్త్ సూపర్ వైజర్ సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్,ఏఎన్ఎంలు మంజుల, రజిత,మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 26 లో అక్రమ కట్టడాలను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలి

-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12:



కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని సీతారాంపూర్ లోని సర్వే నెంబర్ 26 లో ప్రభుత్వ పరంపోగు భూమిలో నిర్మించిన భవనాలను ప్రభుత్వం స్వాధీన పరుచుకుని ప్రభుత్వ కార్యాలయాలను నెలకొల్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన భవనాలను సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగలపారక సంస్థ పరిధిలో ఉన్న సీతారాంపూర్ లోని సర్వే నెంబర్ 26లో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పరంపోగు భూమిలో భవనాలు నిర్మించారని వీటికి ఇంటి నెంబర్లు మున్సిపల్ అధికారులు ఎలా ఇచ్చారని అన్నారు. పరం పోగు స్థలములో బహుళ అంతస్తులు, లగ్జరీ డూప్లెక్స్ లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మించి అమ్ముతుంటే మున్సిపల్ అధికారులు ఏం చేశారన్నారు. ప్రభుత్వ భూముల్లో కొందరు పేదలను ఆసరాగా చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను బై నెంబర్లు వేసి ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేసి అమ్ముతూ కోట్ల రూపాయలు దండుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరంపోగు ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసిన రిజిస్టర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, ప్రభుత్వ స్థలంలో ఇంటి నెంబర్ ఇచ్చిన మున్సిపల్ అధికారులను,కరెంటు మీటర్ ఇచ్చిన విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెద్ద పెద్ద భవనాలు నిర్మిస్తుంటే రెవెన్యూ, మున్సిపల్ అధికారుల మౌనం చూస్తుంటే ఇందులో కోట్ల రూపాయల ముడుపులు చేతులు మారినట్లు అర్థమవుతుందన్నారు. ప్రభుత్వ భూమిలో భవనాలు నిర్మించి అమ్మిన రియల్ ఎస్టేట్ వ్యాపారిని వెంటనే అరెస్టు చెయ్యాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సర్వేనెంబర్ 26 లో ఉన్న భవనాలన్నింటినీ స్వాధీన పరుచుకుని ప్రభుత్వ కార్యాలయాలను నెలకొల్పాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పేదల తోటి ఇండ్లను ఆక్రమిస్తామని శ్రీనివాస్ హెచ్చరించారు. ప్రభుత్వ భూమిని పరిశీలించిన వారిలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు పైడిపల్లి రాజు న్యాలపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్ కార్యాలయాల ముందు చేపట్టే మహా ధర్నాను విజయవంతం చేయండి

-వీహెచ్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్

దేవరుప్పుల, సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక):



ఈ నెల 15న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయాల ముందు వీహెచ్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలని వీహెచ్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కామారెడ్డి గూడెంలో ఆయన పెన్షన్ దారులతోపాటు కొత్తగా పెన్షన్ పొందే వారిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ పెంచాలని వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు, నూతన పెన్షన్ దారులు చేపట్టే మహాధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. విధంగా ఈనెల 20న గ్రామ పంచాయతి ముందు పెన్షన్ దారులు ధర్నా నిర్వహించాలని ఆయన అన్నారు. వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు ప్రభుత్వం పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టే ధర్నాలో భాగంగా ఈ నెల 15న మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ సంస్కృతి విభాగం జిల్లా నాయకులు మేడ సుధాకర్, మంగళం వెంకటయ్య , గజ్జి లక్ష్మయ్య, మరిపెల్లి వెంకటయ్య, మరాఠీ సోమక్క, దుద్దిళ్ల పుష్పమ్మ, రెడ్డి రాజుల బిక్షమయ్య, మరాటి సోమయ్య, దుద్దిల్ల యాదగిరి, చింత అంజయ్య, మరాఠీ దయాకర్, చింత లక్ష్మయ్య, చింత యాదగిరి, మరిపెల్లి యాదమ్మ, దండు యాదగిరి, చింత లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం పై విద్యార్థులు అవగాహన కలిగివుండాలి

మోతె , సెప్టెంబర్ 12 తెలంగాణ పత్రిక శుక్రవారం





బాల్యం నుండే విద్యార్థులు పర్యావరణం పై అవగాహన కలిగివుండాలి కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ బోర్డు సభ్యులు మాధవరెడ్డి , యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో యంగ్ ఎర్త్ లీడర్స్ కార్య క్రమంలో భాగంగా గ్రీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రారం భోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్ బారిన పడి ప్రాణాలు ఒదిలిన వారు ఎందరో ఉన్నారని , విద్యార్థిని , విద్యార్డులు ఇప్పటి నుండైన ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలి అని అన్నారు.ఔషధ తోటలు , ఇంకుడు గుంతలు , కంపోస్ట్ పిట్ , కూరగాయల తోట , వృక్షారోపణ వంటి అం శాలపై విద్యార్థిని విద్యార్థులకు పచ్చదనం ప్రాధ్యాన్యతను వివరించారు. అనంతరం విద్యార్థులతో మదర్ ట్రీ ముందు ప్రతిజ్ఞ చేయించారు ,చెట్ల పుట్టినరోజు , వృక్షాబంధన్ నిర్వహించడం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఎల్ ఎన్ చారి , మెంటార్ టీచర్ కోటేశ్వరరావు , సీజీఆర్ ఫీల్డ్ జిల్లా కో. ఆర్డినేటర్ కత్తి కోటయ్య ,గ్రీన్ క్రాస్ ఇంజనీర్ నవీన్ కుమార్ , సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణయ్య ,ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం

**-సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు.**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12.

సిపిఎం పార్టీ అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించటం జరిగింది. ఆయన చిత్రపటానికి నివాళులర్పించి పూలమాలలను చేయటం జరిగింది. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ..... విద్యార్థి దశ నుండి పార్టీ అఖిల భారత కార్యదర్శి వరకు కార్మిక వర్గ రాజ్యం ఏర్పాటు కొరకు నిరంతరం పరితపించిన వ్యక్తి సీతారాం ఏచూరి అని ఆయన మతోన్మాదానికి వ్యతిరేకంగా అవిరామ కృషి చేశారని. అనేక కార్మిక, ప్రజా ఉద్యమాలను నిర్మించటం తో పాటు ప్రజా హక్కుల కొరకు ప్రపంచ కమ్యూనిస్టులను ఐక్యం చేయటంలో విశేష కృషి సల్పారని ఫలితంగా ఆయనకు విదేశాంగ వ్యవహారాలలో ఆయన విశిష్ట పాత్రను పోషించారని తెలిపారు. భారతదేశంలో దోపిడీ లేని వ్యవస్థ సమయాన్ని నిర్మించడం కొరకు నిరంతరం పార్టీ



అభివృద్ధి కోసం కృషి చేశారని భారత రాజకీయాలలో ఒక కీలకమైన వ్యక్తిగా పనగలిగి చట్టసభలలో తన చెరగని ముద్రను వేయగలిగారని ఆయన తెలిపారు. ఆయన చూపిన మార్గంలో సిపిఎం పార్టీ పునరంకితమై పార్టీ కార్యకర్తలు అభిమానులు దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు, మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా, లౌకికవాదాన్ని కాపాడుకోవడం కొరకు కృషి చేస్తామని ఏ చురి గారి లక్ష్యం సిద్ధించటం లో పార్టీ పునరంకితమవుతుందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, పల్లపు వెంకటేష్ బోధన్ ఏరియా కార్యదర్శి శంకర్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎం గంగాధరప్ప, ఏరియా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు యేషాల గంగాధర్, మరియు జిల్లా కమిటీ సభ్యులు నన్నే సాబ్, పార్టీ నాయకులు పోశెట్టి, రాములు, శ్రీకాంత్, ఎండి ఖాన్ మల్లేష్ జిన్నన. నరసింహులు పోచారం తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎం మేలాతో బోధన సులభతరం

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12,

ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాలను నేర్పించడం విద్యార్థులకు చాలా అవసరం. శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్,శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి ఎల్ ఎం మేళా ( టీచింగ్ లర్నింగ్ మెటీరియల్ ) మేళా కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుభాష్ చంద్రరెడ్డి ని శాలువాతో సత్కరించి స్వాగతించిన కార్పొరేటర్,ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. టి ఎల్ఎం మేళా అనేది విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంలో బోధన-అభ్యాస పద్ధతులను మెరుగుపరచడం కోసం నిర్వహించే ఒక గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఉపాధ్యాయులు సృజనాత్మకంగా రూపొందించిన బోధన వస్తువులను



(టీచింగ్ లర్నింగ్ మెటీరియల్స్) పాఠశాలల్లో బోధన అభ్యాస ప్రక్రియలను మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంలో విద్యార్థుల నైపుణ్యాలను పెంచడం, బోధనలో కొత్త ఆలోచనలను పద్ధతులను అన్వేషించడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు గమనించి విద్యార్థులందరికీ సులభంగా అభ్యసించవచ్చని ఉపాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, శేరిలింగంపల్లి జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, మండల్ ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ రాములు, మాదాపూర్ ప్రధానోపాధ్యాయులు



బస్వలింగం,ట్రెస్మా స్టేట్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, ట్రెస్మా మండల్ ప్రెసిడెంట్ పవన్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, గోపినగర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శివరాజ్, సురభికాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి, సురభికాలనీ ఎంపీపీఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కర్ణ, దుర్గభవాని, కేశవరెడ్డి, సీ.ఆర్.పి భాగ్యమ్మ, రాములు, నరేందర్, శ్వేతా, అర్జునయ్య, యూసుఫ్, శివశంకర్, ఎస్ ఎల్ వి డి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులకు కలెక్టర్ అభినందన

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 9 ధర్మారం

స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాల లో ప్రతీ రోజు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి తెలుసుకొని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీ కోయ హర్ష గారు పాఠశాల విద్యార్థులను కార్యక్రమాలని రూపొందిస్తూ విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ఈరవేణి గారిని ప్రత్యేకంగా పిలుచుకొని అభినదించటం జరిగింది అని ప్రిన్సిపల్ తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ధర్మారం ఆదర్శ పాఠశాల లో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాలు ప్రతీ రోజు మధ్యానం భోజనం చేసే సమయం లో విద్యార్థులందరూ పాఠశాల లో మిడ్ డే మీల్స్ తినేలా ప్రతీరోజు ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులందరూ విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేయటం మీల్స్ విత్ స్టూడెంట్స్ భోజన సమయం లో కూడా విద్యార్థులందరికీ పలు సామాజిక అంశాల పైనా అవగాహన కలిగేలా విద్యార్థులే రేడియో జాకీ లు గా నిర్వహిస్తున్న 674.26గ్రీన్ రేడియో ఎఫ్ ఎం



పర్యావరణాన్ని కాపాడే లక్ష్యం తో విద్యార్థులందరికీ వనరుల వినియోగం మరియు ప్లాస్టిక్ వస్తువుల నియంత్రణ కోసం ప్లాస్టిక్ రహిత ఆదర్శ పాఠశాల అను కార్యక్రమం. ప్రతీ నెల విద్యార్థులు సాధించిన విజయాలతో ఒక మ్యాగజైన్ రూపొందించటం ఫోటో విత్ మంత్లీ మ్యాగజైన్ రాష్ట వ్యాప్తంగా క్రీడలలో ధర్మారం ఆదర్శ పాఠశాల చురుకుగా పాల్గొంటుంది నూతన క్రీడలను కూడా ప్రవేశ పెట్టి అందరికీ అవకాశాలు కల్పించేలా ప్రతీ రోజు సాయంత్రం ప్లే ఫర్ ఆల్ కార్యక్రమం. ఇలా విద్యార్థులందరినీ అన్ని రంగాలలో అభివృధి పరిచేవిధంగా వినూత్నమైన ఆలోచనలతో చాలా విజయవంతంగా కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమల ద్వారా విద్యార్థులందరి హాజరు శాతం కూడా పెరిగింది.పాఠశాల విద్యార్థుల జాయినింగ్ శాతం కూడా పెరిగింది అని వివరించారు. మా పాఠశాల కార్యక్రమాల ను పలు సామాజిక మాధ్యమాలా ద్వారా తెలుసుకున్న గౌరవ కలెక్టర్ గారు ఈ రోజు పాఠశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులను ప్రత్యేకంగా అభినదించటం జరిగింది అని. ధర్మారం ఆదర్శ పాఠశాలను మరింత అభివృధి పరిచేవిధంగా మా అభ్యర్థన ను స్వీకరించి గౌరవ కలెక్టర్ గారు త్వరలోనే పాఠశాలను సందర్శించి విశాలమైన లిక్రీడ మైదానం ఏర్పాటుచేస్తాము అని, IF Pannels సమాకురుస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపల్ గారు తెలిపారు.

# ఏరులై పారుతున్న మద్యం చోద్యం చూస్తున్న వైనం

**-మద్యం అరికట్టి బెల్ట్ షాపులను రద్దు చేయండి**
**సిపిఐ రామకృష్ణ,**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12,

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో. ఒక్కొక్క బస్తీలలో. రెండు. మూడు నాలుగు. బెల్ట్ షాపులు ఉన్నాయి. 24 గంటలు ఓపెన్ ఉంటున్నాయి,కానీ మెడికల్ షాపులు టైం మీద తీస్తారు టైం మీద ముస్తూ ఉంటారు. ప్రాణాలను కాపాడే మెడికల్ షాపులు టైమింగ్ పాటిస్తున్నారు. జీవితాలను సంసారాలను నాశనం చేసే బెల్టు షాపులు 24 గంటలు రన్నింగ్ అయితా ఉన్నాయి. దానికి తోడు డ్రగ్స్ గంజఈ. లాంటి మాదకద్రవ్యాలు యువతపై. ప్రభావం చూపుతా ఉన్నాయి. బస్తీలలో మహిళలు బెల్ట్ షాపుల వల్ల అనేక



ఇబ్బందులకు గురవుతున్నారు. మద్యం మత్తులో. మహిళను భయభ్రాంతులకు గురి చేస్తా ఉన్నారు. యువత చెడు దారి పట్టడానికి ఈ బెల్టు షాపులు కూడా ఒక కారణం. దయచేసి శేర్లింగంపల్లి నియోజకవర్గాన్ని బెల్టు షాపులు లేనివిధంగా డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దవలసినటువంటి అవసరం మనపై.మీపై ఉందని టి.రామకృష్ణ అన్నారు. తక్షణమే బెల్ట్ షాపులను రద్దు చేయకపోతే తమరి ఎక్సైజ్ ఆఫీసు ముందు భారీ ఎత్తున మహిళలను కూడగట్టి. ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని అధికారులకు హెచ్చరించడం జరిగింది.డ్రగ్స్ లాంటివి మాదకద్రగాలను తక్షణమే మన నియోజకవర్గంలో లేకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు... ఈ కార్యక్రమంలో ఈ రామకృష్ణ.సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు. కె చందు యాదవ్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు. తుపాకుల రాములు ఏఐటీయూసీ అధ్యక్షులు. ఎస్ సురేష్. మియాపూర్ కార్యదర్శి. సురేఖ. బి నారాయణ. వెంకట్. కార్యదర్శి. చంద్రమ్మ కార్యదర్శి కృష్ణ సహాయ కార్యదర్శి.

# కెనరా బ్యాంక్ ఖాతాదారులు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



కామారెడ్డి ,సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు ఖాతాదారులు మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ ఆంటోనీ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ కార్యాలయంలో బ్యాంకు ఖాతాదారులకు రుణాలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ సంఘం సభ్యులు రుణాలు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు. రైతులకు వ్యవసాయం పంట రుణాలతో పాటు వ్యవసాయత రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ ప్రసాద్ ,కెనరా బ్యాంక్ మేనేజర్ హిమబిందు, కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, కెనరా బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సిపిఐ నేత చాడ

**-అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్న చాడ**



చిగురుమామిడి,సెప్టెంబర్12 (తెలంగాణ పత్రిక):

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలో జీడి వసంత,బోయిని లలితలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారీ కుటుంబ సభ్యులను సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి శుక్రవారం పరామర్శించారు.ఈ సందర్భంగా వారు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి మృతికి గల కారణాలు వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ మీకు ఎల్లప్పుడు అండగా ఉంటుందిని అధర్య పడవద్దని చాడవెంకటరెడ్డి ధైర్యం చెప్పారు.అనంతరం రేకుల షెడ్డులో నివసిస్తున్న కుటుంబాలను చూసి చలించి పోయిన చాడ,వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.తమకు ఇందిరమ్మ ఇండ్లు రాలేదని,చాడ వెంకటరెడ్డితో ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని చాడ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెదలను గుర్తించి,ఎవరు పూరి గుడిసలల్లో జీవన కొనసాగిస్తున్నారో,ప్రభుత్వం సర్వే చేసి నిజమైన పెద వారికి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయినీ వల్లా బాయ్ పటేల్,సీపీఐ గ్రామ శాఖమాజీఅధ్యక్షుడు తమ్మిసెట్టి రవీందర్,పరిశయ్య,వెకట్ రాజయ్య,ఏరుకొండ రమేష్,జీడి మహేందర్,జీడి సంకీర్తన,జీడి నగేష్ మంజుల, జీడి సాయికుమార్ అధ్యా,ఆకారపు రాజు సంధ్య,సాన్విక,వెలుపులు సంపత్ కవిత,అభిలాష్,నక్క కొమురయ్య లచ్చవ్వ,తదితరులు ఉన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాసరెడ్డి

మెదక్ జిల్లా చేగుంట మండల్ తెలంగాణ పత్రిక 12/09/2025



చేగుంట మండల బి.ఆర్ .ఎస్ .పార్టీ ప్రెసిడెంట్ నారాయణ రెడ్డి మాతృమూర్తి ఇబ్రహీంపూర్ గ్రామంలో ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు చేగుంట మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజన్నకు ప్రవీణ్ తాజా మాజీ సర్ప0చ్ రాంపూర్ భాస్కర్. బుడ్డ భాగ్యరాజ్ సంద్రుగ్గు శ్రీకాంత్ అమర్ రెడ్డి. సోలిపేట ప్రసాద్ చౌదరి శ్రీనివాస్ మహేందర్ రెడ్డి రామ్ రెడ్డి హనుమంత్ రెడ్డి యాదగిరి శ్రీకాంత్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# జిల్లాలో ని ఎస్సీ వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలి

**-బీడీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వడ్ల సాయి కృష్ణ**

కామారెడ్డి ,సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో గల ఎస్సీ వసతి గృహాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రవీందర్ ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వడ్ల సాయి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బీడీఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చౌకిప్రసాద్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో ఎస్సీ వసతి గృహాల్లో నెలకొని ఉన్న సమస్యలపై కామారెడ్డి జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి రవీందర్ గారిని కలవడం జరిగిందని అన్నారు . రాబోయే చలి కాలానికి వసతి గృహాల్లో కిటికీలకు దోమతెరలను ఏర్పాటు చేయాలని అలాగే మెనూ సక్రమంగా అమలు చేయాలని, వసతి గృహాల పరిశుభ్రతను కాపాడాలని ఈ సమావేశంలో ఆయనతో చర్చించడం జరిగింది. ఆయన" స్పందిస్తూ సత్వరమే బి డి ఎస్ ఎఫ్ విద్యార్థి విభాగం చెప్పిన సమస్యలపై సంక్షేమ వసతి గృహాల్లో సమస్యలు లేకుండా చూస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది.

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ క్యాషియర్ సంతోష్ సార్ కు ఘన సన్మానం



సంగారెడ్డి సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ఈ రోజు తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాయికోడ్ బ్రాంచి లో గత 4 సంవత్సరాల నుండి క్యాషియర్ గ వినియోగదారులకు సేవాలాందించిన సంతోష్ సార్ ఈ రోజు బదిలి పై తన సొంత గ్రామానికి దగ్గరలోని జాడిచర్ల బ్రాంచికి వెళ్లిన సందర్భంగా చిరు సన్మానం కార్యక్రమం లో బ్యాంకు సిబ్బంది నవీన్ సార్ రంజిత్ సార్ శ్రీనివాస్ DCCB క్యాషియర్ అనిల్ సార్ బ్యాంకు మిత్రలు ఖాజామియా దుర్గయ్య నాగమ్మ యశోద భాస్కర్ రమేష్ మరియు బ్యాంకు వినియోగ దారులు అంజన్న మోసిన్,అంజి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో ఇసుకమేటల పనుల ప్రారంభం




కామారెడ్డి ,సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ముఖ్యమంత్రి ఈనెల నాలుగో తేదీన కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని బురిగిద్ద తాండ లో తీవ్ర వర్షాల కారణంగా పంట పొలాల్లో వచ్చిన ఇసుకమేటల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించడం జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వ ఆదేశానుసారం లింగంపేట్ మండలంలోని బురిగిద్ద తండాలో ఇసుకమేటలకు గురైన ముగ్గురు రైతులు సబవత్ రవీందర్, దేగవతలక్ష్మి, కోడూరి ఆంటోనీ గార్ల పంట పొలాలలో చేరిన ఇసుకమేటలను ఉపాధి హామీ పథకంలో భూమి అభివృద్ధి పనుల క్రింద ఆ యొక్క ఇసుకమేటులను తొలగింపు కార్యక్రమము ప్రారంభించడం జరిగింది. ఇట్టి పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం సురేందర్ గారు సందర్శించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో లింగంపేట్ ఎంపీడీవో నరేష్, ఏపీవో నరేందర్, ఈసీ రాజ, ఎఫ్ఎ తదితరులు హాజరు కావడం జరిగింది.

## బోధన్ సార్వజనిక్ దేవి ఉత్సవ నూతన కమిటీ ఏర్పాటు.

సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం ఆవరణ ప్రాంతంలో శుక్రవారం రోజున సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ సమావేశం గ్రామ పెద్దలు నిర్వహించారు. ఈ సమావేశంలో సార్వజనిక్ దేవి ఉత్సవ నూతన కమిటీ అధ్యక్షులుగా సురేష్, శ్యామ్, పవన్,మహేష్ లు పోటీలో ఉండగా గ్రామ పెద్దలు నంద్యాల శ్యామ్ ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా రాజులదేవి పవన్,కోశాధికారిగా సందీప్ ఉపాధ్యక్షుడిగా సురేష్ ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసాంఘిక కార్యకలాపాలపై పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**-కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి -**

కోదాడ : సెప్టెంబర్ 12 ( తెలంగాణ పత్రిక )



కోదాడ పోలీస్ సబ్ డివిజన్ లోని కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలో ఎవరైనా ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి చట్ట పరిధిలో శిక్షించే విధంగా అన్ని చర్యలు తీసుకోబడతాయి. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు నివారించేందుకు జిల్లా ఎస్పీ కె.నర్సింహా ఐపీఎస్ చాలా ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ బోర్డర్ నుండి అక్రమంగా ఇసుక లారీలలో గాని ట్రాక్టర్లలో గాని తరలిస్తే ఆయా వాహనాలను సీజ్ చేసి అటు మైనింగ్ మరియు ఇటు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల ద్వారా తనిఖీ చేపించి, ఆ తర్వాత కోర్టుకు పంపి తగిన చర్యలు తీసుకుంటాం. ఈ మధ్యకాలంలో కొంతమంది నకిలీ వేరే బిల్లులు సృష్టించి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇప్పటికే కొంతమంది పై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగింది మరియు వారి వాహనాలను కూడా సీజ్ చేయడం జరిగింది.అదేవిధంగా ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో ఎక్కడైనా పేకాట లేదా ఇతర జూద క్రీడలు ఎవరైనా నిర్వహించిన లేదా ఆడినా వారిపై కూడా కఠిన చర్యలు తీసుకొని కోర్టు కేసులతో పాటు మళ్ళీ అటువంటి నేరాలు చేయకుండా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ కేసులు కూడా పెట్టడం జరుగుతుంది. అదేవిధంగా ఎవరైనా పశువులను కబేలాలకు తరలించేందుకు అక్రమంగా రవాణా చేసే వారిపై లేదా వారికి సహకరించే వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రైతుల వ్యవసాయం పేరుతో కొంతమంది ఇటువంటి దందా చేసే వారిపై ఇప్పటికే చర్యలు తీసుకున్నాం. ఇక పై కూడా ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గంజాయి, పేకాట, పశు వుల అక్రమ రవాణా మరియు ఇసుక అక్రమ రవాణా విషయాల్లో ఎంతటి వారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదు. ఇట్టి విషయాల్లో ఎవరైనా పోలీస్ లేదా ఇతర శాఖల సిబ్బంది గానీ ఉన్నట్లయితే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇంకా గట్టి నిఘా ఏర్పాటు చేసి వీటిని పూర్తిస్థాయిలో అడ్డుకొని అక్రమార్కులపై ఉక్కు పాదం ఇవ్వడం జరుగుతుంది. ఎవరైనా గంజాయి, పేకాట, పశువుల అక్రమ రవాణా లేదా ఇసుక అక్రమ రవాణా వంటి అక్రమ వ్యవహారాలు చేస్తున్నట్లయితే మా దృష్టికి తీసుకు రావాల్సిందిగా కోరుచున్నాము. దీని కొరకు నా ఆఫీసులో ప్రత్యేకమైన నంబర్ (8790207855) కూడా ఏర్పాటు చేశాము. ప్రజలు ఎవరైనా నా ఆఫీసు నెంబర్ 8790207855 కు లేదాసూర్యాపేట జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712686057 లకు ఎస్ఎంఎస్ / వాట్సప్ ద్వారా లేదా 100 డయల్ ద్వారా సమాచారాన్ని ఇవ్వవలసిందిగా ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబురాలు







**-ప్రిన్సిపాల్ డా. ఆచి శ్రీనివాస్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 12 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,లో శుక్రవారం రోజున ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రారంభమైన కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆచి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ఫైనల్ మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కలిసి ఈ వేడుకలను నిర్వహించడం. అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు కొత్త విద్యార్థుల్లో ఆశను, ఉత్సాహాన్ని నింపుతాయని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కళాశాలలో 170 మంది విద్యార్థులు కొత్తగా చేరడం సంతోషకరమని, ఈ విజయవంతమైన కార్యక్రమం నిర్వహణలో అధ్యాపకుల తోడ్పాటు, సమన్వయకర్త సరితా రాణి కృషి, అలాగే వీడీసీ పాత్ర ఎంతో ఉందని ఆయన అభినందించారు. కళాశాల భవంతి నిర్మాణానికి వీడీసీ సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ట్రైబల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. కిషన్ చౌహాన్ మాట్లాడుతూ.... విద్యార్థుల భవిష్యత్తును మార్చగల మహత్తర శక్తి చదువులోనే ఉందని, అందువల్ల పట్టుదలతో చదవాలని సూచించారు. వీడీసీ ప్రధాన కార్యదర్శి రేగుంట సురేష్ మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అతిథులను శాలువాలతో సత్కరించారు. పాటలలో చక్కటి ప్రదర్శన కనబర్చిన ప్రశాంత్, ఉపన్యాసం ,చిత్రలేఖనంలో ప్రతిభ చూపిన కిషన్, సాయి, పావనిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నరేష్, రాములు, తదితర వీడీసీ సభ్యులు జర్నలిస్టులు సాయన్న,(విజన్ ఆంధ్ర )షకీర్( తెలంగాణ పత్రిక) లక్ష్మణ్, (బిగ్ టీవీ ), ప్రవీణ్ (టీవీ9 ) వైస్ ప్రిన్సిపాల్, డా.సరస్వతి, డా.మధు డా అనిత, డా మురళి, డా.తిరుపతి, దయాకర్, విజయకుమార్ ప్రభాత్ కుమార్ సుభాష్, బాలకృష్ణ, విజయలక్ష్మి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు. సాంస్కృతిక సమన్వయ కర్త టి. నర్సయ్య, సమన్వయం చేశారు భోజనాల అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. జాతీయ గీతంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి

**-గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి**

కామారెడ్డి , సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి. విజయపాల్ రెడ్డి అన్నారు. శు క్రవారం కామారెడ్డి మండలం లోని చిన్నమల్లారెడ్డి గ్రామంలోని వివిధ నిర్మాణ దశలలో నిర్మాణంలో ఉన్న ఇండ్లను పీడీ హౌసింగ్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ సభ్యులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ మెంబర్లకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి పూర్తి అవగాహన కల్పించినారు మరియు వారి యొక్క సందేహములను నివృత్తి పరిచారు . ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు స్వయంగా స్టేజి ఫోటోలను అప్లోడ్ చేయు వివరములను మరియు లబ్ధిదారులు ఏదైనా వివరములు మరియు సమస్యలు విన్నవించుటకై ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 గూర్చి వివరించడం జరిగింది. ఇట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమునకు సంబంధించి అవసరమగు ఇసుకను ప్రభుత్వం సంబంధిత మండల రెవెన్యూ అధికారి ద్వారా లబ్ధిదారులు ట్రాక్టర్ కిరాయి,లేబర్ ఏర్పాటు చేసుకొని ఉచితంగా సరఫరా చేయబడుటకు వివరములను తెలియజేసినారు. ఇట్టి గృహ నిర్మాణములకు సంబంధించి ఎవరికిని ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని, ఇవ్వకూడదని తెలియజేయడం జరిగినది. లబ్ధిదారులు తమకు సంబంధించిన వివరాలను ఇందిరమ్మ వెబ్సైట్లో స్వయంగా తెలుసుకోవచ్చునని ఇందిరమ్మ ఇండ్ల ప్రభుత్వ వెబ్సైట్ గురించి తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో సుభాష్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (హౌసింగ్), రాము ఏ ఈ (హౌసింగ్), సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్

**- పారదర్శకంగా అమలు**
**-ఒక్క కాల్‌తో... ఫిర్యాదు**
**-కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించిన**
**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

నర్సాపూర్ ప్రతినిధి. సెప్టెంబర్.12(తెలంగాణ దినపత్రిక)



ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అలాగె లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు శుక్రవారం కలెక్టర్ కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి వడివడిగా నిర్మాణాల జరగాలని అధికారులను ఆదేశించారు. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందేనని. దీనిలో భాగంగా నిర్మాణలకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందన్నారు.ఈ క్రమంలో ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని.. రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించారన్నారు దీనికి 1800 599 5991 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారని...... ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్ కిలబ్ధిదారులు, సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని.. వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి.. పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు .అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటో లను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించదన్నారు అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కల ను నెరవేర్చుకునే క్రమం లో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

# ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో గుణాత్మక విద్యా ప్రమాణాలు, నాణ్యమైన మెనూ, విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి మెదక్ జిల్లా కలెక్టర్

నర్సాపూర్ ప్రతినిధి సెప్టెంబర్ :12 ( తెలంగాణ దిన పత్రిక)

ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలి గ్యాస్ లీకేజీ ప్రమాదాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన అవసరం గిరిజన సంక్షేమ పాఠశాల పరిశీలన, గ్యాస్ లీకేజీ ప్రమాదాల బారిన పడిన ఇంటిని ,గ్రామంలో పరిసరాల పరిశుభ్రత పై అధికారులకు పలు సూచనలు సలహాలు అందించిన కలెక్టర్ కౌడిపల్లి మండలంలో సుడిగాలి పర్యటనలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు కళాశాలలో గుణాత్మక విద్యా ప్రమాణాలతో పాటు నాణ్యమైన మెనూ అందించడం జరుగుతుందని, గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా ప్రజలందరికీ అవగాహన అవసరమని, కౌడిపల్లి మండలంలో ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టర్ కౌడిపల్లి మండలంలో విస్తృతంగా కలెక్టర్ పర్యటించి ముందుగా మండలంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు.విద్యార్థుల మెనూ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువులు పరిశీలిస్తూ కాలం చెల్లిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించు రాదని మ్యాన్ ఫ్యాక్చర్ డేట్ తప్పనిసరిగా చూసుకోవాలని అప్పటిలోగా వాటిని వినియోగించాలన్నారు. అనంతరం స్కూల్ బిల్డింగ్ నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. కౌడిపల్లి మండలం మూత్రాజ్ పల్లి గ్రామంలో



ఇటీవల గ్యాస్ ప్రమాదాన్ని గురైన ఇంటిని పరిశీలించి అనంతరం గ్యాస్ లీకేజీ ప్రమాదాల బారిన పడిన ఇంటిని పరిశీలించి మహిళలు వంటలు చేసేటప్పుడు గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. రెగ్యులేటర్స్, గ్యాస్ పైప్స్ కాలం చెల్ల గానే ఎప్పటికప్పుడు మార్చుకుంటూ ఉండాలని, గ్యాస్ డెలివరీ బాయ్ దగ్గర గ్యాస్ బండను తీసుకున్నప్పుడు పరిశీలనగా చూసుకోవాలన్నారు. గ్యాస్ లీకేజీ ప్రమాదాలు జరగకుండా అవగాహన చాలా అవసరమని సూచించారు. అనంతరం గ్రామ పరిసరాలను పరిశీలించి సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందన్న ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని , ప్రజలకు విజ్ఞప్తి చేశారు పంచాయతీ శాఖ ద్వారా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టి దోమల లార్వాలను నిర్మూలించి ప్రజలకు విష జ్వరాలు సోకకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వాతావరణ ప్రతికూల ప్రభావంతో నిన్నటి నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న పురాతన ఆశ్రమ పాఠశాలల భవనాలు వర్షాల కారణంగా పడిపోయే ప్రమాదం ఉందని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అటువంటి వాటిని ముందుగానే గుర్తించి తగు చర్యలు తీసుకోవడం నిమిత్తం క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ పంచాయతీరాజ్ టీజీ డబ్ల్యు ఐ డి సి శాఖల సమన్వయంతో నివేదికలు తయారుచేసి అందజేస్తారన్నారు శిథిలావస్థకు చేరుకుని పడిపోయే దశలో ఉన్న వాటిని వెంటనే పడగొట్టించి, చిన్నచిన్న బిల్డింగ్స్ లను మరమ్మత్తులు చేసి పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. పురాతన బిల్డింగులలో చదువుతున్న విద్యార్థులను ముందుగానే గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని చెప్పారు కౌడిపల్లి లో ఆశ్రమ పాఠశాల బిల్డింగ్ పురాతన కట్టడాన్ని గుర్తించడం జరిగిందని సాధ్యమైనంత తొందరలో పడగొట్టించడం జరుగుతుందన్నారు.సంక్షేమ పాఠశాల, కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు రుచి-సుచితో కూడిన నాణ్యమైన మెనూ వేడివేడి ఆహార పదార్థాలు అందించడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారుల ద్వారా అన్ని సంక్షేమ పాఠశాలలను ఆకస్మిక సందర్శన నిర్వహించి పాఠశాలల సమర్థ నిర్వహణకు ఉపాధ్యాయుల సమన్వయంతో తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే-ప్రణవ్

- కౌశిక్ రెడ్డి స్థాయికి మించి మాట్లాడుతున్నాడు.
- బీజేపీ,బీఆర్ఎస్ ములాఖాత్ పై బీజేపీ ఎంపీ సీఎం రమేష్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం.
- కౌశిక్ రెడ్డి అసత్య ఆరోపణలపై తీవ్రంగా మండిపడిన ప్రణవ్.
- బీఆర్ఎస్ ది స్కాం ల ప్రభుత్వం అయితే,కాంగ్రెస్ ది ప్రజా ప్రభుత్వం.

హుజురాబాద్ సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

బిజెపి పార్టీకి,బీఆర్ఎస్ పార్టీకి అంతర్గతంగా ఒప్పందం ఉందని ఇది సాక్షాత్తూ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత బహిరంగంగా చెప్పిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ శాసనసభ్యుడు కౌశిక్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని,కవిత లిక్కర్ స్కాం కేసులో బిజెపి ఎంపీ సీఎం రమేష్ ఇంటికి కేటీఆర్ వెళ్లి బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేయడానికి సుముఖంగా ఉన్నట్లు చెప్పారని మీడియా సాక్ష్యంగా




తెలిపారని,దానికి ఇంత వరకు బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పలేకపోయారని అన్నారు.ఎదుటి వారి గురించి మాట్లాడే ముందు తమ గురించి ఆలోచించుకోవాలని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం స్కాంలు,అవినీతి చేస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంతో పేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు.

**వసూళ్లకు పాల్పడే చరిత్ర కౌశిక్ రెడ్డిది-ప్రణవ్**

వసూళ్లకు పాల్పడే చరిత్ర ఎవరిదో హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసునని,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెల్పూర్ మహేందర్, మహిపాల్ రెడ్డి దగ్గర ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసింది అందరికి తెలుసని,ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మండిపడ్డారు.ఆరోపణలు చేయడం దాన్నుంచి తప్పించుకోవడం కౌశిక్ రెడ్డికి బాగా తెలుసునని,హుజురాబాద్ ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.

**హుజూరాబాద్ లో యూరియా కొరత లేకుండా చూస్తున్నాం.**

యూరియా కొరత నియోజకవ్యాప్తంగా లేకుండా చూస్తున్నామని,రైతులెవరూ అధైర్యపడవద్దని ఇప్పటికే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జరిపిన సమీక్ష సమావేశంలో యూరియా పై నివేదికలు అందజేశామని,యూరియా సరఫరా కేంద్రం నుండి రావాలని ఆది బీజేపీ ఎంపీలే చెప్పారని ఆది కూడా తెలియకుండా కౌశిక్ రెడ్డి మాట్లాడుతున్నాడని ఇది కౌశిక్ రెడ్డి రాజకీయ అవివేకతనానికి నిదర్శనమని అన్నారు.అన్ని మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి యూరియా కొరత తగ్గించే విధంగా చూస్తున్నామని అన్నారు.

# ఓడేడు వాగు బ్రిడ్జి నిర్మాణం ప్రజల కలగాలని మిగిలిపోతుంది

-సిపిఐ ఎంఎల్. జయశంకర్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

చిట్యాల, తెలంగాణ పత్రిక:

టేకుమట్ల మండలం గరిమిళ్ళపల్లి పెద్దపెల్లి జిల్లా మహా ముత్తారం మండలం ఓడేడు మధ్యలో ఉన్నటువంటి మానేరు వాగు ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే రెండు జిల్లాల ప్రజలు అటు పోవాలన్నా ఇటు రావాలన్నా ప్రాణాల అరిచేతుల పెట్టుకోవాల్సిందే శుక్రవారంరోజు ఓడేడు గర్మిళ్లపల్లి మధ్యలో ఉన్నటువంటి మానేరు వాగు విస్తృతంగా రావడంతో ఇంద్రమ్మ ఇండ్లకు ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు అందులోనే ఉండిపోయినవి.మానేరు వాగును సందర్శించారు.2016 సంవత్సరంలో 49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం సరిపడే బడ్జెట్ లేక పాలకుల నిర్లక్ష్యం మూలంగా మధ్యలోనే ఆగిపోయినది బ్రిడ్జి పూర్తి కాలేదు రెండు జిల్లాల ప్రజలు రాకపోకలు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు ప్రతి వర్షాకాల సీజన్లో ప్రాణాలు





అరచేతిలో పెట్టుకొని పోవాల్సిందే ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందంగా బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించకుండా ఉన్నాయి . ఇప్పుడున్నటువంటి ప్రభుత్వమైన రెండు జిల్లాల పాలకులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టే విధంగా ఎక్కువ మొత్తంలో బడ్జెట్ కేటాయించి బ్రిడ్జి పనులు ప్రారంభించి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తా ఉన్నాను శుక్రవారం రోజుజిల్లా ఉన్నతాధికారులు సందర్శించినారు తక్షణమే ప్రభుత్వాన్ని నివేదిక పంపి బ్రిడ్జి పనులు ప్రారంభించే..దిశగా ప్రజల కోరికను నెరవేర్చాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలనిఅన్నారు.

# పోలీస్ శాఖ ఎవరికి తొత్తుగా వ్యవహరించదు

-మాజీ ఎమ్మెల్యే మాట తీరు మార్చుకోవాలి

-పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షకీల్ పాషా

సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

పోలీస్ శాఖ ఏ పార్టీ కో, ఏ వ్యక్తి కో తొత్తుగా వ్యవహరించదని నిజామాబాద్ పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షకీల్ పాషా వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టాలకు లోబడి శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా



పనిచేస్తున్న పోలీసులపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరోసారి పోలీసులను కించపరిచే విధంగా వ్యాఖ్యానించిన, అనుచిత వ్యాఖ్యలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ప్రశ్నించగా, భవిష్యత్తులో మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే తప్పనిసరిగా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. సోషల్ మీడియాలో పోలీసుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు డీజే లను నిషేధిస్తూ పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటే దీనిని తప్పుగా అభివర్ణించడం సమంజసం కాదన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రతినిధులు చందూలాల్, సాయిలు, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూములు క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలి

-సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు

గుండాల న్యూస్ సెప్టెంబర్ 12:



గుండాల మండలంలో భూముల క్రమబద్ధీకరణ వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం జిల్లా గుండాల మండల తహశీల్దార్ కార్యాలయానికి జిల్లా జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డికి వచ్చిన సంధర్భంగా మద్దెపురం రాజు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండల పరిధిలో నవాబుపేట రిజర్వాయర్ కింద సాగునీటి కాలువల కోసం రెండుసార్లు భూములు కోల్పోయిన రైతుల రికార్డులు వెంటనే సరి చేయాలన్నారు.తహశీల్దార్ కార్యాలయంలో కులము, ఆదాయము,కుటుంబ సభ్యుల ధ్రువీకరణ,రేషన్ కార్డులలో పేర్లు మార్పులు చేర్పులు,పౌతీ,ముటేషన్,ఆర్ఎస్ఆర్ సవరణ,పట్టాదారు పాసు పుస్తకాల్లో తప్పులు సరి చేయడంలో సిబ్బంది తీవ్ర జాప్యం చేస్తున్నారని వివరించారు.రెవెన్యూ కార్యాలయంలో పనుల జాప్యాన్ని నివారించి వేగవంతం చేయాలని,దానికి అనుగుణంగా పరిపాలన సౌలభ్యం కొరకు అదనపు రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లను గ్రామ పరిపాలన అధికారులను నియమించాలని,ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ కోరారు.

# జిల్లావ్యాప్తంగా లోకదా ల బెంచిల ఏర్పాటు

కామారెడ్డి, సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. జిల్లాలో మొత్తం 8 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దఎల్లారెడ్డి, బాన్సువాడ బిచ్కుంద కోర్టుల్లోనూ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు సమయానుకూలంగా, తక్కువ ఖర్చుతో, సఖ్యతతో న్యాయం అందించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. కోర్టులలో కేసులు చాలాకాలం కొనసాగుతుంటాయని, దీని వల్ల సమయం, డబ్బు, శ్రమను కోల్పోతామని, లోక్ అదాలత్‌లో వివాదాలు పరిష్కరించబడతాయన్నారు. దీని వల్ల రెండు పక్షాలకూ న్యాయం జరుగుతుందన్నారు.

# ఎల్లారెడ్డి లో మెగా రక్తదాన శిబిరం



కామారెడ్డి ,సెప్టెంబర్ 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి లోఆదివారం మెగా రక్తదాన శిబిరాన్ని ఎల్లారెడ్డి మైనారిటీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు,మాజీ జడ్పిటిసి గయాజీద్దిన్ సభ్యుల సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ హైమాద్ లు పేర్కొనడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.రక్తదానం చేసే వారికి గుండె జబ్బు క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని దెబ్బ సర్వేలో వెల్లడి కావడం జరిగిందని రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడాలని అన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే పేక్షించలేదు



గుండాల,తెలంగాణ పత్రిక ప్రతినిధి:

భూభారతిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గుండాల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే ఎంతటి ఉపేక్షించేది లేదని శాఖ పరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ ఎస్ హరికృష్ణ, నాయబ్ తహశీల్దార్ ఎన్. నీలిమ, సీనియర్అసిస్టెంట్ శ్రీనివాసరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com

## వాకింగ్ చేస్తున్న వ్యక్తులను ఢీకొట్టిన లారీ



సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి మున్సిపల్ పరిధిలో ఉదయం వాకింగ్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను గుర్తుతెలియని లారీ వెనుక నుంచి ఢీకొని వెళ్లిపోయింది. స్థానికులు తెలిపిన విరాల ప్రకారం.. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రామేశ్వర్ పల్లి మేఘన ధాబా వద్ద శుక్రవారం ఉదయం వాకింగ్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను వెనుక నుంచి వచ్చిన గుర్తుతెలియని లారీ ఢీకొట్టడంతో ఆ వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు గమనించి.. వెంటనే గాయపడిన శివకుమార్ ను, భదవత్ సంజీవులు 108 అంబులెన్సులో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన బి శివకుమార్ ను హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

-వైద్యురాలు డాక్టర్ క్రిస్టినా..



సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని గ్రామ కార్యదర్శి రాములకు ఆదేశించారు. దోమలు వృద్ధి చెందకుండా ఫాగింగ్ చేయాలని దోమలు లార్వా వృద్ధి చెందకుండా టెమో ఫాస్ స్ప్రే చేయాలని, దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా,ఫైలేరియా లాంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం ఇందల్ వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గౌరారం ఉపకేంద్రం లోని డోంకల్ గ్రామంలో సూర్య ఆరోగ్య సంస్థ సహకారంతో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ ఆరోగ్య శిబిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్ వాయి వైద్యాధికారిని డాక్టర్ షారోన్ షైనీ క్రిస్టినా రోగులందరిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో జ్వరం ,దగ్గు, జలుబు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులందరికీ చికిత్స అందించారు. 15 మందికి తెమడ పరీక్షలు నిర్వహించాగ, పదిమందికి డెంగ్యూ పరీక్ష నిర్వహించడంతో అందరికీ నెగిటివ్ రావడం జరిగిందని పేర్కొన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని గ్రామ కార్యదర్శి రాములకు ఆదేశించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,దింతో ఏలాంటి అనారోగ్య సమస్యలు దారి చేరకుండా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, సూర్య ఆరోగ్య సంస్థ కో ఆర్డినేటర్ వినోద్, ఎంఎల్ హెచ్పి లు కీర్తన,మలేహ, సుచరిత, గ్రామ కార్యదర్శి రాములు,ఆరోగ్య కార్యకర్త లక్ష్మి ఆశా కార్యకర్తలు రజిత,డొంకల్ లక్ష్మి గౌరారం లక్ష్మీలు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ



సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)

సదాశివనగర్ మండల కేంద్రంలోని అయ్యప్ప టెంపుల్ వద్ద ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ శుక్రవారం ఆవిష్కరించారు. మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 19, 20, 21 వ తేదీలలో హైదరాబాదులో నిర్వహించే ఎక్స్పో కార్యక్రమానికి వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు ఎ.ఉమా శేఖర్, డి.ఆశన్న, బద్దం రాజు, సాయిబాబా, శ్రీధర్, శ్రీకాంత్,శ్రీనివాస్, రవి, క్రాంతి , వంశీ, సంతోష్, నిశాంత్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై రంగాపూర్ గ్రామానికి వెళ్లిన జూలూరు వెంకటరమణకు వీడ్కోలు సమావేశం

-వీడ్కోలు ఏర్పాటు చేసిన ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు

సెప్టెంబర్ 12 (తెలంగాణ పత్రిక)





నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామంలో 8 సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా చంద్రాయన్ పల్లి గ్రామ పాఠశాలలో జూలూరు వెంకటరమణ పనిచేస్తున్నారు. ఇటీవల కాలంలో బదిలీపై వంగూరు మండలంలో నీ రంగాపూర్ గ్రామానికి బదిలీ అయ్యారు. బదిలీ అయిన సందర్భంగా ప్రస్తుత ప్రధానో ఉపాధ్యాయులు పనిచేస్తున్న ఆంజనేయులు వీడికో సమావేశం ఏర్పాటు చేసి ఆయన అధ్యక్షతన తోటి ఉపాధ్యాయులతో చారకొండ జెడ్పిహెచ్ఎస్ ప్రధానో ఉపాధ్యాయులు ముఖ్యఅతిథిగా, గ్రామ నాయకులను, గ్రామ యువకులను గ్రామ ప్రజలను, సమక్షంలో వీడుకోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జూలూరి వెంకటరమణ 8 సంవత్సరాలుగా చంద్రాయన్ పల్లె గ్రామంలో ప్రధానో ఉపాధ్యాయులుగా గ్రామానికి ఎన్నో సేవలు చేశారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఉన్న విద్యార్థులందరికీ చక్కటి భోజనం అందించడంలో విజయం సాధించారు. చాలావరకు ప్రైవేట్ స్కూల్లో అలవాటైన స్కూల్ పిల్లలను ప్రైవేటు స్కూల్ లోకి వెళ్ళనివ్వకుండా గవర్నమెంట్ స్కూల్ లోనే చదివే విధంగా గ్రామస్తులను తల్లిదండ్రులను ఒప్పించి గ్రామంలోనే విద్యాబాలసం చేసేలా తల్లిదండ్రులకు సమన్వయం చేసి విద్యాబోధన చేయించేవాడు అని అన్నారూ . అలాగే చాలా వరకు ప్రతి ఏడాది చంద్రాయన్ పల్లి గ్రామం నుంచి గురుకులంలో సీటు పొందేలా విద్యార్థులను చదివించి గురుకులం స్కూళ్లలో సీటు పొందేలా చక్కటి విద్యను అందించిన ఘనత జూలురి వెంకటరమణ చెందింది అని రాజకీయ నాయకులు గ్రామ యువకులు అన్నారు. తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంతోమంది ప్రధానోపాధ్యాయులతో పని చేసిన జూలూరి వెంకటరమణ మనసు ఎంతో శ్రమతో క్రమశిక్షణతో కూడిన వ్యక్తిత్వం. ప్రతిరోజు పాఠశాలకు ఉపాధ్యాయుల కంటే ముందుగా వచ్చి ఉపాధ్యాయులకు సహకారం అందించడం వారికి క్రమశిక్షణ నేర్పడం ఉపాధ్యాయులు విద్యార్థుల విషయంలో ఎలా ఉండాలో ఎంత బాధ్యత గా మెలగాలో సూచించిన ఘనత జూలూరి వెంకటరమణ వల్ల తెలుసుకుందామని తమతోటి పనిచేసిన తోటి ఉపాధ్యాయులు అన్నారు. ముఖ్యంగా తన తోటి పని చేసిన భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులపై ఉపాధ్యాయులపై క్రమశిక్షణగా ఉండి కలిసిమెలిసి ఉపాధ్యాయులకు ఫ్రీడమ్ ఇచ్చి విద్యార్థులకు చక్కటి చదువును అందించే విధంగా ఒక లీడర్ లాగా ఉపాధ్యాయులకు సహకారం చేసేవారని ఆయన అన్నారు. జూలూరు వెంకటరమణ మాట్లాడుతూ చంద్రాయన పల్లి గ్రామం నేను పుట్టిన ఊరు. నేను పుట్టిన ఊరికి టీచర్ గా రావడం నా అదృష్టం సొంత గ్రామానికి సేవలు అందించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది అని ఆయన అన్నారు. చంద్రాయన్ పల్లి గ్రామంలో మనుషులంతా చాలా చక్కటి మనసుతో కలిగిన వ్యక్తిత్వం కలిగి ఉన్న మనుషులు 8 సంవత్సరాలు ఉన్న ఏ రోజు ఇబ్బంది కలిగించకుండా బాగా చూసుకున్నారు. ఎలాంటి ఇబ్బంది వచ్చినా సర్పంచ్ వసంత సాంబయ్య గౌడ్ ఇబ్బంది జరగకుండా చూశారు. గ్రామంలో ఉన్న ప్రజలంతా విద్యార్థుల చదువుకు సహకరించారు ఎంతో మందిని గురుకుల లో సీటు సాధించి దిశగా పనిచేశామని ఆయన అన్నారు ఎక్కువమంది ప్రైవేట్ స్కూళ్లలోకి తమ పిల్లల్ని చదివిస్తున్నారు గవర్నమెంట్ స్కూల్లో నాణ్యతమైన విద్య నాణ్యతమైన సౌకర్యం చక్కటి ఆరోగ్యకరమైన ఆహారం ఉంటుంది ఇప్పుడున్న ప్రస్తుతం ముఖ్యమంత్రి విద్యాసంస్థల పైన ఎంతో శ్రద్ధ దృష్టి పెట్టారు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని ఆయన కోరారు. గ్రామ పెద్దలందరూ జూలూరు వెంకటరమణకు వేడుకలు సమావేశంలో భాగంగా పూలమాల వేసి శాలువతో సత్కరించి సన్మానం చేశారు. తమతో పని చేసిన ఉపాధ్యాయులు జూలూరి వెంకటరమణ కు ప్రేమతో కవిత రూపంలో మిమ్మల్ని తల్చుకున్నప్పుడల్లా తల్లిదండ్రులను కావడిలో మోస్తున్న శ్రవణకుమారుడు గుర్తొస్తాడు.ఎప్పుడు మాట్లాడిన' బడి మంత్రం' జపిస్తూ ఉంటారు కదాబడే మన ఇల్లైనట్టు పిల్లలే ప్రపంచమైనట్టు మీలా బ్రతకగల్గితే చాలు ఈ ఉత్తమ పురస్కారాలన్నీ దేనికి? పుట్టిన ఊరులోనే పని చేసే అదృష్టం ఎంతమందికుంటుంది? ఇన్ని రోజులు ఈ చంద్రాయన్ పల్లిలో చందమామను చూపించి, బువ్వ తినిపించే అమ్మలా పని చేసింద్రు పిల్లల్ని సరైన దారిలో పెట్టడానికి గుంజీలు తీయించేనాన్నలా పని చేసింద్రు.ఈ బడిపిల్లల సామ్రాజ్యంలోమీరే డ్రిల్ మాస్టర్మీరే న్యూస్ రీడర్ మీరే రాజు, మీరే మంత్రి పైకి ఎంతో స్ట్రిట్ గా కనబడుతారు కానీ లోపల తడిని దాసుకున్న ఇసుకపొరలు ఉంటాయి. మీ ప్రతి మాట ఒక మొలకెత్తిన విత్తనం మీ బోధనంతా చెట్టుకు పాదు తీసి, నీళ్ళు పోస్తున్నట్టు మీ డిక్షనరీలో అలసట అనే పదం ఎక్కడ వెతికిన కానరాదు. మీ బతుకు పుస్తకంలో ఈర్ష్యా అసూయలకు తావుండదు. ఆఫీసులో వంద పనులున్నా పిల్లలకు పలక మీద మాత్రం పెట్టీయడం మర్చిపోని మీ అంకిత భావానికి నమస్కారం పుట్టిన ఊరులో పనిచేయడం ఎప్పుడూ తల్లిఒడిలో ఉన్నట్టే ఉంటది. చంద్రాయన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల తరపున,గ్రామ పెద్దల సమక్షంలో జూలూరి వెంకటరమణ,దంపతులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు శివరామకృష్ణ, గ్రామ పెద్దలు మాజీ వైస్ ఎంపీపీ బాధగోని సాంబయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ సోప్పరి పర్వతాలు,మాజీ ఉపాధ్యాయులు పెద్దలు సీతారాములు,గ్రామ పెద్దలు కృష్ణారెడ్డి,రఘు మారెడ్డి, మాజీ వార్డు మెంబర్ సందడి లక్ష్మమ్మ, పదవి విరమణ ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు దేవేందర్, గోపాల్,అంగన్వాడి ఉపాధ్యాయులు భాగ్యమ్మ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలికేశ్వరం నారయ్య,యువకులు చిలికేశ్వరం శంకర్,చరణ్ రామస్వామి.

## ప్రమాదవశాత్తు మరణించిన జిపి కార్మికుల కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలని

### జిపి కార్మిక సంఘాల జేపీసీ డిమాండ్

తెలంగాణ పత్రిక. సెప్టెంబర్ 12.





బోధన్ మండలం బికినెల్లి గ్రామంలో జిపి కార్మికులుగా పనిచేస్తున్నటువంటి బి బాలాజీ, బి యాదు లతో జిపి కి సంబంధం లేనటువంటి కరెంటు స్తంభాలను రాంపూర్ సబ్ స్టేషన్ నుండి బికినెల్లికి ట్రాక్టర్ పైన తీసుకురావాలని గ్రామ కార్యదర్శి పురమాయించగా ట్రాక్టర్లు 10 స్తంభాలను వేసుకుని వెళ్లేటప్పుడు కల్దురికి సిద్దాపూర్ గ్రామాల మధ్యన ట్రాక్టర్ బోల్తా పడి ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మరణించడం జరిగింది.ఇట్టి విషయంలో ఈరోజు ఉదయం బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వారి శవాల పంచనామా వద్ద టి యు సి ఐ, సిఐటియు కార్మిక సంఘ నాయకులు మరియు వివిధ మండలాల నుండి వచ్చిన కార్మికులు కార్మికుల మరణానికి కాకులైనటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని, విద్యుత్తు కాంట్రాక్టర్ నష్టపరిహారము ఇవ్వాలంటూ, ప్రభుత్వం నుండి చనిపోయిన కార్మికులకు ఒక్కొక్కరికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, రెండు ఎకరాల పొలము ఇందిరమ్మ ఇల్లు కుటుంబంలో ఒకరికి ఉద్యోగము పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వము తీసుకోవాలంటూ డిమాండ్ చేయడం జరిగింది. అప్పటివరకు వారి శవాలను పంచనామ చేయించమని పట్టు పట్టడంతో బోధన్ తాసిల్దార్ విట్టల్ గారు, డి ఎల్ పి ఓ గారు వచ్చి మాట్లాడడం జరిగింది. తరువాత సబ్ కలెక్టర్ దగ్గరికి వెళ్లి చర్చలు జరపగా చనిపోయిన కుటుంబ బోధన పట్టణంలో ప్లాట్లు ఇస్తామని, చనిపోయిన కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పిస్తామని, బాలాజీ కూతురుకు ఉద్యోగం ఇస్తామని వచ్చే స్కీం ల ద్వారా అన్ని సౌకర్యాలను కల్పిస్తామని సబ్ కలెక్టర్ గారు చెప్పడం జరిగింది. దానితో ధర్నా విరమించి శివ పంచనాములను చేయించడం జరిగింది.జిపి కార్మికులకు సంబంధంలేని పనులను చేయించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని జిపి కార్మిక సంఘం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం నరేందర్, ఎం సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ బేగం, జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్, జంగం గంగాధర్ బోధన్ మండల నాయకులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

-జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్

మేడిపల్లి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 12



పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు,ఇన్వెస్టిగేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి,కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు సూచించారు. ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో "Investigation and Building the Case File" అంశంలపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమని నిర్వహించడం జరిగి0ది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ .... నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని అన్నారు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ సిద్ధం చేయడం వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు.కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో , నాన్ గ్రేవ్ ,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో,గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం,సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జీషీట్ ఫైల్ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ యొక్క శిక్షణ కార్యక్రమ0 లో వివరించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమం లో డిఎస్పి రఘు చంధర్, సి.ఐ లు అనిల్ కుమార్, సురేష్, సుధాకర్, రామ్ నర్సింహ రెడ్డి, రవి, కరుణాకర్ ,ఎస్.ఐలు,స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.

PDF created with pdfFactory Pro trial version pdffactory.com